తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR,SRIKAKULAM

13-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 254, పేజీలు : 10+4 వెల : 6.50









625L వరకు బూట్ స్పేస్



20.32 cm టచ్ స్క్రీన్ mediaNAV ఇవాల్యుయేషన్



ఫ్రంట్ మరియు సైడ్ ఎయిర్‌బ్యాగ్స్- డ్రైవర్ మరియు పాసెంజర్



హిల్ స్టార్ట్ అసిస్ట్ (HSA)

**for a test drive, call on 1800 315 4444. select variants available in CSD. special offers for defence personnel, government, PSU and corporate employees. for bulk enquiries, contact corpsales@renault.com**

**for further details, connect on renault.co.in**

terms and conditions apply. *₹7 999 EMI based on a loan amount of ₹4.74 lakh for a tenure of 84 months. EMI may vary based on actual loan amount and tenure. not valid for any added loan amount and tenure. finance at the sole discretion of Renault Finance. #advantages up to ₹50 000/- for Triber includes cash benefits up to ₹20 000/- on select variants, exchange benefits up to ₹20 000/- on select variants & loyalty cash benefits up to ₹10 000/- on select versions. *Triber has scored 4-star safety rating for adult occupant safety and 3-star child occupant safety in crash test conducted by Global NCAP. the same has been published by NCAP on their website. the evaluation of the tests by Global NCAP has resulted in Triber being the safest in the 7-seater mass segment in India.corporate/PSU/defense personnel/government employee/professionals benefits applicable on each model is basis eligibility of the customer and based on submission of required proof by the customer. price valid on the date of purchase. for detailed offers, visit www.renault.co.in/offers. Renault India Pvt. Ltd. reserves the right at its absolute discretion to terminate this scheme or vary, delete or add to any of these terms and conditions from time to time without notice including without limitation. offers may vary across variants and cities. model/accessories shown may not be a part of the standard fitment. the color in the image may vary slightly from the actual color of the product. the above mentioned offers & benefits are valid till 31st October 2023 and are through Renault dealership. Renault India Pvt. Ltd. shall not be liable for any loss or damage arising from your failure to comply or understand the offer details. in the event of any dispute, all matters shall be governed by all applicable laws of India and court at Gurugram shall have the exclusive jurisdiction. for detailed terms and conditions, please visit www.renault.co.in

**SHOWROOMS: ANDHRA PRADESH: RAJAHMUNDRY:** RENAULT Rajahmundry Mob: +91 8860294871. **BHIMAVARAM:** RENAULT Bhimavaram Mob: +91 8448389650. **KAKINADA:** RENAULT Kakinada Mob: +91 9289211522



గురువారం సామర్లకోటలో ఇళ్ల గృహప్రవేశాలను ప్రారంభిస్తున్న సిఎం జగన్

# ఇళ్లు కాదు.. ఊళ్లు

≫ సిఎం జగన్ పేర్కొన్నారు. మనందరి ప్రభుత్వం వచ్చాక ఇళ్లు లేని 31 లక్షల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించామన్నారు. రెండేళ్లలోనే పేదల సొంతింటి కలను నెరవేర్చామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 17వేల జగనన్న కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 7.43 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 14.33 లక్షల ఇళ్ల నిర్మాణం వేగంగా జరుగుతోందని తెలిపారు. ప్రతీ పేదవాడి ముఖంలో చిరునవ్వు కనిపిస్తోందని సగర్వంగా చెప్పారు. లక్షల విలువైన ఆస్తిని అక్క చెల్లెమ్మల చేతిలో పెడుతున్నామని సంతోషం వ్యక్తం చేశారు.

**మన ప్రభుత్వంలో 35కు పైగా పథకాలు అమలవుతున్నాయి..**

నవరత్నాల్లోని ఏ పథకం తీసుకున్నాకూడా డిబిటి, నాన్‌డిబిటి తీసుకున్నా కూడా ఇదే బాధ్యతతో అడుగులు వేశామని, రాష్ట్ర వ్యాప్తంగా 25 పథకాలు పైగా మీ బిడ్డ ప్రభుత్వంలో అమలు అవుతున్నాయని సీఎం జగన్ పేర్కొన్నారు. పేదవాడి మీద ఉన్న ప్రేమతో వారి జీవితాలను మార్చాలని తపనతో ఈ 52 నెలల పాలనలో అడుగులు వేశామని అన్నారు. కానీ గత ప్రభుత్వం ఏనాడు పేదలపై ప్రేమ, బాధ్యత చూపలేదని, మనం అధికారంలోకి వచ్చే నాటికి అక్షరాల కోటి మందికి పైగా సొంతిళ్లులేని నిరుపేదలు కనిపించారని, ఇప్పుడు అదే ప్రభుత్వం, అదే రాష్ట్రం కేవలం ముఖ్యమంత్రి మాత్రమే మారాడని, ఈ రోజు 31 లక్షల మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామని సిఎం జగన్ ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల తేడాను గమనించాలని కోరారు. రుషులు, మనులు, దేవతలు మంచి కోసం యజ్ఞం చేస్తుంటే రాక్షసులు కుట్రలు చేస్తారని విన్నాం. నిజంగా ఇలాగే మనందరి ప్రభుత్వం పేదలకు ఇళ్లపట్టాలు ఇస్తుంటే ఇదే పెద్దమనిషి చంద్రబాబు ఏకంగా పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వకూడదని కోర్టుల దాకా వెళ్లి కేసులు వేసి ఆపాలనే ప్రయత్నాలు ఎన్నో చేశారు. పేదలకు ఇళ్లు కట్టించి ఇవ్వడానికి మీ బిడ్డ తపన, తాపత్రయంతో అడుగులు వేస్తుంటే ఎన్నో అవరోధాలు కల్గించారు. మీ బిడ్డ ప్రభుత్వం రాగానే కోవిడ్ వచ్చింది. రెండేళ్ల పాటు రాష్ట్రానికి రావాల్సిన వనరులు తగ్గిపోయాయి. కోవిడ్ నియంత్రణకు ఖర్చులు పెరిగాయి. కానీ ఎక్కడా కూడా కారణాలు చెప్పలేదు. మీ బిడ్డ ఏదో ఒకటి చేసి మీ ముఖాల్లో చిరునవ్వులు చూడాలని అడుగులు వేశాడు. అని సిఎం జగన్ చెప్పారు. ప్రతీ అక్క చెల్లెమ్మ ముఖంలో చిరునవ్వు చూడాలని తపన, తాపత్రయంతో కనివినీ ఎరుగని విధంగా 77వేల ఎకరాలు సేకరించి 30.70 లక్షల మంది అక్క చెల్లెమ్మలకు ఇళ్ల పట్టాలు ఇచ్చామని సిఎం తెలిపారు. వాస్తవానికి ఆ 31 లక్షల ఇళ్ల పట్టాల మార్కెట్ విలువ ప్రాంతాన్ని బట్టి ఒక్కో ఇంటి స్థలం విలువ రూ. 2లక్షల నుంచి 12 లక్షల వరకు విలువ ఉందని, 31 లక్షల ఇళ్లు విలువ కేవలం రూ.2లక్షలు అనుకున్నా అక్షరాల రూ.75వేల కోట్లు ఉంటుందని సిఎం చెప్పారు. అక్కచెల్లెమ్మలకు ఇళ్లు కట్టించే బృహత్తర కార్యక్రమంలో 22 లక్షల ఇళ్లు ఈ రోజు వేగంగా నిర్మాణాలు జరుగుతున్నాయని, ప్రతీ పేదవాడికి రూ.2.70 లక్షల వ్యయం అవుతుందని, ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు ఇస్తున్నామని, మరో 30వేలు పావలా వడ్డీకే రుణాలు ఇచ్చామని, ప్రతీ ఒక్కరికి మంచి జరిగిస్తూ ఉచితంగా ఇసుకను ఇస్తున్నామని దీని విలువ రూ.15వేలు, సిమెంట్, స్టీల్, మెటల్, తదితర నిర్మాణ సామాగ్రి ధర తగ్గించి ఇస్తున్నామని, దీని విలువ మరో రూ.40వేలు ఉంటుందని, ఒక్కో ఇంటికి రూ.2.70 లక్షలు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. కాలనీల మధ్య డ్రైనేజీ, నీటి సరఫరా, కరెంటు సరఫరాకు మరో రూ.32వేలకోట్లు ఈప్రభుత్వం ఖర్చు చేస్తోందని పేర్కొన్నారు. ఇన్నివేల కోట్లు ఖర్చుచేస్తూ పేదల సొంతింటి కలను నేరవేర్చుతున్నామని, ఇన్నీ జరగాలంటే కేవలం ముఖ్యమంత్రే మారాడని, ఆనాడు ముఖ్యమంత్రికి ఈ ముఖ్యమంత్రికి తేడాను గమనించాలని కోరారు. మీ బిడ్డకు మనసుందని, మీ పై ప్రేమ, బాధ్యత ఉన్నాయని తెలిపారు.

**చంద్రబాబు, కొడుకు, బామమరిది, ఎల్లో మీడియాకు రాష్ట్రంలో ఇల్లు ఎక్కడ ఉంది**

చంద్రబాబుకు వేల కోట్ల సంపద ఉందని కానీ, తాను ఎమ్మెల్యేగా ఉన్న కుప్పంలోకూడా పేదలకు ఒక్క సెంట్ స్థలం కూడా ఇవ్వలేకపోయాడని విమర్శించారు. అదే కుప్పంలో నేడు 20వేల ఇళ్ల పట్టాలు, 8వేల ఇళ్ల నిర్మాణాలు జరిగాయని అది కూడా మీ బిడ్డ ప్రభుత్వంలోనే అని తెలిపారు. చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేశారని, 35 ఏళ్లుగా కుప్పానికి ఎమ్మెల్యేగా ఉన్నాడని అయినా కూడా అక్కడ పేదవాడి ముఖంలో చిరునవ్వు కనిపించాలంటే, ప్రతీ గడప మంచి జరిగింది ఎప్పుడూ అంటే మీ బిడ్డ ముఖ్యమంత్రి అయిన తర్వాతే జరిగిందని అన్నారు. గత ఐదేళ్లలో మీరే చూసి ఉంటారు. మీ బిడ్డ ప్రభుత్వం 52 నెలలుగా ఉంది. చంద్రబాబు అనే వ్యక్తి కంటిన్యూస్‌గా ఒక నెల అయినా రాష్ట్రంలోకనిపించాడా? కేవలం ఇప్పుడు రాజమండ్రిలో కనిపిస్తున్నాడు. ఇంతకు ముందు ఎప్పుడూ కనిపించలేదు. రాష్ట్ర ప్రజలంతా కూడా ఆలోచన చేయమని అడుగుతున్నాను. అందరిని విజ్ఞప్తి చేస్తున్నాను. ఆంధ్ర రాష్ట్రం ఆయనకు గాని, ఆయనను సమర్థించే వారికి మన రాష్ట్రంపై ప్రేమ ఉందా అని అడుగుతున్నా వీరెవ్వరూ కూడా మన రాష్ట్రంలో ఉండరు. ఆయన పార్ట్‌నర్ దత్తపుత్రుడు రాష్ట్రంలో ఉండడు. ఆయన కొడుకు, ఆయన బావమరిది ఉండడు. ఆయన గజదొంగల ముఠాలో పార్ట్‌నర్లు ఈనాడు రామోజీ, రాధాకృష్ణ, టీవీ5 నాయుడు మన రాష్ట్రంలో ఉండరు. వీరికి మన రాష్ట్ర ప్రజలు ఎందుకు కావాలంటే ఏపిని దోచుకోవడానికి, దోచుకున్నది హైదరబాద్‌లో పంచుకునేందుకు మన రాష్ట్రం కావాలి. ఇది వీరికి మన రాష్ట్రంపై ఉన్న ప్రేమ, ఇవన్నీ నిజాలు అవునా కాదా అని ఆలోచన చేయండి అని సీఎం తెలిపారు.

**సొంత పార్టీని, సొంత వర్గాన్ని, అభిమానులను హోల్‌సేల్‌గా అమ్మటానికి వ్యాపారి పవన్ పర్యటనలు**

దత్తపుత్రుడి ఇళ్లు హైదరాబాద్‌లోనే శాశ్వతంగా ఉన్నాయని, కానీ ఆయన ఇంట్లో వ్యవస్థపై కానీ పవన్‌కు గౌరవం లేదని ఇలాంటి వ్యక్తి నాయకుడిగా ఎలా నమ్ముతారని సిఎం విమర్శించారు. ఈ ప్యాకేజీ స్టార్ పోటీ చేసి ఓడిపోయిన భీమవరం, గాజువాకతో కూడా సంబంధం లేదని కేవలం ఈ నియోజకవర్గాలను పనిముట్లుగా చూసి యూజ్ అండ్‌త్రోగానే భావిస్తారని ఆరోపించారు. అంతేకాకుండా తన అభిమానుల ఓట్లు హోల్‌సేల్‌గా అమ్ముకునేందుకు అప్పుడప్పుడు వస్తుంటారని దుయ్యబట్టారు. సొంతపార్టీని, సొంతవర్గాన్ని వేరేవారికి అమ్ముకునే వ్యాపారి పవన్ అని ఆరోపించారు. మన రాష్ట్రమైనా, మన ప్రజలైనా, మన కాపులైనా ఇలాంటి వ్యక్తికి ఏమీ ప్రేమ ఉంటుందో ఒక్కసారి ఆలోచన చేయాలని సిఎం కోరారు. వీరందరిది కూడా ఒక్కటే మనస్తత్వమని, వీరికి అధికారం కావాల్సింది, వీరు దోచుకున్నది హైదరాబాద్‌లో పంచుకోవడానికేనని, ఇదీ మన రాష్ట్రంపై వీరికి ఉన్న ప్రేమ అని ప్రజలు ఆలోచించాలని తెలిపారు. మన రాష్ట్ర oపై ప్రేమ లేని వారు.. మన రాష్ట్ర ప్రజలపై ప్రేమ లేని వారు, మన రాష్ట్రంలో కనిపించని వారు అనుక్షణం మన రాష్ట్రం గురించి మాట్లాడుతుంటారని, కోపంతో ఊగిపోతుంటారని, అధికారం చంద్రబాబుకు పోయే సరికి వీరందరికీ ఫ్యూజులు పోతాయని సీఎం విమర్శించారు. రాజకీయాలు అంటే అర్థం చనిపోయిన తర్వాత కూడా బతకాలనే తపన, తాపత్రయంతో అడుగులు వేయటమని దీన్నే రాజకీయం అంటారని విలువలు విశ్వసనీయత అంటారని సీఎం చెప్పారు.

## ఎసిబి కోర్టు అనుమతి

≫ సిఐడి వాదన.మొత్తం రూ.రెండు వేల కోట్ల ప్రాజెక్ట్ కింద మొదటి దశలో రూ.333 కోట్లు విలువైన పనులు చేపట్టారు.నిబంధనలకు విరుద్ధంగా అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన మంత్రివర్గంలో ఐటి శాఖను నిర్వహిస్తున్న నారా లోకేష్‌కు అత్యంత సన్నిహితుడై వేమూరి హరికృష్ణ ప్రసాద్‌కుఉ చెందిన టెరాస్టార్ కంపెనీకి టెండర్లు అనుమతించినట్లు ఆరోపణ.వీటిని సీఐడీ న్యాయవాది ఎసిబి కోర్టులో వివరించారు.స్కిల్ స్కామ్‌లో నిందితునిగా ఉన్న చంద్రబాబు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు.ఈ నెల 19వరకు ఆయన జ్యూడిషియల్ రిమాండ్ కొనసాగింపు ఉంది.ఈ పరిణామాల నడుమ పిటి వారెంటుపై ఆయనను వచ్చే సోమవారం వ్యక్తిగతంగా చంద్రబాబును హాజరు పర్చాలని న్యాయమూర్తి ఆదేశించారు. ఈ నెల13న చంద్రబాబు దాఖలు చేసిన క్వాష్‌పిటిషన్‌పై సుప్రీంకోర్టులో వాదనలు జరుగనున్నాయి.సుప్రీం కోర్టు ఆదేశాలను అనుసరించి తాము వ్యవహరిస్తామని ఎసిబి కోర్టు స్పష్టం చేసింది.ఈ క్రమంలోనే చంద్రబాబు తరపు న్యాయవాదాలు కాల్‌డేటాపై దాఖలు చేసిన పిటిషన్‌ను ఏసీబీ కోర్టు విచారణకు స్వీకరించింది.ఈ కేసు విచారణ సమయంలో చంద్రబాబు తరపు న్యాయవాది దమ్మాలపాటి శ్రీనివాస్,సిఐడి న్యాయవాది వివేకానంద మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.ఈ క్రమంలో దమ్మాలపాటి శ్రీనివాస్‌కు మద్దతుగా అడ్వోకేట్ ఆన్ రికార్డుల్లో లేని ఇద్దరు న్యాయవాదుల వ్యవహారసరళిపట్ల న్యాయమూర్తి అభ్యంతరం తెలిపారు.వారిని బయటకు పంపించాలంటూ తీవ్ర అసహనంతో బెంచ్ దిగివెళ్లిపోయారు.

## నేడు హైకోర్టు తీర్పు

≫ లపై కురబలకోట మండలం ముదివేడు పోలీసులు కేసులు నమోదుచేసారు.ఇందులో చంద్రబాబును ఏ-1 నిందితునిగా చేర్చారు. హత్యాయత్నంతోపాటు వివిధ సెక్షన్లు కింద కేసులు నమోదు చేసారు. చంద్రబాబు ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం గత నెల 26న హైకోర్టులో పిటిషన్ వేసారు.ఇందుకు సంబంధించి గురువారం జరిపిన విచారణలోను చంద్రబాబు తరపు న్యాయవాది వాదిస్తూ చంద్రబాబుపై అధికారపార్టీ నేతలే దాడి జేసి, వాళ్లే కేసు పెట్టారని కోర్టుకు తెలిపారు.ఈ కేసులో ఇప్పటికే చాలా మందికి ముందస్తు బెయిల్ కుడామంజూరు చేసారన్నారు.అందువల్ల చంద్రబాబుకు బెయిల్ మంజూరు చేయాలని కోర్టును కోరారు. చంద్రబాబు అంగుళ్ళలో ఉద్రేకపూరిత ప్రసంగం చేసి,కార్యకర్తలను రెచ్చగొట్టారని ప్రభుత్వ న్యాయవాది హైకోర్టులో వాదించారు.ఇరు పక్షాల వాదనలు విన్న తరువాత హైకోర్టు తీర్పు రిజర్వు చేసింది. శుక్రవారం తీర్పు వెల్లడించనున్నది.



గురువారం మాతా వైష్ణోదేవి ఆలయాన్ని రాష్ట్రపతి ముర్ము సందర్శించిన దృశ్యం

# 'స్కిల్ స్కాం'లో చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ 17కు వాయిదా

**విజయవాడ,అక్టోబరు12:**స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో టిడిపి అధినేత చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ వాయిదా పడింది. గురువారం స్కిల్‌స్కామ్‌లో చంద్రబాబు బెయిల్ వ్యవహారంలో విచారణ చేపట్టిన హైకోర్టుఈ కేసులో కౌంటర్ దాఖలు చేయాలని సిఐడిని హైకోర్టుట ఆదేశించింది. స్కిల్ స్కామ్ కేసులో చంద్రబాబు నిధుల దుర్వినియోగాని పాల్పడ్డారని సిఐడి ఆరోపించింది. గత నెల 9 అరెస్టయిన ఆయనను విజయవాడ ఎసిబి కోర్టు రాజమండ్రి సెంట్రల్ జైలుకు రిమాండ్‌కు పంపింది.ఈ కేసులో ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ఎసిబి కోర్టు డిస్మిస్ చేసింది. ఎసిబి కోర్టు బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించడంతో చంద్రబాబు హైకోర్టులో నిన్న బెయిల్ పిటిషన్ దాఖలు చేసారు.ఈ కేసులో తనకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఎపి హైకోర్టును చంద్రబాబు హైకోర్టును కోరారు.తాను ఈ కేసులో సిఐడికి అన్ని విధాలుగా సహకరిస్తాని స్పష్టం చేసారు.

ఈ కేసులో తాము నేరం చేయలేద నడానికి పలు ఆధారాలు ఎసిబి కోర్టుకు బెయిల్ కోరుతూ చూపించామన్నారు, తమ వాదనలు విన్పించుకోకుండా బెయిల్ పిటిషన్‌ను ఏసీబీ కోర్టు కొట్టివేసిందన్నారు. తాను ప్రజా జీవితంలో ఉన్నానని, చట్టాన్ని గౌరవించే వ్యక్తిని అన్నారు. దర్యాప్తుకు సహకరిస్తానని తెలిపారు. చంద్రబాబు అభ్యర్థనలను ఆయన న్యాయవాది కోర్టుకు తెలిపారు.

ఈ కేసులో సీఐడీని కౌంటర్ కోరామని,ఈ నెల17న బెయిల్‌పై తమ నిర్ణయం ప్రకటిస్తామని హైకోర్టు స్పష్టం చేసింది.

## ఓ మైలురాయి

≫ గత సెప్టెంబర్‌లోనే అంగీకరించిందని అమర్నాథ్ చెప్పారు. మొదటి విడతగా వెయ్యి మంది ఉద్యోగులతో తమ కార్యకలాపాలను ప్రారంభిస్తామని ఇన్ఫోసిస్ యాజమాన్యం ప్రకటించడం విశాఖ ఐటీ రంగానికి శుభ పరిణామమం ఆయన అన్నారు. విశాఖ నగరాన్ని బీచ్ ఐటి డెస్టినీగా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే ప్రభుత్వం చొరవ తీసుకుందని పలు కంపెనీలు విశాఖలో అడుగుపెట్టాయని ఆయన చెప్పారు. అయితే ప్రముఖ ఐటీ కంపెనీ విశాఖపట్నం వస్తే మిగిలిన పెద్ద పెద్ద ఐటీ సంస్థలు విశాఖపట్నం వైపు దృష్టి కేంద్రీకరిస్తాయని, అప్పుడే విశాఖ ఐటి రంగంలో ఎదగడానికి అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు. అందులో భాగంగానే ఇన్ఫోసిస్ కంపెనీని విశాఖకు తీసుకు వచ్చామని ఆయన తెలిపారు. ఇన్ఫోసిస్ సంస్థ 3000 మందికి ఉద్యోగాలు ఇచ్చే దిశగా పయనించాలని మంత్రి అమర్నాథ్ ఆకాంక్షించారు. ఇందుకోసం ప్రభుత్వం తరపున కావాల్సిన సహకారం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. దేశంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న ఇన్ఫోసిస్ కంపెనీలలో విశాఖకు చెందిన నాలుగు నుంచి ఐదు వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని, వారిని విశాఖ కార్యాలయానికి బదిలీ చేస్తే మెరుగైన ఫలితాలు రాబట్టవచ్చని ఇన్ఫోసిస్ యాజమాన్యం భావిస్తోందని అమర్నాథ్ తెలిపారు.

**SINGAM KUIL VIOLET THURSDAY**
DrawDate on:12/10/23

DAY - SINGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 257496
2nd Prize Rs.7000/- 65015
3rd Prize Rs.3500/-
07231 08957 16595 20625 23275
43038 54091 86625 91339 95538
4th Prize Rs.200/-
0467 0484 2095 3053 3411 6362 7204
8039 8373 8854
5th Prize Rs.100/-
1247 1281 1786 3334 3450 5905 7986
8193 8524 8727
6th Prize Rs.50/-
0329 1724 3041 4660 6153 7190 8809
0447 1785 3259 4711 6525 7248 8870
0452 1877 3277 4722 6643 7405 9089
0458 1923 3407 4841 6682 7544 9446
0622 1990 3485 5342 6708 7944 9557
0761 2007 3495 5345 6725 7978 9602
0879 2064 3508 5484 6759 7996 9607
0914 2420 3812 5568 6942 8106 9716
1136 2427 3870 5589 6960 8311 9802
1243 2495 3936 5645 6999 8343 9844
1338 2583 4012 5651 7085 8525
1343 2807 4037 5673 7137 8542
1462 2865 4254 5717 7176 8698
1494 2934 4349 5810 7180 8733
1519 2938 4578 6118 7185 8764

DAY - KUIL SERIES Dr No:208
1st Prize Rs.100000/- 557930
2nd Prize Rs.7000/- 93403
3rd Prize Rs.3500/-
10665 11615 22133 24290 26110
34270 42422 48876 66587 94203
4th Prize Rs.200/-
0864 1840 4743 5089 5180 6521 8637
9415 9591 9790
5th Prize Rs.100/-
0503 0954 1467 1866 4629 6187 6392
6834 7455 8173
6th Prize Rs.50/-
0293 1060 2862 5123 6507 8085 9138
0373 1238 2917 5125 6592 8209 9176
0384 1246 2923 5460 6783 8329 9255
0525 1309 2956 5613 6810 8377 9294
0601 1331 3030 5679 6867 8408 9381
0651 1778 3294 5742 6959 8627 9449
0671 1794 3373 5944 7049 8632 9462
0736 1815 3700 5973 7116 8686 9579
0751 1826 3781 6032 7194 8758 9597
0793 1869 3797 6142 7442 8838 9994
0834 1913 3901 6292 7510 8929
0839 1957 4391 6303 7607 8936
0858 1964 4494 6349 7722 8947
0904 2457 4753 6364 7742 8971
0946 2553 5052 6393 7917 9106

**ROSA DEAR PLATINUM THURSDAY**
DrawDate on:12/10/23

DAY - ROSA SERIES Dr No:208
1st Prize Rs.100000/- 974248
2nd Prize Rs.7000/- 71810
3rd Prize Rs.3500/-
11351 40209 43425 44557 56891
70775 85979 91546 93765 95594
4th Prize Rs.200/-
0612 0903 1013 1389 2235 2646 2684
5204 5328 9181
5th Prize Rs.100/-
0093 1918 3669 4386 5740 6444 6843
8327 8769 9671
6th Prize Rs.50/-
0190 1492 3537 4774 5936 7384 8717
0242 1531 3650 4802 6003 7409 8781
0507 1765 3700 4872 6161 7692 8819
0555 2227 3735 4881 6445 7708 8861
0564 2416 3815 4968 6482 7808 9115
0643 2563 4071 5005 6520 7868 9583
0713 2811 4093 5007 6560 7871 9702
0724 2820 4201 5093 6657 7926 9745
0776 2839 4254 5131 6682 7961 9849
0960 2880 4369 5184 6797 8143 9889
1053 2887 4378 5314 6833 8198
1056 2945 4424 5338 6837 8288
1058 3120 4613 5583 7116 8588
1097 3343 4623 5652 7290 8638
1168 3443 4668 5837 7317 8677

DAY - DEAR SERIES Dr No:208
1st Prize Rs.100000/- 663614
2nd Prize Rs.7000/- 20785
3rd Prize Rs.3500/-
10589 35961 36052 42448 44071
70571 72752 77240 81890 86345
4th Prize Rs.200/-
0023 0337 1189 3383 3960 4199 4962
5235 6102 8928
5th Prize Rs.100/-
2410 5676 6000 6294 6396 7646 7657
8031 8597 8656
6th Prize Rs.50/-
0040 1126 2700 4528 5559 7192 8873
0093 1182 2713 4622 5681 7546 8927
0199 1204 2736 4647 5886 7625 9049
0365 1208 2830 4662 5980 7794 9060
0536 1306 2997 4806 6077 7981 9120
0542 1381 3120 4808 6095 8162 9352
0547 1465 3177 4918 6112 8279 9453
0608 1521 3190 4943 6251 8369 9639
0680 1601 3300 5028 6410 8430 9768
0683 2007 3343 5041 6447 8443 9904
0713 2034 3832 5056 6522 8579
0754 2048 4067 5117 6598 8632
0919 2370 4081 5149 6851 8736
1007 2406 4138 5299 6921 8753
1041 2557 4515 5307 7073 8772

**THANGAM VAIRAM GAME THURSDAY**
DrawDate on:12/10/23

DAY - THANGAM SERIES Dr No:208
1st Prize Rs.100000/- 426100
2nd Prize Rs.7000/- 71373
3rd Prize Rs.3500/-
12712 26620 47617 49219 72245
73611 88360 91693 91952 92033
4th Prize Rs.200/-
0285 2662 3251 5432 6561 6622 7048
7248 7679 9862
5th Prize Rs.100/-
0020 0092 0840 2021 2359 3308 6518
8437 8646 9520
6th Prize Rs.50/-
0242 1971 3219 4033 6171 7753 9036
0422 2015 3565 4162 6391 7988 9067
0590 2019 3583 4219 6503 8209 9111
0633 2223 3660 4281 6596 8308 9282
0764 2272 3670 4348 6657 8363 9297
0857 2355 3678 4397 6683 8463 9314
1084 2477 3681 4726 6734 8506 9342
1347 2488 3724 5025 6892 8511 9522
1364 2536 3725 5045 6918 8610 9619
1383 2598 3742 5114 7256 8660 9910
1421 2623 3764 5125 7261 8726
1584 2937 3793 5465 7438 8748
1623 3055 3833 5661 7477 8763
1682 3100 3906 5712 7683 8908
1769 3143 3954 5730 7713 8970

DAY - VAIRAM SERIES Dr No:67
1st Prize Rs.50000/- 795327
2nd Prize Rs.7000/- 95333
3rd Prize Rs.3500/-
00022 04416 08413 22640 27251
52031 52890 61554 74195 94758
4th Prize Rs.200/-
0505 0932 1210 1616 1656 2608 4994
5627 8777 9288
5th Prize Rs.100/-
3387 3433 4746 4948 5617 5859 8164
9075 9403 9734
6th Prize Rs.50/-
0028 1601 2943 5138 6173 7764 9280
0307 1664 3205 5198 6308 7765 9332
0329 1704 3366 5274 6365 7769 9333
0438 2125 3375 5277 6381 7806 9349
0521 2232 3471 5302 6479 7851 9461
0523 2392 3583 5486 6576 8064 9508
0528 2571 3584 5543 6642 8281 9545
0597 2572 3653 5769 6693 8658 9989
0698 2574 3797 5855 6866 8782 9991
0799 2634 4093 5866 6875 8852 9997
0853 2704 4270 5890 7029 8871
1200 2752 4605 5902 7552 9047
1280 2823 4691 5918 7693 9111
1316 2897 4863 5967 7702 9140
1436 2915 5132 6170 7713 9279

**NALLANERAM MANI GAME THURSDAY**
DrawDate on:12/10/23

DAY - NALLANERAM SERIES Dr No:208
1st Prize Rs.50000/- 914111
2nd Prize Rs.7000/- 08154
3rd Prize Rs.3500/-
09394 23539 33124 59238 60496
67125 69118 69369 71410 99134
4th Prize Rs.200/-
0320 1780 2710 2857 3184 4523 6452
6831 6872 9097
5th Prize Rs.100/-
0114 2059 3084 4511 5547 6833 7078
7519 7966 9019
6th Prize Rs.50/-
0036 1188 2358 4632 5770 6951 8990
0097 1190 2454 4724 5783 7160 9017
0102 1226 2662 4747 5814 7247 9092
0259 1240 2690 4812 5918 7257 9415
0280 1247 2705 4845 5933 7469 9526
0451 1485 2841 4926 5941 7556 9648
0529 1539 3017 4946 6060 7595 9669
0655 1758 3180 5071 6113 7712 9782
0670 1841 3814 5077 6200 7839 9837
0753 1869 3877 5554 6356 7893 9968
0794 1899 3894 5575 6512 8195
0840 2005 3963 5639 6632 8428
0905 2014 4351 5642 6660 8742
0939 2071 4534 5655 6667 8946
1164 2337 4574 5759 6825 8976

DAY - MANI SERIES Dr No:67
1st Prize Rs.50000/- 173932
2nd Prize Rs.7000/- 87090
3rd Prize Rs.3500/-
07831 12172 30740 42472 55005
57546 62644 66788 71671 83078
4th Prize Rs.200/-
0452 2331 4086 4596 5147 6255 6273
6426 9016 9834
5th Prize Rs.100/-
0353 1118 1650 2227 2371 4677 5287
5677 8234 8792
6th Prize Rs.50/-
0009 2028 3979 4839 6003 7309 8706
0229 2107 3998 4870 6066 7491 8921
0298 2266 4062 4881 6153 7541 8941
0303 2305 4110 4907 6274 7593 8949
0361 2361 4114 4912 6316 7791 9312
0504 2589 4220 4981 6374 7796 9393
0627 2659 4235 5050 6479 7860 9419
0648 2795 4353 5233 6642 7921 9512
0992 2853 4398 5373 6872 7923 9775
1114 3250 4459 5447 6912 8093 9982
1249 3264 4627 5463 6979 8213
1365 3428 4649 5571 6991 8272
1399 3614 4676 5764 7044 8559
1621 3798 4722 5960 7064 8605
1890 3890 4774 5978 7066 8613

**KUMARAN VISHNU FIRE THURSDAY**
DrawDate on:12/10/23

DAY - KUMARAN SERIES Dr No:208
1st Prize Rs.50000/- 133923
2nd Prize Rs.7000/- 23744
3rd Prize Rs.3500/-
32786 38709 40682 48169 48606
58895 61676 82484 83926 84194
4th Prize Rs.200/-
1331 1954 2614 3286 3427 5854 6479
7783 8881 9340
5th Prize Rs.100/-
0011 0782 2683 3373 3524 3694 3701
4938 7303 7503
6th Prize Rs.50/-
0210 1431 2768 4054 5575 7585 9449
0238 1608 2833 4206 5615 7760 9625
0398 1714 2873 4301 5803 7862 9675
0592 1800 3031 4479 5990 7895 9691
0615 1835 3109 4512 6144 7901 9735
1017 1888 3160 4538 6414 8015 9782
1044 1926 3260 4598 6489 8111 9801
1068 2039 3323 5024 6492 8285 9866
1121 2089 3447 5043 6495 8377 9913
1127 2139 3466 5231 6503 8633 9990
1342 2174 3578 5237 6635 8641
1345 2241 3679 5254 6864 8863
1358 2263 3747 5421 6899 9120
1397 2363 3773 5477 7069 9212
1430 2409 3975 5547 7224 9424

DAY - VISHNU SERIES Dr No:208
1st Prize Rs.50000/- 862517
2nd Prize Rs.7000/- 54216
3rd Prize Rs.3500/-
00804 08300 26544 27648 38789
43249 46646 57287 67880 71810
4th Prize Rs.200/-
0731 1478 2021 2356 3815 5119 6697
6926 9107 9356
5th Prize Rs.100/-
1071 3653 3804 4727 6102 6819 7153
7193 7435 9511
6th Prize Rs.50/-
0135 1679 3535 5219 6985 7706 9104
0206 1770 3613 5245 7043 7787 9141
0295 2035 3631 5415 7148 7804 9436
0372 2206 3658 5463 7282 7943 9550
0636 2277 3794 5468 7300 8087 9588
0703 2473 3803 5744 7340 8137 9641
0791 2493 3877 5914 7399 8519 9734
0885 2497 4202 5930 7413 8635 9739
0907 2685 4353 5943 7451 8694 9775
0989 2688 4439 6246 7547 8715 9938
1176 2731 4485 6363 7603 8915
1471 2774 4662 6753 7606 8925
1591 3078 4701 6807 7612 8952
1667 3092 4863 6835 7621 9033
1668 3106 5072 6950 7659 9042

**SWARNALAXMI LION SILVER THURSDAY**
DrawDate on:12/10/23

SWARNALAXMI SERIES Dr No:208
1st Prize Rs.50000/- 241125
2nd Prize Rs.7000/- 85511
3rd Prize Rs.3500/-
17727 28287 28581 39255 41529
52221 52352 52794 63322 74433
4th Prize Rs.200/-
0014 1661 2990 4133 4205 4272 5254
6780 7585 8847
5th Prize Rs.100/-
0387 4794 4921 5647 6467 7682 7915
7972 8126 9661
6th Prize Rs.50/-
0159 2070 3130 4580 5806 6988 8559
0339 2143 3396 4635 5850 7087 8694
0560 2179 3450 4666 5856 7432 8708
0577 2199 3675 4785 6201 7577 8758
0578 2240 3678 4802 6215 7805 9005
0856 2258 3738 4822 6258 7942 9288
0924 2325 3809 5046 6323 7960 9514
1017 2418 4002 5064 6441 7992 9539
1250 2532 4099 5109 6594 8062 9730
1399 2542 4110 5388 6704 8142 9994
1437 2717 4122 5412 6776 8163
1530 2750 4168 5462 6781 8290
1920 2856 4179 5482 6820 8418
2044 2944 4186 5512 6899 8500
2059 3034 4338 5524 6907 8520

DAY - LION SERIES Dr No:67
1st Prize Rs.50000/- 449310
2nd Prize Rs.7000/- 62409
3rd Prize Rs.3500/-
16519 27646 38287 49807 51730
62801 73405 73860 84528 95153
4th Prize Rs.200/-
1722 1904 3045 4510 5028 5205 8417
8550 9275 9999
5th Prize Rs.100/-
1342 1389 3661 4598 5174 5176 5354
7143 7191 7309
6th Prize Rs.50/-
0345 2080 2982 4012 5736 7756 8707
0358 2096 3079 4072 5801 7823 9013
0470 2099 3085 4285 5848 7944 9133
0537 2217 3087 4344 5911 8036 9179
0999 2283 3118 4502 5913 8052 9466
1174 2290 3338 4512 6295 8141 9482
1400 2296 3356 4570 6360 8235 9522
1476 2414 3443 4970 6431 8281 9586
1545 2456 3451 5131 6625 8336 9708
1628 2496 3732 5135 6721 8381 9922
1691 2503 3821 5191 7193 8387
1791 2815 3851 5193 7359 8445
1800 2824 3937 5283 7364 8464
1806 2839 3960 5500 7377 8561
1993 2875 3962 5697 7464 8692

# కైలాస శిఖరం వద్ద ప్రధాని

**డెహ్రాడూన్, అక్టోబరు 12:** సరిహద్దు రాష్ట్రమైన ఉత్తరాఖండ్‌లో ప్రధాని నరేంద్రమోడీ పర్యటన బిజిబిజీగా సాగుతోంది. గురువారం ఉదయం పిథోర్‌గఢ్‌కు చేరుకున్న ఆయన ఆది కైలాస పర్వత శిఖరాన్ని దర్శించారు. అక్కడి మహాశివుడి ఆలయంతోపాటు పార్వతీకుండ్ వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీ స్థానిక సంప్రదాయ వస్త్రధారణలో కనిపించారు. ఉత్తరాఖండ్ పర్యటనలో భాగంగా మోడీ పలు ఆధ్యాత్మిక కేంద్రాలను సందర్శించారు. ఇందులో భాగంగా పార్వతీకుండ్ ఒడ్డున ఉన్న శివపార్వతి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి శంఖాన్ని పూరించారు. తలపాగా, రంగాతో కూడిన సంప్రదాయ గిరిజన వస్త్రధారణతో హారతి కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆది కైలాస పర్వత శిఖరానికి అభిముఖంగాకూర్చొని కొద్దిసేపు ధ్యానంచేశారు. ఈ క్రమంలో మోడీకి స్థానిక పూజారులు వీరేంద్ర కుటియాల్, గోపాల్ సింగ్‌లు తోడుగా ఉన్నారు. అనంతరం అక్కడి నుంచి సరిహద్దుల్లోని గుంజీ గ్రామాన్ని మోడీ సందర్శించారు. స్థానికులతో పాటు భద్రతా సిబ్బందితో కూడా ఆయన ముచ్చటించారు. స్థానిక వస్తుప్రదర్శనను తిలకించారు. సమీపంలోని జగేశ్వర్ ధామ్‌లోని శివాలయ సందర్శనకు వెళ్లారు.

# ఇజ్రాయెల్‌పై హమాస్ ముప్పేట దాడి

≫ గురువారం ప్రత్యేక విమానంలో ఇజ్రాయెల్‌నుంచి తిరిగి తీసుకురావాలని భావిస్తున్నారు. ఫస్ట్ బ్యాచ్‌లో స్వదేశానికి తిరిగి రావాలనుకునే భారతీయ పౌరులకు ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం ఈమెయిల్ చేసింది. ఇజ్రాయెల్, పాలస్తీనాలోని యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న భారతీయ పౌరులకు సమాచారం, సాయం అందించడానికి ఢిల్లీలోని కంట్రోల్ రూమ్ ప్రత్యేక అత్యవసర హెల్ప్‌లైన్‌లను ఏర్పాటు చేసింది.

**గాజాకు ఇజ్రాయెల్ భారీ హెచ్చరిక.. అప్పటివరకూ నీళ్లుచ విద్యుత్ రావు**

హమాస్ (పాలస్తీనా మిలిటెంట్ గ్రూప్) అనవసరంగా ఇజ్రాయెల్‌తో కయ్యానికి కాలు దువ్విందా? ఆ దేశంపై దాడులు చేసి తన గోతి తానే తవ్వుకుందా? ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే, ఆ ప్రశ్నలకు అవుననే సమాధానమే వినిపిస్తోంది. మెరుపుదాడులు చేసి ఇజ్రాయెల్‌కి షాక్ ఇవ్వాలని అనుకున్న హమాస్ ఇప్పుడు తన పూర్తిగా ఇరకాటంలో పడిపోయింది. ఇజ్రాయెల్‌ని రెచ్చగొట్టి తన చావును తానే కొనితెచ్చుకుంది. ఎలాంటి హెచ్చరికలు జారీ చేయకుండానే తమపై దాడి చేయడంతో తీవ్రంగా మండిపడిన ఇజ్రాయెల్.. హమాస్‌ను పూర్తిగా తుడిచిపెట్టాలన్న దిశగా దూసుకుపోతోంది. ఇప్పటికే ఇజ్రాయెల్ వైమానిక దళాలు హమాస్ రహస్య స్థావరాలపై బాంబుల వర్షం కురిపిస్తున్నారు. భవనాలు, యూనివర్సిటీలు, మసీదులు.. ఇలా హమాస్ ఉగ్రవాదులు ఎక్కడున్నా సరే, ఆ ప్రాంతాల్లో దాడులు చేస్తున్నారు. దీంతో. గాజా మొత్తం చెత్త దిబ్బలాలా మారిపోయింది. యుద్ధానికి ముందు వరకూ అందమైన నగరంగా విరాజిల్లిన గాజా.. ఇప్పుడు శవాల దిబ్బ, చెప్పకుప్పగా మారింది.ఎట్టి పరిస్థితుల్లోనూ హమాస్‌ని విడిచిపెట్టకూడదన్న ఉద్దేశంతోనే ఇజ్రాయెల్ ఈ తరహా దాడులకు దిగింది. దీనికి తోడు గాజాపై ఎన్నోఆంక్షలు విధించింది. విద్యుత్, ఆహారం, ఇంధన సరఫరాలను నిషేధించింది. ఇప్పుడు తాజాగా గాజాకు ఇజ్రాయెల్ మరో బిగ్ వార్నింగ్ ఇచ్చింది. కిడ్నాప్ చేసిన తమ ఇజ్రాయెల్ పౌరుల్ని విడిచిపెట్టేంత వరకూ గాజాలోకి ప్రాథమిక వనరులు లేదా మానవతా సహాయాన్ని తమ దేశం అనుమతించబోదని ఇజ్రాయెలీ ఇంధన మంత్రి ఇజ్రాయెల్ కాట్జ్ గురువారం తేల్చి చెప్పారు. "గాజాకు మానవతా సహాయం అందించడమా? ఛాన్సే లేదు. ఇజ్రాయెల్ నుంచి అపహరించిన ఇజ్రాయెలీ పౌరుల్ని తిరిగి స్వదేశానికి పంపేవరకు గాజాలో విద్యుత్ ఉండదు. నీళ్లు కూడా అందించబడవు. ఇంధన ట్రక్కు కూడా గాజాలోకి ప్రవేశించదు" అంటూ ఓ ప్రకటనలో తెలిపారు. హమాస్ తమతో యుద్ధానికి దిగి చాలా పెద్ద తప్పు చేసిందన్న ఆయన .. ఈ గ్రూపునకు ఇదే ఆఖరి యుద్ధం కాబోతుందని కూడా హెచ్చరించారు. కాగా.. గాజా ఇప్పటికే అంధకారంలో ఉంది. బుధవారం గాజాలో ఏకైక విద్యుత్ కేంద్రం పనిచేయడం ఆగిపోవడంతో.. అక్కడి ప్రజలందరూ విలవిల్లాడుతున్నారు. యుద్ధ వాతావరణం నేపథ్యంలో తమ ప్రాణాలు అరచేతిలో పట్టుకుని బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఎప్పుడు, ఎక్కడి నుంచి తమ మీదకు రాకెట్ వచ్చిపడుతోందనినని భయాందోళనలకు గురవుతున్నారు. మరోవైపు.. ఇజ్రాయెల్ ఎన్నో ఆంక్షలు విధించినా, బాంబులు వర్షం కురిపిస్తున్నా హమాస్ వెనక్కు తగ్గడంలేదు. ఆ సంస్థ సైతం ఇజ్రాయెల్‌పై ముప్పేట దాడి చేస్తూనే ఉంది. దీంతో.. ఈ యుద్ధంలో రెండువైపులా మూడువేల మందికి పైగా ప్రజలు మృతి చెందారు.

# హామీలు 99 శాతం పూర్తి

≫ ఆర్థిక పరిస్థితి ఎలావున్నా ప్రతి పేదవాడికి గూడు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి పక్కా గృహాలను నిర్మించారన్నారు. ప్రజల యొక్క ఆరోగ్యం విద్య ఆహారం విషయంలో ముఖ్యమంత్రి తీసుకున్న నిర్ణయాలు దేశవ్యాప్తంగా అభినందనలు అందుకుంటున్నాయన్నారు. ఈ సందర్భంగా సభలో లబ్దిదారులు ఆకుల దుర్గ, క్రొవ్విడి వెంకటలక్ష్మి, అవిడి జయ కుమారి మాట్లాడుతూ పక్కా ఇళ్లు నిర్మించి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తంచేసారు. వెంకటలక్ష్మి మాట్లాడుతూ ఇటీవల తన మామగారు మరణించారని అద్దె ఇంటివారితో సమస్యలేకుండా తన స్వగృహంలో ఆయన కర్మకాండలను జరిపించామని సొంత ఇల్లు యొక్క అవసరం సంతృప్తి అప్పుడు తెలిసిందన్నారు. కొంతమంది ప్రభుత్వం ఇచ్చే నగదును తీసుకుంటూ తిరిగి ప్రభుత్వాన్నే విమర్శించడం ఎందోబాధగావుందని జయకుమారి వాపోయారు. జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో 28 వేల వరకు గృహనిర్మాణాలు పూర్తిచేసామన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 13-10-2023, శుక్రవారం
శ్రీశోభకృత్‌నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, బహుళపక్షం
చతుర్దశి రా.9.51, ఉత్తర మ.2.10,
వ.రా.11.21-1.06,
దు.ఉ.8.21-9.08
2) మ.12.17-1.04
శుభసమయం లేదు, చిత్త కార్తె
రాహుకాలం ఉ.10.30-12.00 వరకు

## వార్తాఫలం

**మేషం:** సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది. ఉద్యోగులకు హోదాలు పొందుతారు.

**వృషభం:** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**మిథునం :** బంధువులతో ఏర్పడిన విభేదాలు పరిష్కరించుకొంటారు. పనులు సకాలంలో పూర్తి చేస్తారు.

**కర్కాటకం :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్న అవసరాలకు డబ్బు అందుతుంది. వస్తు లాభం.

**సింహం :** ఆర్థిక ఇబ్బందుల నుండి బయటపడతారు. ఋణ వత్తిడులు తొలగి ఊరట చెందుతారు.

**కన్య :** పనుల నిదానంగా పూర్తి చేస్తారు. ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు.

**తుల :** కొత్త కార్యక్రమాలు చేపడతారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు. శుభకార్యాలలో పాల్గొంటారు.

**వృశ్చికం :** కీలక నిర్ణయాలలో జీవితభాగస్వామి సలహాలు తీసుకొంటారు. ధనలాభం.

**ధనుస్సు :** విలువైన వస్తు కొనుగోలు. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**మకరం :** మిత్రుల నుండి ఒత్తిడులు ఎదురైన అధిగమిస్తారు. దూర ప్రయాణాలు లాభిస్తాయి.

**కుంభం :** సన్నిహితుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. వాహన సౌఖ్యం

**మీనం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

13-10-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 254, పేజీలు : 10+4 వెల : 6.50


బాట్లా హౌస్ కేసు.. ఉగ్రవాది మరణశిక్ష తగ్గింపు 5లో

బీహార్ రైలు ప్రమాదం: రూ. 10 లక్షలు ఎక్స్ గ్రేషియా



గురువారం ఉత్తరాఖండ్‌లోని కైలాస శిఖరంవద్ద ధ్యానముద్రలో ప్రధాని మోదీ 2లో

## కైలాస శిఖరం వద్ద ప్రధాని

ఉత్తరాఖండ్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మోడీ

# పేదలకోసం ఇళ్లు కాదు.. ఊళ్లు



గురువారం సామర్లకోటలో జరిగిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న సిఎం జగన్, హాజరైన జనసందోహం

### 31 లక్షల కుటుంబాలకు ఇంటి స్థలాలిచ్చాం

### 17 వేల జగనన్న కాలనీలు ఏర్పాటు

### 7.43 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి

### చంద్రబాబు, లోకేష్, బాలకృష్ణ అందరూ పక్కరాష్ట్రంవారే

### 'దత్తపుత్రుడి' శాశ్వత చిరునామా హైదరాబాదే.. అతడి ఇల్లాలు మాత్రం మారుతుంటుంది

### సామర్లకోట బహిరంగ సభలో సిఎం జగన్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబర్ 12, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం నిర్మించిన 7.43 లక్షల గృహ ప్రవేశాల్లో భాగంగా కాకినాడ జిల్లా సామర్లకోట జగనన్న కాలనీలో ఇళ్ల గృహ ప్రవేశాలను ప్రారంభించిన అనంతరం జరిగిన బహిరంగ సభలో సీఎం జగన్మోహనరెడ్డి మాట్లాడారు. చంద్రబాబు కంటిన్యూగా నెల రోజుల పాటు మన రాష్ట్రంలో ఉన్నారా.. చంద్రబాబు ఇప్పుడు రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు. చంద్రబాబు, లోకేష్, దత్తపుత్రుడు, బాలకృష్ణ ఎవరూ మన రాష్ట్రంలో ఉండరు. చంద్రబాబు సొంతిళ్లు పక్క రాష్ట్రంలో ఉంది. దత్తపుత్రుడి శాశ్వత చిరునామా హైదరాబాద్. దత్తపుత్రుడి ఇల్లాలు మాత్రం మూడు నాలుగేళ్లకు మారుతుందని ఎద్దేవా చేశారు. ప్యాకేజీ స్టార్‌కు భీమవరంతో, గాజువాకతో సంబంధం లేదు. ఎల్లోబ్యాచ్‌కు ప్రజల మీద ప్రేమలేదు. వీళ్లకి కావాల్సింది కేవలం అధికారం. వీళ్ల కేవలం ఆంధ్ర రాష్ట్రాన్ని దోచుకోవడం, హైదరాబాద్‌లో దోచుకున్నది పంచుకుంటారు. వీళ్లంతా మనతో చేసేది కేవలం వ్యాపారమే. తన అభిమానుల ఓట్లను హోల్‌సేల్‌గా అమ్ముకునేందుకు అప్పుడప్పుడు వస్తుంటాడు ప్యాకేజీ స్టార్. సొంత పార్టీని, సొంత వర్గాన్ని అమ్ముకునే వ్యాపారి పవన్ అని సిఎం జగన్ బహిరంగ సభలో విమర్శించారు.

గురువారం సామర్లకోటలో ఏర్పాటు చేసిన సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమంలో సిఎం జగన్ పాల్గొన్నారు. అనంతరం జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సిఎం జగన్ ప్రసంగించారు. మీ బిడ్డ కడుతున్నవి ఇళ్లు కాదని, ఊళ్లని ≫2


## హామీలు 99 శాతం పూర్తి

### - మంత్రి కారుమూరి

**తణుకు (నరసాపురం) అక్టోబర్ 12 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చించిందని ప్రధానంగా గత ప్రభుత్వంలో ఒకఇల్లుగానీ ఒక సెంటుస్తలం గానీ ఇవ్వని పరిస్థితిలో ఈ నాలుగేళ్లలోనూ ఐదు లక్షల ళ్లను పూర్తిచేసిన ఘనత పేదల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌కే దక్కుతుందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖా మంత్రి డాక్టర్ కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని దువ్వగ్రామంలో జగనన్న లేఅవుట్‌లలో గృహోత్సవాలను ఆయన ప్రారంభించారు. వైఎస్సార్ జగనన్న కాలనీ లేఅవుట్ ముఖద్వారం వద్ద ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆయన ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ ఆర్థిక అవసరాలను గుర్తించి రాష్ట్ర ≫2

## చంద్రబాబుపై పిటి వారంట్‌కు

# ఎసిబి కోర్టు అనుమతి



### 16న ఆయనను వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుపరచాలని ఆదేశం

### చంద్రబాబు న్యాయవాదులు ఇద్దరి తీరుపట్ల న్యాయమూర్తి అసహనం

**విజయవాడ,అక్టోబరు12, ప్రభాతవార్తప్రతినిధి:** ఫైబర్‌నెట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజయవాడ ఎసిబి కోర్టు ఊహించని రీతిలో షాకిచ్చింది.ఆయనపై ఫైబర్‌నెట్ కేసులో పీటీ వారెంట్‌ను విజయవాడ ఎసిబి కోర్టు అనుమతించింది.విచారణ నిమిత్తం ఆయనను నేరుగా కోర్టు హాజరు పర్చాలని ఆదేశించింది.వచ్చే సోమవారం అంటే ఈ నెల16న ఉదయం 10.30గంటలనుంచి సాయంత్రం 5గంటలలోపు చంద్రబాబు తమ ఎదుట హాజరు పర్చాలని న్యాయమూర్తి సిఐడికి స్పష్టమైన ఆదేశాలను ఇచ్చారు. ఫైబర్‌నెట్ కేసులో పిటి వారెంట్‌పై ఎసిబి కోర్టులో గురువారం సిఐడి న్యాయవాది వివేకానంద సుదీర్ఘ వాదనలను విన్పించారు. టిడిపి ప్రభుత్వ హయంలో కేంద్ర, ప్రభుత్వ నిధులతో చేపట్టిన ఫైబర్‌నెట్ ప్రాజెక్టుల్లో మాజీ సిఎం చంద్రబాబు అవినీతికి పాల్పడ్డారన్నదీ ≫2

### చంద్రబాబు బెయిల్ పిటిషన్‌పై విచారణ 17కు వాయిదా 2లో

## అంగళ్లు కేసులో నేడు హైకోర్టు తీర్పు

**విజయవాడ,అక్టోబరు12,ప్రభాతవార్తప్రతినిధి:** అంగళ్లు అల్లర్లు కేసులో విపక్షనేత చంద్రబాబు ముందస్తు బెయిల్ పిటిషన్ హైకోర్టులో విచారణ పూర్తయింది. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వ్ చేసింది.తీర్పును శుక్రవారం వెల్లడిస్తామని తెలిపింది."సాగునీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధభేరి" ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం తీర్పును రిజర్వు చేసింది, తీర్పును శుక్రవారం వెల్లడిస్తామని తెలిపింది. సాగు నీటి ప్రాజెక్టుల విధ్వంసంపై యుద్ధబేరి పేరిట ఆగస్టు4న అన్నమయ్య జిల్లాలో చంద్రబాబు పర్యటించారు. అంగుళ్లు మీదుగా ఆయన వెళ్తున్నప్పుడు టిడిపి,వైకాంగ్రెస్ శ్రేణుల నడుమ పరస్పర కవ్వింపు చర్యలు చోటు చేసుకున్నాయి.ఇవి తీవ్ర ఘర్షణలకు దారితీసాయి.ఈ ఘటనలో ఉభయపక్షాల కార్యకర్తలతో పాటు,పోలీసులు గాయపడ్డారు. ఈ ఘటనకు సంబంధించి పరస్పర ఫిర్యాదులను అనుసరించి కేసులు నమోదయ్యాయి. చంద్రబాబుతో సహా టిడిపికిచెందిన 179 మంది నేత ≫2



## లోకేష్ ముందస్తు బెయిలు పిటిషన్

# డిస్పోజ్

### స్కిల్ స్కాం కేసు

**విజయవాడ,అక్టోబరు12, ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ కేసులో మాజీ ఐటి శాఖా మంత్రి నారా లోకేష్ దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్ రాష్ట్ర హైకోర్టు డిస్పోజ్ చేసింది.స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో నారా లోకేష్‌పై అభియోగాలను విచారిస్తున్నామని బెయిల్‌పై వాదనల సందర్భంగా సిఐడి తరపు న్యాయవాదులు హైకోర్టుకు తెలిపారు.ఆయనను ఈ కేసులో నిందితునిగా సిఐడి చూపలేదని సిఐడి న్యాయవాదులు హైకోర్టుకు వివరించారు.విచారణలో లోకేష్ నిందితునిగాచేర్చితే 14-ఏ సీఆర్పీ నిబంధనలను అనుసరిస్తామని వివరించారు. నిందితునిగా పేర్కొని కేసులో ముందస్తు బెయిల్ ఏమిటనీ హైకోర్టు లోకేష్ న్యాయవాదిని ప్రశ్నించింది.సిఐడి దాఖలుచేసిన రిమాండ్‌రిపోర్టులో చంద్రబాబు ఆయన కుటుంబ సభ్యులు స్కిల్‌స్కామ్‌లో ఉన్నట్లు తెలిపిందని కోర్టుకు వివరించారు,లోకేష్ చంద్రబాబుకు కుమారుడైనందున ఆయనను అరెస్ట్‌చేసే అవకాశం ఉందని భావించామన్నారు.ఆయనను సిఐడి అరెస్ట్ చేసి,ఇబ్బంది పెట్టే అవకాశమున్నందున ఈ బెయిల్ పిటిషన్ దాఖలు చేసామని లోకేష్ న్యాయవాదులు తెలిపారు.దీంతో లోకేష్ పిటిషన్‌ను న్యాయస్థానం డిస్పోజ్ చేస్తున్నట్లు ప్రకటించింది. స్కిల్ కేసులో లోకేశ్ ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ఈ నెల 4న హైకోర్టులో ఆయన తరపు న్యాయవాదులు దాఖలు చేసారు. ఈ విచారణను ఈ రోజుకు వాయిదావేసింది.అప్పటివరకు ఆయనను అరెస్ట్‌చేయవద్దని హైకోర్టు కోరింది. స్కిల్ స్కామ్‌లో లోకేష్‌ను నిందితుని చేర్చలేదని సిఐడి హైకోర్టు తెలపడంతో ముందస్తు బెయిల్ పిటిషన్ డిస్పోజ్ చేసింది.



ఇన్ఫోసిస్ ప్రాంగణాన్ని పరిశీలిస్తున్న మంత్రి అమర్నాథ్

## ఐటిలో ఇన్ఫోసిస్

# ఓ మైలురాయి

### ●16న ప్రారంభం ● ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి అమర్నాథ్

**విశాఖపట్నం, అక్టోబరు12, ప్రభాతవార్త ప్రతినిధి :** ఐటీ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ ఐటి రంగంలో ఆంధ్రప్రదేశ్‌కు మైలురాయి కానున్నదని పరిశ్రమలు ఐటీ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. విశాఖ ఐటీ సెజ్ హిల్ నెం.2లో ఏర్పాటు చేసిన ఇన్ఫోసిస్ కార్యాలయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ నెల 16న ప్రారంభించనున్నారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి అమర్నాత్ గురువారం పరిశీలించారు. ఇన్ఫోసిస్ కార్యాలయం ప్రాంగణాన్ని ముందుగా ఆయన పరిశీలించి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సందర్శించవలసిన విభాగాలను ఈ సందర్భంగా నిర్ణయించారు. అలాగే ఇన్ఫోసిస్ ఉద్యోగులతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ముచ్చటించే అవకాశం ఉన్నందున ఇందుకు తగిన ఏర్పాట్ల చేయాలని ఇన్ఫోసిస్ అధికారులను మంత్రి కోరారు. అనంతరం ఇన్ఫోసిస్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో పెద్ద ఎత్తున అభివృద్ధి సాధించిందని దానికి ధీటుగా విశాఖ నగరాన్ని కూడా ఈ రంగంలో ఉన్నత స్థాయికి తీసుకువెళ్లాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి భావించారని చెప్పారు.

ప్రముఖ ఐటీ పరిశ్రమలు విశాఖకు వస్తేనే ఇది సాధ్యమవుతుందని ఆయన భావించి ఈ దిశగా చర్యలు తీసుకున్నారని అమర్నాథ్ వివరించారు. ఈనేపథ్యంలోని ఇన్ఫోసిస్‌సంస్థ విశాఖలో తన కార్యకలాపాలను ప్రారంభించేందుకు ≫2

## ఇజ్రాయెల్‌పై హమాస్

# ముప్పేట దాడి

### దీటుగా తిప్పికొడుతున్న ఇజ్రాయెల్

### ప్రవాసభారతీయులను వెనక్కి రప్పించేందుకు 'ఆపరేషన్ అజయ్'

### శవాల దిబ్బగా మారిన గాజా



ఇజ్రాయెల్ దాడిలో గాజాలోని పలుప్రాంతాలు ధ్వంసమైన దృశ్యం

**టెల్‌అవీవ్, అక్టోబరు 12:** ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదుల దాడితో భగ్గుమన్న పశ్చిమాసియాలో ఉద్రిక్తత రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఇప్పటికే గాజాను అష్టదిగ్బంధనం చేసిన ఇజ్రాయెల్.. వైమానికదాడులతో ఆ నగరంపై విరుచుకుపడుతోంది. ఇటు హమాస్ కూడా ఇజ్రాయెల్ సైన్యంపై రాకెట్లతో ఎదురుదాడికి దిగుతోంది. హమాస్‌కు మద్దతుగా లెబనాన్, సిరియా చేతులు కలపడంతో ఇజ్రాయెల్ మూడు వైపుల నుంచి దాడులను ఎదుర్కొంటోంది. ఈ ప్రతీకార పోరులో ఇరువైపులా 2,200 మంది మృత్యువాత పడ్డారు. ఇజ్రాయెల్‌లో 1,200, గాజాలో 1,055 మంది ఈ యుద్ధంలో బలయ్యారు.

**20 మందికిపైగా అమెరికన్ల మృతి**

ఇజ్రాయెల్, పాలస్తీనా యుద్ధంలో ఇరు దేశాలకు చెందిన పౌరులతోపాటు విదేశీయులు కూడా ప్రాణాలు విడుస్తున్నారు. ఇప్పటి వరకు అమెరికాకు చెందిన 20 మందికిపైగా ఈ దాడుల్లో మరణించారు. తమ దేశ పౌరులు ఇజ్రాయెల్‌లో ప్రాణాలు కోల్పోవడంపై అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ తీవ్రంగా స్పందించారు. హమాస్ ఉగ్రవాదులు చిన్నారులను పొట్టబెట్టుకుంటున్న ఫొటోలు చూస్తానని ఎప్పుడు అనుకోలేదని అన్నారు. ఇజ్రాయెల్‌లో హమాస్ ఉగ్రవాద దాడిని ఘోరమైన క్రూరత్వంగా అభివర్ణించారు.

**ఇజ్రాయెల్‌లోని పౌరుల కోసం భారత్ చర్యలు**

ఇజ్రాయెల్ దేశంలో భారతీయులుకూడా పెద్దసంఖ్యలో ఇజ్రాయెల్‌లో నివసిస్తున్నారు. దాదాపు 18,000 మంది ఇజ్రాయెల్‌లో ఉన్నట్లు కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. యుద్ధ ప్రాంతంలో చిక్కుకున్న భారతీయులను క్షేమంగా స్వదేశానికి తీసుకొచ్చేందుకు కేంద్రం చర్యలు చేపట్టింది. 'ఆపరేషన్ అజయ్' పేరుతో దేశ పౌరుల తరలింపు ప్రక్రియను గురువారం ప్రారంభించింది.

**ఆపరేషన్ అజయ్**

విదేశాంగమంత్రి ఎస్.జైశంకర్ 'ఇజ్రాయెల్ నుంచి తిరిగి రావాలనుకునే భారత పౌరుల కోసం 'ఆపరేషన్ అజయ్'ను ప్రారంభిస్తున్నట్లు' బుధవారం ట్విట్టర్‌లో ప్రకటించారు. భారతీయులు సురక్షితంగా దేశానికి తిరిగి రావడానికి ప్రత్యేక చార్టర్ విమానాలు, ఇతర ఏర్పాట్లను చేస్తున్నట్లు పేర్కొన్నారు. విదేశాల్లో తమ పౌరుల భద్రతకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని కేంద్రమంత్రి తెలిపారు. ఆపరేషన్ అజయ్‌లో మొదటి బ్యాచ్ భారతీయులను ≫2

## రాష్ట్రంలో ఓట్ల దొంగలు

### ప్రజాస్వామ్యయుతంగా ఎన్నికలు జరిగేలా చూడండి: అచ్చెన్నాయుడు

**అమరావతి, అక్టోబర్ 12, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్సీ ప్రభుత్వం రానున్న ఎన్నికల్లో దొంగ ఓట్లతో గెలవాలని చూస్తోందని, ఈమేరకు ప్రభుత్వం అక్రమాలకు పాల్పడుతోందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు గురువారం సచివాలయంలో ఫిర్యాదుచేశారు.. వైఎస్సార్సీ దొంగ ఓట్ల వ్యవహారాన్ని పూర్తి వివరాలతో ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో ప్రజాస్వామబద్ధంగా ఎన్నికలు జరిగేలా చూడాలని కమిషన్‌ను కోరినట్టు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.. రాష్ట్రంలో వైఎస్సార్సీ ఆవిర్భవించాకా, జగన్‌రెడ్డి వచ్చాక ప్రజా ఆమోదంతో గెలిచిన సందర్భాలు లేవన్నారు. ఎపుడూ మేనిప్లేట్ చేసి గెలవటం జగన్‌కు అలవాటైందన్నారు.. ఇందులో భాగంగా గ్రామపంచాయతీ ఎలక్షన్స్, ప్రతి ఎన్నికల్లోనూ అదేవిధంగా గెలిచారన్నారు.. రానున్న కాలంలో అయినా ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా జరగాలని టిడిపి భావిస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఓట్ల దొంగలు పడ్డారని, దేశంలో ఎక్కడా లేని విధంగా ఓట్ల దొంగలు రాష్ట్రంలో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేసుకున్నారని అన్నారు. ఆ వ్యవస్థను ఉపయోగించి ప్రతిపక్షాల ఓట్లను తొలగిస్తున్నారని చెప్పారు.. వారికి అనుకూలంగా ఉన్న వారి పేర్లను బూత్‌లలో చేర్చి అక్రమంగా గెలవాలని చూస్తున్నారనిఅన్నారు. జరుగుతున్న ఈ తతంగాన్ని స్టేట్ ఎన్నికల కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. గతంలో కూడ చంద్రబాబు ఢిల్లీ వెళ్లి సెంట్రల్ ఎలక్షన్ కమిషన్‌కు కూడ ఫిర్యాద చేసి ఉన్నారన్నారు.

### గంగాజలం జిఎస్‌టిపై ప్రభుత్వం వెనక్కి 5లో

వార్త

ఒక్క శత్రువు కూడా లేనివాడికి, ఒక్క మిత్రుడు కూడా ఉండడు.

-ఆల్‌ఫ్రెడ్ టెనిసన్

# వెట్టిచాకిరిలో రక్షకభటులు?


రాజ్యాలు అంతరించినా, రాజులు పోయినా ఆ అవశేషాలు ఎంతోకొంత ఏదో ఒక రూపంలో కొనసాగుతూనే ఉన్నాయి. ముఖ్యంగా అంతకంతకు పెరిగిపోతున్న విఐపి సంస్కృతి అటు సాధారణ ప్రజలతోపాటు ఇటు అధికారవర్గాలను కూడా ఇబ్బందికి గురి చేస్తున్నది. ఎర్ర బుగ్గ, నీలిబుగ్గ పెట్టుకోవడానికి వీలుకల్పించే నిబంధనలు ఏనాడో రద్దుచేసినా ఇప్పటికీ కొన్నిరాష్ట్రాల్లో ఆ సంస్కృతి కొనసాగుతూనే ఉంది. వాస్తవంగా రాష్ట్రపతి, ప్రధాన మంత్రితో సహా అన్నివాహనాలపై ఈ బుగ్గల సంస్కృతి కనుమరుగైపోతుందని ఆశించారు. అత్యవసరం సేవలు అందించే అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు, పోలీసు వాహనాలు లాంటి వాటికి మాత్రమే నీలిదీపాన్ని వాడేందుకు మినహాయింపు ఇచ్చారు. ఎర్రదీపం, నీలిదీపం తొలగింపునకు వీలుగా కేంద్రమోటారు వాహన నిబంధనలు 1989 సవరణలు చేస్తున్నట్లు అప్పటి కేంద్రమంత్రి ప్రకటించారు. అంతేకాదు ఉన్నతస్థాయిలో ఉన్న కొందరు వ్యక్తులు వాడే వాహనాలపై ఈ బుగ్గలు ఏర్పర్చడానికి వీలులేదని సైరన్‌లు కూడా రద్దు చేస్తున్నట్లు అప్పట్లో అధికారికంగా ప్రకటించారు. బుగ్గకార్లేకాదు విఐపి సంస్కృతి, వెట్టిచాకిరికి అద్దంపడుతూ ఆర్డర్లీ వ్యవస్థ మన ప్రజాస్వామ్యంలో నేటికీ ఏదోఒక రూపంలో కొనసాగుతుండడం దురదృష్టకరం. ప్రధానంగా పోలీసుశాఖలో దశాబ్దాల తరబడి సాగుతున్న ఈ వెట్టిచాకిరిని అంత మొందించేందుకు గతంలో ఎన్నోసార్లు ప్రయత్నాలు జరిగాయి. ఆర్డర్లీ వ్యవస్థన్నా, మరే పేరుతో పిలిచినా బ్రిటిష్ కాలం నుండే ఈ దుస్సంప్రదాయం కొనసాగుతున్నది. 1857 నాటి ప్రథమ స్వాతంత్ర్యం సంగ్రామం తర్వాత భారత్‌పై తమ పట్టును మరింత పెంచేందుకు నాటి బ్రిటిష్ ప్రభువులు 1861లో ప్రవేశపెట్టిన పోలీసు చట్టం నేటికీ అమలవుతోంది. ఆ చట్టప్రకారమే పోలీసు ఉన్నతాధికారులు సహకరించేందుకు ఆర్డర్లీవ్యవస్థను బ్రిటిష్ పాలకులు రూపొందించారు. ఇటీవల మద్రాసు హైకోర్టు కూడా ఈ వ్యవస్థ పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. శాంతి భద్రతల పరిరక్షణ కొరకు తుపాకుల ఫైరింగ్‌లలో శిక్షణ పొందిన పోలీసు సిబ్బందితో ఇంటి పనులు చేయించడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇప్పుడేకాదు గతంలో కూడా ఈ విషయం ఎన్నోసార్లు పాలకుల దృష్టికివచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 1979లో ఆనాటి ముఖ్యమంత్రి చెన్నారెడ్డి ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి ఈ వ్యవస్థను రద్దు చేస్తూ సెప్టెంబరు 19న జీవో 612 ద్వారా ఉత్తర్వులు జారీ చేశారు. ప్రత్యామ్నాయంగా ఈ ఆర్డర్లీ వ్యవస్థను ఉపయోగించుకుంటున్న అధికారులకు కాంపెన్సీటరీ అలవెన్సు కింద రూ.120 నుంచి రూ.250 వరకు అదనంగా చెల్లించాలని ఆదేశించారు. ఒకటి రెండు నెలలు తాత్కాలికంగా ఈ వ్యవస్థ ఆగిపోయినా తర్వాత యధాతథంగా కొనసాగించారు. అటు ప్రభుత్వం ఇచ్చే కాంపెన్సీటరీ అలవెన్సు తీసుకుంటూనే ఆర్డర్లీని నియమించుకోవడంతో డబ్బుపోతున్నది, ఇటు వ్యవస్థ నియంత్రించలేకపోతుండడంతో 1988లో అక్టోబరు 31 కాంపెన్సీటరీ అలవెన్సు నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీచేశారు. అలవెన్సు రద్దు కావడంతో వారిని నియమించుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లయింది. దీంతో ఈ వ్యవస్థ వల్ల ముఖ్యంగా కిందిస్థాయిలో ఉన్న హోంగార్డులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారనే విషయం ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాజశేఖర్‌రెడ్డి దృష్టికి రావడంతో ఆయన తీవ్రంగా స్పందించి రద్దుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇలా పాలకులు పదేపదే ప్రకటించినా అధికారులను హెచ్చరించినా ఆర్డర్లీవ్యవస్థ దూరంకాలేదు. అప్పుడప్పుడు అవాంఛనీయ సంఘటనలు జరిగినప్పుడో తాము తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నామని ఆర్డర్లీగా పనిచేస్తున్న వారు తమ గోడులను వెళ్లబోసుకున్నప్పుడు విచారణ చేసి పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చి చర్యలు తీసుకున్నట్లు నటించి ఆ తర్వాత మరిచిపోతున్నారు. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు భారతదేశంలో దాదాపు అన్ని రాష్ట్రాల్లోనూ ఈ సంస్కృతి కొనసాగుతూనే ఉన్నది. వాస్తవంగా ఐక్యరాజ్యసమితి ప్రమాణాల ప్రకారం ప్రతి లక్ష మంది జనా భాకు సగటున 222 మంది పోలీసు సిబ్బంది ఉండాలి. భారత్‌లో కేవలం 137మంది మాత్రమే ఉన్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో సిబ్బందితో ఇంటి సొంత పనులు చేయించుకోవడం, మిగిలిన వారిపై పనిఒత్తిడి ఎంత పెంచుతుందో మనసు పెట్టి ఆలోచించాలి. అంతే కాదు గతంలో అంతగా చదువుకున్నవారు హోంగార్డులు, కానిస్టేబుల్ ఉద్యోగాలకు రావడానికి పెద్దగా ఇష్టపడేవారు కాదు. ప్రస్తుతం నిరుద్యోగ రక్కసి ప్రబలి జీవనాధారం లేక మరోదిక్కులేక ఇదే పదివేలు అనుకుంటూ హోంగార్డు ఉద్యోగాలకు డిగ్రీ పోస్టుగ్రాడ్యుయేషన్ చదివిన వారు కూడా క్యూ కడుతున్నారు. అటువంటి వారితో ఇంటిపనులు చేయించడం ఎంతవరకు సమంజసం? ఇక భద్రత కోసం ఇచ్చిన సిబ్బందిని కూడా కొందరు నేతలు వ్యక్తిగత పనుల కోసం వాడు కోవడం స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. రక్షణ కోసం పెట్టిన ఈ కానిస్టేబుల్స్ ఏళ్లతరబడి ఒకే చోట ఉండడం తుపాకి వాడే పద్ధతులను, విధానాలను మరిచిపోవడంతో అటెండర్లుగానే కొనసాగుతున్నారు. ఆర్డర్లీ పేరు అన్ని శాఖల్లో లేకపోయినా ఏరూపంలో ఎక్కడ ఉన్నా కూకటివేళ్లతో పెకిలివేయాలి. వారూ ప్రభుత్వ ఉద్యోగులే. సాటిమానవులన్న విషయాన్ని విస్మరించరాదు. అందరిలాగే వారికి ఆత్మగౌరవం ఉంటుంది. దానికి భంగం వాటిల్లకుండా అవకాశం కల్పించాల్సిన బాధ్యత పాలకుల కనీస కర్తవ్యం.

మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.



లాంగ్‌ఫెలో

ప్రపంచంలో మంచి మాటలకు కొరత ఎక్కువ. కనుక వాటిని దారుణంగా వృథా చేయకు.



షేక్స్పియర్

## ప్రజావాక్కు

### చిన్న రైల్వే స్టేషన్లపై చిన్నచూపు

కరోనా తర్వాత పలు చిన్నరైల్వేస్టేషన్లను రైల్వేశాఖ పట్టించుకోవడం తగ్గించేసింది. కరోనా కాలంలో రైళ్లను రద్దు చేసిన రైల్వే శాఖ అనంతరం తిరిగి రైళ్లను నడుపుతున్నప్పటికీ పలు ప్యాసింజర్ రైళ్లను ఎక్స్‌ప్రెస్‌లుగా మార్చి నడుపుతుంది. ఈ కారణంగా చిన్న రైల్వేస్టేషన్లలో వీటిని నిలపడం లేదు. దీంతో ప్రయాణికులు రోడ్డుమార్గాలపై ఆధారపడాల్సి వస్తుంది. సరుకు రవాణాకు ఇబ్బంది పడటమే కాక అధిక వ్యయం ఖర్చు చేయాల్సి వస్తుంది. కూరగాయలు, పాలు, ఇతర చిరు వ్యాపారాలు చేసుకునే వారికి కూడా సమస్యలు తప్పడం లేదు. రైళ్లు నిలపకపోవడంతో ఫ్లాట్‌ఫారం, స్టేషన్ పరిసరాలు అపరిశుభ్రంగా కన్పిస్తున్నాయి. ఆదాయం సాకుగా చూపి చిన్న స్టేషన్లపై చిన్నచూపు చూపడం తగదు. ఆదాయమే పరమావధిగా కాక ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### శాశ్వత షెడ్లను నిర్మించాలి

హైదరాబాద్ మహానగరంలో బోయిన పల్లి కూరగాయల మార్కెట్ దేశంలోనే అత్యంతపెద్దదిగా ఉన్నది. ఈ మార్కెట్‌కు ఆనుకొని పక్కనే ఉన్న దాదాపు వందమంది వ్యాపారులు కొంత స్థలాల్లో తాత్కాలిక షెడ్లు నిర్మించుకొని చిల్లరగా కూరగాయల క్రయవిక్రయాలు నిర్వహిస్తుంటారు. ఇవన్నీ కూడా ఒక క్రమపద్ధతిలో నిర్వహించడం లేదు. ఒక దుకాణం ముందుకు మరొక దుకాణం వెనుకకు సరైన క్రమపద్ధతిలో లేకపోవడంవలన కొనుగోలుదారులకు అమ్మకందారులకుచాలాఇబ్బంది కలుగుతున్నది. ఇరుక్కురోడ్డు ఉండడం వల్ల అందరూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తాత్కాలిక షెడ్లస్థానంలో శాశ్వతప్రాతిపదికన సాంకేతిక పద్ధతిలో మార్కెట్ నిర్మించి అన్ని వసతులు కల్పించాలి.

-దండంరాజు రాంచందర్‌రావు, పాతబోయినపల్లి

### ఎందుకిన్ని పార్టీలు

రాజకీయ నాయకులకే కాదు ఇతర రంగాల నుంచి వచ్చిన వారికి కూడాఅధికార దాహం, పదవీవ్యామోహం అనేవి చాలా ఎక్కువగా ఉంటున్నాయి. వీటికోసం ఎవరుపడితే వారు సొంత పార్టీలు పెట్టుకుని రాజకీయాల్లోకి వస్తున్నారు. తమ చేతలతో మాటలతోపాలనచేస్తున్నవారిని డిస్టర్బ్ చేస్తున్నారు. ఇలా చేయడంవల్ల ప్రజల మద్దతులభించి అధికారంలోకి వచ్చేస్తామనుకోవడం కంటె మూర్ఖత్వం ఉండదు. వల్ల ప్రజల మద్దతు లభించి అధికారంలోకి వచ్చేస్తామనుకోవడంకంటె మూర్ఖత్వం ఉండదు.

-మిథునం, హైదరాబాద్

### విమాన సౌకర్యం కల్పించాలి

తెలుగు రాష్ట్రాలనుండి అమెరికాదేశంలో స్థిరపడ్డవారు, ఉన్నత విద్యకోసం వెళ్లే వారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోంది. నిత్యం అనేక మంది అమెరికాకు ప్రయాణం చేస్తూ ఉన్నారు. ప్రతి యేటా లక్షలాది మంది తెలుగు విద్యార్థులు ఉన్నత విద్య కోసం అమెరికా బాటపడుతున్నారు. హైదరాబాద్ నుండి అమెరికా దేశానికి నేరుగా విమానసౌకర్యం లేదు. హైదరాబాద్ నుండి ఖతార్, జర్మనీ, లండన్, దోహాల మీదుగా అమెరికా వెళ్లడానికి సుమారు ఇరవై ఆరుగంటల సమయం పడుతుంది. ప్రయాణం కన్నా ఆయా విమానాశ్రయంలలో ఆగే సమయం ఎక్కువగా ఉంది. లగేజీ మళ్లీ వేరే విమానంలోకి మార్చడం, ఎక్కడంఇబ్బందికరంగా మారుతుంది. అదే హైదరాబాద్ నుండి అమెరికాకి నేరుగా వెళ్లాలంటే సుమారు పదుమూడు గంటల సమయం పడుతుంది. కావున కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాజధాని అయిన హైదరాబాద్‌నుండి నేరుగా విమాన సౌకర్యాన్ని అమెరికాకు కల్పించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### సమర్థవంతమైన నాయకుని ఎన్నుకో..

ప్రస్తుతం సమాజంలో మంచి నాయకుల్ని ఎన్నుకోలేకపోతున్నాం. దానికి కారణం మనం అజ్ఞానంలో ఉండటమా మరేదైనా కారణాలు కావచ్చు. కొందరు నాయకులు ప్రజల మేలుని కోరకుండా పదవీవ్యామోహంలో పదవులు చేపట్టడం వల్ల అనుకున్నస్థాయిలో అభివృద్ధి సాధించలేకపోవడమే కాకుండా ప్రజల్లోకి వెళితే నాలుగు మాటలు అర్థవంతంగా, చైతన్యవంతంగా మాట్లాడలేకపోతున్నారు. కాబట్టి సమాజం మీద అవగాహన ఉండిసేవే లక్ష్యంగా ఉన్ననాయకున్ని ఎన్నుకోవడం ఉత్తమమైనది. తద్వారా సమాజం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుంది.

-కాల్వనిఖిత, సిద్దిపేట

### ఉగ్రవాదం అగ్రరాజ్యాల చలువ

ఇజ్రాయెల్‌పై హమాస్ తీవ్రవాద సంస్థ దాడి ఫలితంగా వందలాది పౌరులు ప్రాణాలుకోల్పోవడం, కొనసాగుతున్న ఇజ్రాయెల్ ప్రతిదాడిలో అంతేస్థాయిలో గాజా పౌరుల ప్రాణాలు పోవడం అత్యంతబాధాకరం. భీకరపోరు ఆయాదేశాల మధ్యనున్న జాతి వైరానికి దర్పణం కాదు. ఏడు దశాబ్దాల క్రితం ఇజ్రాయిల్ పుట్టుక మొదలు పాలస్తీనాతో సమరం మొదలైంది. పాలస్తీనాను దశలవారీగా ఆక్రమిస్తూ దాడి చేస్తూ ఇజ్రాయెల్ తన బలం నిలుపుకుంటుంది. ప్రపంచ దేశాలుఏదోఒక వైపు నుండికాకుండా పై నుండి చూస్తేనే అసలు సమస్య అర్థమవుతుంది.

- డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# కులగణనపై చిత్తశుద్ధిలేని కేంద్రం!

**బిసిలంతా ఏకమై చట్టసభలలోకి వెళ్లాల్సిన తరుణం వచ్చేసింది. ఇప్పుడు లెక్కలుతీస్తే ఓబిసి జనాభా 60శాతం దాటొచ్చు. దానికనుగుణంగా అన్నిరంగాల్లో ప్రాతినిధ్యం పెరగాలి. చారిత్రాత్మకమైన తప్పిదాలకు బహుజనులు అవకాశం ఇవ్వొద్దు. భవిష్యత్తుతరాలు నిందించకూడదు. ఓబిసిల దీర్ఘకాలిక ప్రయోజనాల సాధన కోసం సాధించేవరకు పోరాడాలి. దేశవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు అర్థాకలితో అలమటిస్తుంటే కార్పొరేట్ల కంపెనీలకు రోజుకు వెయ్యి కోట్ల ఆదాయం వస్తున్నట్టు ఇటీవల ప్రసారమాధ్యమాల్లో వచ్చింది. ఈ ఆర్థిక దోపిడీని అరికట్టడంతోపాటు దేశంలోని బిసిలకు న్యాయంజరిగేంతవరకు అందరితో కలిసి ఉద్యమించాలి.**

డా.యం. సురేష్ బాబు

ఇటీవల బీహార్ రాష్ట్ర ప్రభుత్వం కులాల సర్వే 2023 ఫలితాలను విడుదల చేసింది. ఇది ఇతర వెనుకబడిన తరగతులు, అత్యంత వెనుకబడిన తరగతులు కలిసి రాష్ట్ర మొత్తం జనాభాలో 63శాతం ఉన్నట్లు వెల్లడించింది. బీహార్‌లో నిర్వహించిన కులగణన మతాన్ని చీల్చేదిగా ఉందని ప్రధాని పరోక్షంగా వెల్లడించారు. అలాగే కులగణన అమలు చేయకుండా చేయాలని సుప్రీంకోర్టులో కేసులు దాఖలు చేశారు. అమ్మా పెట్టదు అడుక్కు తినమని చెప్పదు అన్నట్లుంది కేంద్రం పోకడ. మరోవైపు తెలంగాణలో అరవైశాతం ఉన్న బిసిలకు కేవలం 23 సీట్లు మాత్రమే ఇచ్చారు. దేశంలోని రాజస్థాన్‌లో కులగణన ప్రక్రియ ప్రారంభమైనది. అన్ని రాష్ట్రాలలో బిసి కులగణన జరగాల్సిందే. బిసి ఉద్యమకారులు, దళిత ప్రజాతంత్ర వాదులు, వామపక్షాలు, మేధావులు డిమాండ్ చేస్తున్నా కేంద్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరం. కులగణన అనేది జరిగితే ఎవరు ఎంత శాతం ఉన్నారని తెలుస్తుంది. కులగణన చేపట్టక కేవలం ఎనిమిది శాతం ఉన్న ఆర్థికంగా వెనుకబడిన వారికి పది శాతం రిజర్వేషన్లు కల్పించడం వలన వెనుకబడిన వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. జనాభాలో 57 శాతం ఉన్న వెనుకబడిన తరగతులకు కేవలం 27 శాతం రిజర్వేషన్స్ కల్పించారు. ఓబిసిలు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారు. చట్టసభల్లోనే కాదు గ్రామ, మండల స్థాయి ప్రాతినిధ్యం లేని కులాలు అరవైశాతం వెనుకబడిన తరగతులలో ఉన్నాయి. ఇప్పుడు వచ్చే సార్వత్రిక ఎన్నికలలోగా ఓబిసి వాటా భవిష్యత్తు ఏంటో తేల్చాలి. బిసి కులగణన చేపట్టకుంటే కేంద్రంలోని సర్కారుతో తాడోపేడో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని మేధావులు హెచ్చరిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం ఇదే నిర్లక్ష్యాన్ని కొనసాగిస్తే రానున్న ఎన్నికల్లో ఆ పార్టీకి ఓట్లు వేయబోమని స్పష్టం చేశారు. రిజర్వేషన్లను ఎత్తేసేలా కేంద్రం వైఖరి ఉంటున్నది. బిసి కుల గణనను చట్టం అనుమతిస్తుందని, కోర్టులు కూడా ఇదే విషయాన్ని చెప్తున్నాయి. బిసి జనాభా లెక్కలు లేకుండా దేశంలోని కార్పొరేషన్లు, ఫెడరేషన్లకు బడ్జెట్ కేటాయింపులు ఎలా చేస్తారు. కులాల లెక్కలు తేల్చితే విద్యావంతులు, ఉద్యోగులు, రాజకీయ నాయకులు ఎంతమంది ఉన్నారో తెలుతుంది. దేశ సామాజిక, ఆర్థిక ముఖచిత్రం కూడా తెలుస్తుంది. కులగణన జరిగితే రిజర్వేషన్లు పెంచాలని బిసిల నుంచి డిమాండ్ వస్తుందన్న ఉద్దేశంతోనే కేంద్రంలోని సర్కారు ఆ పని చేయడం లేదు. తెలంగాణ, బీహార్, మహారాష్ట్ర, ఒడిశా, జార్ఖండ్, తమిళనాడు ముఖ్యమంత్రులు కులాల లెక్కలు తీయాలని కోరారు. అసెంబ్లీల్లో తీర్మానాలు సైతం చేశారు. ప్రజలంతా వారి కులలెక్కలు తీయాలని కోరుతున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోకుండా బిసి వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నది. రూపాయి ఖర్చు లేకుండా కులగణన చేసే అవకాశం ఉన్నా ఎందుకు చేయడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి. బిసి జనాభా లెక్కలు బయటకొస్తేనే దోపిడీ చేసేవారికి అడ్డుకట్ట పడుతుంది. అందుకే లెక్కలు బయటకు రాకుండా ఆ వర్గాలను అణచివేసే ప్రయత్నం చేస్తున్నారు.



బిసిల పోరాటానికి జాతీయ స్థాయిలో అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలవాలి. దేశంలో ఓబిసిల్లో 983 కులాలకు ఐదేళ్లుగా ప్రభుత్వపరంగా ఎలాంటి ప్రయోజనాలు అందట్లేదు. వ్యవస్థలన్నీ పతనమైపోయాయి. నిరుద్యోగం 8.4శాతం పెరిగింది. ప్రభుత్వ రంగ సంస్థలు దివాలా తీసేలా చేస్తున్నారు. ఇన్సూరెన్స్, రైల్వే కమ్యూనికేషన్, చివరికి ఇస్రో, హెచ్‌ఎఎల్ ప్రైవేట్‌పరం చేస్తున్నారు. ఆయన ఏదో చేస్తున్నారన్న భ్రమ నుంచి ప్రజలు బయటపడాలి. బిసిల్లోని అన్ని కులాలు ఏకతాటిపైకి వచ్చి రాజకీయంగా బలపడాలి. దేశ జనాభాలో 57 శాతం బిసిలే ఉన్నప్పటికీ రాజకీయాల్లో మాత్రం రిజర్వేషన్లు ఇవ్వకపోవడం బాధాకరం. కులాల లెక్కలు తీయకపోతే కేంద్ర ప్రభుత్వం గద్దె దిగిపోవాల్సిందే. ఇప్పటివరకు వారి వాటాతోపాటు బిసిలకు వచ్చే వాటాను కూడా అనుభవిస్తున్నారు. కులం పేరుతో వివక్షకు గురైన వర్గాల వారికి సమ ప్రాతినిధ్యం దక్కించడం కోసమే రిజర్వేషన్ల వ్యవస్థ అని రాజ్యాంగంలోని ఆర్టికల్ 15(4), 16(4)లలో స్పష్టంగా పేర్కొనబడింది. ఆర్థిక ప్రాతిపదికన ఇవ్వాల్సినవి సంక్షేమ పథకాలు మాత్రమేనని, ఆర్థిక ప్రాతిపదికన రిజర్వేషన్లు ఈబిసి వర్గాలకు ఎక్కడ నుంచి వచ్చింది. రిజర్వేషన్‌కు ప్రాతిపదిక కులం (సామాజిక వెనుకబాటు) మాత్రమే. కేంద్రంలోని ప్రభుత్వం ఉన్నప్పటి నుంచి అంతా తారుమారు అవుతుంది. మండల్ కమిషన్ రిపోర్టు ప్రకారం ఓబిసిల జనాభా 54 శాతం, అగ్రకులాల జనాభా ఎంత అనేది తెలియకుండా వారికి పది శాతం రిజర్వేషన్లేనా? అసలు ఏ లెక్కల ప్రకారం పది శాతం కేటాయించారు అనే దానిపై చర్చ జరిగినట్లు లేదు. తీర్పు వెలువరించే ముందు ఓసిల జనాభాను సుప్రీం శాస్త్రీయ లెక్కలు లేకపోవడంతో పరిగణనలోకి తీసుకున్నట్లు లేదు. రిజర్వేషన్లు 50 శాతం దాటొచ్చు అన్న సుప్రీం తీర్పు వెనుకబడిన తరగతులు అనుకూలంగా మలచుకుని జనాభా దామాషా ప్రకారం ఓబిసిలకు 54శాతం రిజర్వేషన్ల కోసం పోరాడాలి. సమగ్రంగా, శాస్త్రీయంగా అన్ని కులాల లెక్కలు తీయాలి. వేరే అంశాలు పక్కన పెట్టి జనాభా దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి. మండల్ మహనీయుడే మనకు మార్గదర్శి. ఇదే అంశంపై దేశవ్యాప్త చర్చ జరగాలి. రిజర్వేషన్లు 50 శాతం దాటొచ్చు అన్న సుప్రీంతీర్పు ప్రకారం ఓబిసిలకు 54 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి. లేదా సమగ్రమైన శాస్త్రీయమైన కులగణన ద్వారా జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించాలి. బిసి బిల్లును పార్లమెంటులో అడ్డుకొని బిసిలకు దక్కకుండా అప్పట్లో కేంద్రంలో ఉన్న పార్టీయే చేసిందనే ఆరోపణలున్నాయి. బిసి కులగణనను చేయకుండా మొత్తం బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల చట్టసభలలోని ఎంపిలు, ఎమ్మెల్యేల సీట్లు అన్ని కేంద్రప్రభుత్వంలోని అగ్రవర్గాలు, అగ్రకులాలు అనుభవిస్తున్నారు. రాబోయే ఎన్నికల్లో బిసిలకు ఎక్కువ సీట్లు ఇచ్చే పార్టీలకు పట్టం కట్టాలి. బిసిలంతా ఏకమై చట్టసభలలోకి వెళ్లాల్సిన తరుణం వచ్చేసింది. ఇప్పుడు లెక్కలుతీస్తే ఓబిసి జనాభా 60శాతం దాటొచ్చు. దానికనుగుణంగా అన్నిరంగాల్లో ప్రాతినిధ్యం పెరగాలి. చారిత్రాత్మకమైన తప్పిదాలకు బహుజనులు అవకాశం ఇవ్వొద్దు. భవిష్యత్తు తరాలు నిందించకూడదు. ఓబిసిల దీర్ఘకాలిక ప్రయోజనాల సాధన కోసం సాధించేవరకు పోరాడాలి. దేశవ్యాప్తంగా పేదలు, మధ్యతరగతి ప్రజలు అర్థాకలితో అలమటిస్తుంటే కార్పొరేట్ల కంపెనీలకు రోజుకు వెయ్యి కోట్ల ఆదాయం వస్తున్నట్టు ఇటీవల ప్రసారమాధ్యమాల్లో వచ్చింది. ఈ ఆర్థిక దోపిడీని అరికట్టడం తోపాటు దేశంలోని బిసిలకు న్యాయంజరిగేంతవరకు అందరితో కలిసి ఉద్యమించాలి. ●

# మేనిఫెస్టోలోని హామీలు నెరవేరుస్తారా?



ఫిరోజ్‌ఖాన్
సీనియర్ జర్నలిస్టు

ఎలక్షన్ షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 30న ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం సర్వం సిద్ధం చేసింది. పార్టీలు సైతం విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాయి. ఈనెల 15న మేనిఫెస్టోను విడుదల చేస్తామని అధికార బిఆర్‌ఎస్ ప్రకటించింది. ఇంకా కసరత్తు జరుగుతున్నదని కాంగ్రెస్‌పార్టీ చెబుతున్నది. ప్రజల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నామని బిజెపి పేర్కొంటున్నది. దీంతో ప్రజలకు ఏం కావాలో ప్రధాన పార్టీలు ఇప్పటికీ తెలుసుకోలేకపోతున్నాయా అనే అనుమానం వ్యక్తమవుతున్నది. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో తీవ్ర జాప్యమున్నా ఎన్నికల కదనరంగంలో మాత్రం కాంగ్రెస్ ముందుగానే దూకిందని చెప్పాలి. గత మేలో వరంగల్‌లో రాహుల్ గాంధీతో సభ నిర్వహించి 'రైతు డిక్లరేషన్'ను 'హస్తం' పార్టీ ప్రకటించింది. అధికారంలోకి వస్తే రైతులకు ఏమేం చేస్తామో ఆ డిక్లరేషన్‌లో పేర్కొన్నది. ఆ తర్వాత ఎస్సీ, ఎస్టీ, యూత్ డిక్లరేషన్లను ప్రకటించింది. దీంతోపాటు మహిళా, బిసి, వివిధ డిక్లరేషన్లను ప్రకటించడానికి సిద్ధమవుతున్నది. మరోవైపు ఆరు గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు విస్తృతంగా ప్రజల్లోకి వెళ్లాయి. అయితే మేనిఫెస్టోను ఇప్పటికీ ఎందుకు ఫైనల్ చేయడం లేదనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. కమిటీ ఇంకెంత కాలం అభిప్రాయాలను సేకరిస్తుందోననే అనుమానం కాంగ్రెస్ కార్యకర్తల్లోనే నెలకొన్నది. ఈ కసరత్తును త్వరగా ముగించి మేనిఫెస్టోను ప్రకటించకపోతే వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లడం కష్టమవుతుందని పార్టీ కేడర్ అభిప్రాయపడుతున్నది. అందరి కంటే ముందే అభ్యర్థులను ప్రకటించి దూకుడు మీదున్న బిఆర్‌ఎస్ ఇప్పటికీ తన మేనిఫెస్టోను విడుదల చేయలేదు. అయితే అక్టోబరు 15న రిలీజ్ చేస్తామని ఇటీవల డేట్‌ను ఫిక్స్ చేసింది. పదేళ్లుగా అధి కారంలో ఉన్న బిఆర్‌ఎస్ ప్రజలకు ఏం కావాలో ఇంకా తెలుసు కోలేకపోయిందా అనే ప్రశ్న సామాన్యుల నుంచి వ్యక్తమవుతు న్నది. గత మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను బిఆర్‌ఎస్ పూర్తి స్థాయిలో నెరవేర్చలేకపోయింది. దీంతో ఇష్టానుసారంగా హామీలు ఇచ్చేస్తే బడ్జెట్ సెట్ చేయడం కష్టమేనని బిఆర్‌ఎస్‌కు అనుభవపూర్వకంగా తెలుసు. దీంతో అధికారంలో ఉన్నప్పుడే గృహలక్ష్మి, బిసి, మైనార్టీలకు చేయూత లాంటి స్కీమ్స్‌ను ముందుగానే ప్రవేశపెట్టి అమలును స్టార్ట్ చేసింది. అయితే తూతూ మంత్రంగా అమలు చేయడంతో వీటివల్ల ప్రజల్లో పార్టీ పట్ల పాజిటివిటీ రాలేదు. మరోవైపు కాంగ్రెస్ హామీల వర్షం కురిపిస్తుండడంతో తప్పనిసరిగా మేనిఫెస్టోలో పలు హామీలను చేర్చేందుకు బిఆర్‌ఎస్ రెడీ అయినట్లు తెలుస్తున్నది. ముఖ్యంగా మహాలక్ష్మి పేరుతో 'హస్తం' ఇచ్చిన గ్యారంటీలకు దీటుగా మహిళల కోసం కొత్త స్కీమ్‌ను ప్రవేశపెట్టాలని బిఆర్‌ఎస్ భావి స్తున్నది. మహిళల కోసం బిఆర్‌ఎస్ తెచ్చే స్కీమ్ ప్రతిపక్షాల మైండ్ బ్లాక్ చేస్తుందని మంత్రిఒకరు వ్యాఖ్యానించడం ఇందుకు నిదర్శనం. అయితే మేనిఫెస్టో రిలీజ్‌లో ఆలస్యం చేస్తుండడంతో అది పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లగలమా అనే అనుమానం క్షేత్రస్థాయి కార్యకర్తల నుంచి వ్యక్తమవుతున్నది. కర్ణాటక ఎలక్షన్స్ కంటే ముందు తెలంగాణలో బిఆర్‌ఎస్‌కు ప్రత్యామ్నాయం బిజెపినే. అయితే కన్నడ ఓటర్లు బిజెపిని తిరస్కరించడంతో తెలంగాణలో కాంగ్రెస్ గ్రాఫ్ పెరిగింది. మరోవైపు బండి సంజయ్‌ను స్టేట్ చీఫ్ పదవి నుంచి తొలగించడంతో బిజెపి పతనం మొదలైంది. అయితే మేనిఫెస్టో తయారీని ఆపార్టీ లైట్ తీసుకుంటున్నట్లు అర్థమవుతున్నది. తాము ఉచితాలకు వ్యతిరేకమని ఇప్పటికే పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకులు బహిరంగంగానే చెబుతారు. సంక్షేమమే తమ ధ్యేయమని చెబుతారు. దీంతో బిజెపి మేనిఫెస్టో పట్ల ప్రజల్లోనూ ఆసక్తి కనిపించడం లేదు. అందుకే మేనిఫెస్టో రూపకల్పనపై పార్టీ అంతశ్రద్ధ తీసుకుంటున్నట్లు కనిపించడం లేదు. షెడ్యూల్ రావడానికి ఐదు రోజుల ముందు మాజీ ఎంపి వివేక వెంకటస్వామి నేతృత్వంలో మేనిఫెస్టో కమిటీని ఆ పార్టీ ఏర్పాటు చేసింది. అయితే ఆ కమిటీ కూడా మేనిఫెస్టోపై పూర్తిస్థాయిలో కసరత్తు చేస్తున్నట్లు కనిపించడం లేదు. ఇప్పటికీ అభిప్రాయాల సేకరణలోనే ఆ కమిటీ ఉన్నది. మరోవైపు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న సమయంలో ఉచితవిద్య, ఉచిత వైద్యం, అందచేస్తామని ప్రకటించారు. ఇది నోటిమాటగానే తప్పా దీన్ని ఎలా అమలు చేస్తారో క్లారిటీ ఇవ్వలేదు. అయితే దశాబ్దాలుగా ప్రజలను పాలించిన, పాలిస్తున్న పార్టీలు ప్రజలకు ఏం కావాలో ఇప్పటికీ తెలుసుకోకపోవడం విడ్డూరంగానే ఉందని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ●

# ఇజ్రాయెల్‌పై హామాస్ దాడులు ఆగేదెప్పుడు?

డాక్టర్ కె.ఆసయ్య

ఇజ్రాయెల్‌పై పాలస్తీనా టెర్రరిస్టు గ్రూపు హమాస్ జరిపిన మిస్సైళ్ల దాడులు హఠాత్తుగా చేయడం వలన దాదాపు 300 మంది మరణించగా 1750 మందికిపైగా గాయపడడం ప్రపంచ దేశాలను విస్మయానికి గురి చేసింది. శనివారం ఉదయం హమాస్ మిస్సైళ్లను ఇజ్రాయెల్ ప్రజల నివాసాల మీద వేయడంతో వెంటనే ఇజ్రాయెలీ సైన్యం తిరిగి దాడులు చేయడంతో పాలస్తీనీయులు చనిపోవడంతో 1600 మంది గాయపడడం జరిగింది. ఇజ్రాయెల్ ప్రధాని నెతానాహ్యూ దేశంలో అత్యయిక పరిస్థితిని ప్రకటించారు. దానితో పాలక ఆర్మీ త్రివిధ దళాలు అప్రమత్తమై యుద్ధసన్నద్ధులు అయ్యాయి. హమాస్ పాలస్తీనీయులకు సౌది అరేబియా, ఇరాన్‌లు మద్దతు ప్రకటించాయి. వీటికి తోడు పాలస్తీనీయులకు రష్యా దాని మిత్ర దేశాలు కూడా మద్దతు ప్రకటించాయి. ఇజ్రాయెలు అత్యయిక పరిస్థితికి, ఇజ్రాయెలు దాడులకు అమెరికా అన్ని విధాలుగా మద్దతును తెలిపింది. యుద్ధానికి కావలసిన యుద్ధ సామాగ్రి మోరల్ సపోర్టు చేయడానికి నిర్ణయించింది. పాలస్తీనా ప్రాంతంలోని గాజా ప్రాంతంలో బంకర్లలో నివసిస్తూ హఠాత్తుగా ఇజ్రాయెలీయుల మీద దాడులు చేయడానికి సిద్ధంగా ఉండి సరైన సమయం కోసం ఎదురు చూస్తున్నారు. ఇటీవల కాలంలో ఇజ్రాయెల్ రాజకీయ అధికారం బలహీనమవ్వడం అంటే నెతానాహ్యూకు, తమ పార్టీకి పూర్తి మెజార్టీ ఎన్నికలలో లభించకపోవడంతో నెతానాహ్యూ మూడు నెలల్లో ఎన్నికలు మూడు సార్లు జరగడంతో నెతానాహ్యూకు పూర్తి మెజార్టీ లభించకపోవడంతో ఆ ప్రభావం ఇంటెలిజెన్సు, సర్వయిలెన్సు, సిస్టమ్స్, రక్షణ, త్రివిధ దళాలు పట్టుపై లూస్‌నెస్ ఏర్పడి అప్రమత్తత రక్షణ వర్గాలలో కరవైంది. ఇజ్రాయెలు ఆక్రమిత పాలస్తీనా ప్రాంతమైన గాజా ప్రాంతంలో దాగిన హమాస్ ఉగ్రవాదులు అదనంగా ఎంచుకొని ఇజ్రాయెలీయులపై దండయాత్రకు పాల్పడి విచ్చలవిడిగా మిస్సైళ్లను ఉపయోగించి పౌరులపై వదిలింది. దీనికి స్పందించిన ఇజ్రాయెల/ రక్షణ దళాలు దాడులు చేశాయి. విజయవంతంగా హమాస్ దాడులను తిప్పికొట్టినాయి. ఈ ఇజ్రాయెలు మధ్య ఆసియా దేశాలతో కలిసి పనిచేయడానికి ఇటీవల సంయుక్తంగా పనిచేయడానికి నిర్ణయించాయి. అరబ్బులు, యూదులు, ముస్లింలు మధ్య నుంచి ఆలోచనలు చోటు చేసుకొన్నా వాటిని అమలు చేయడం ద్వారా మధ్య ఆసియా దేశాలలో అభివృద్ధి సాధ్యమవుతుందని ఎంచుకొనే లోపల హమాస్ దాడులవల్ల అన్ని ఆశల మీద నీళ్లు చల్లినట్లయింది. తిరిగి పాత వైరుధ్యాలకు జీవం పోసుకున్నట్లయింది. 1948 మే 16న ఇజ్రాయెల్ బెల్‌పోర్టు ప్రకటనతో అవతరించాక అరబ్బు దేశాలు ఈజిప్టు, సిరియా, లెబనాన్, తదితర దేశాలు దాడులు చేశాయి. పలుసార్లు ఇజ్రాయెల్ యూదులను మట్టుపెట్టాలని ఎంచి ఎన్నోసార్లు దాడులు చేశాయి. అయినా ఇజ్రాయెలుకు అగ్రరాజ్యం పెద్ద దేశాలు సహకారంతో అరబ్బు దేశాలను ఇజ్రాయెలు నియంత్రించగలిగింది. 1973, 1977 లలో అరబ్బులను కలిసి కట్టుగా



యుద్ధం చేయగా ఇజ్రాయె యూదులదే పైచేయి అయింది. ఇజ్రాయెల్‌ను సుయాజ్ కాలువ, గాజాట్రిప్ ప్రాంతంలో సముద్ర వాణిజ్యాన్ని నియంత్రించుటకు అమెరికా, ఫ్రాన్సు, బ్రిటన్, జర్మనీల మద్దతు విజేతగా నిలబడటయే కాక ఇజ్రాయెలు గెరిల్లా టాక్టిక్ యుద్ధం దాడులకు జయించి అగ్రరాజ్యం అమెరికాకు మద్దతుతో నిలదొక్కుకున్నదనుట సత్యదూరం కాదు. ఇజ్రాయెల్ యూదులు తెలివి మంతులు. రెండవ ప్రపంచ యుద్ధం తరువాత పెద్ద దేశాలకు యూదులకు విరుద్ధంగా పనిచేయగా మొత్తం యూదులు ఐరోపా, అమెరికా తదితర దేశాలకు తరలిన యూదులు ఇజ్రాయెల్‌కు మద్దతు తెలుపుతూ సహాయపడ్డారు. ముఖ్యంగా అమెరికా చేరిన యూదులు షిప్పింగ్, రవాణా, ఎయిర్ స్పేస్ రంగంలోను, ఆయుధాల ఉత్పత్తి రంగంలో వెలుగొంది మొత్తం అమెరికా బ్యాంకు లను బలపరిచి ధనిక దేశం చేశారు. అంతేగాక అమెరికా బ్యాంకుల నుంచి యూదులు తమ డిపాజట్లు తీసుకుంటే ఆ బ్యాంకులు గుల్లపోయి దివాలా తీస్తాయి. అందుకే అన్ని రంగాల్లో యూదులు వ్యాపారాలను ప్రోత్సహించి తద్వారా అమెరికన్లు ఇజ్రాయెలును మద్దతునిచ్చేట్లు చేసుకొన్నారు. మరో విధంగా చూసినా యూదులకు ప్రపంచంలో ఏకైక దేశం ఇజ్రాయిల్. దీనికి అన్ని రకాలుగా సపోర్టు పలుకుతున్నారు. యూదులు నార్డిక్ జాతికి చెందిన ఆర్యులు తెలివిమంతులని పేరు పొందారు. ప్రపంచంలో నోబెల్ బహుమతులను సాధించుకున్న శాస్త్రవేత్తలలో యూదులే అధికంగా ఉండటం గమనార్హం. ఇజ్రాయెలు ఆరోగ్యం, వైద్యరంగం వ్యవసాయంలలో ప్రసిద్ధి చెందింది. నూతన ఆర్థిక వంగడాలు విత్తనాలు కనిపెట్టడం, స్ప్రింకర్‌ఇరిగేషన్ అభివృద్ధి తయారుచేసిన శాస్త్రవేత్తలున్నారు. మానవ బాంబునూ కనిపెట్టింది కూడాయూదులే. ఎ.కె 47 గన్‌లను ఫైటర్ హెలికాప్టర్లను ప్రపంచానికి అందించిన వారు కూడా ఆయా దేశాలలో నివసించిన యూదు శాస్త్రవేత్తలే కారణం అయ్యారు. దానితో ఇజ్రాయెల్‌పై చుట్టుపక్కదేశాలు అసూయా, ద్వేషం, కార్పణ్యంతో తరచు ఇజ్రాయెలీ యూదులపై యుద్ధం చేయడం, వారిని నష్టపరచడం సహజంగా జరుగుతూనే ఉండేది. ఇప్పుడు మరి రెండు దశాబ్దాలుగా శాంతియుతంగా ఉన్న దేశపు చుట్టుపక్కల అరబ్బుదేశాలు కక్షకట్టి యూదులపై దండెత్తి యుద్ధంచేసి నష్టపరుస్తున్నాయి. అంతేగాక హమాస్ అనే ఉగ్రవాద సంస్థ పాలస్తీనీయులది. యూదులను నాశనం చేసి యూదులకు ఇజ్రాయెలీ లేకుండా చేయడానికి హమాస్ 1996లో ఏర్పడింది. ఆనాటి నుండి హమాస్ అరబ్బుల మద్దతు ఉగ్రవాద వ్యవస్థగా పనిచేస్తుంది. ఇజ్రాయెలీయులు దేశాన్ని ఐక్యరాజ్యసమితి టెర్రరిటస్టు దేశంగా ప్రకటించింది. ఆ తరువాత ఇజ్రాయెలు దేశంలో ఎన్నో ఉగ్రవాదాలుకు మద్దతునిస్తూ వస్తుంది. ఇజ్రాయెలు దేశం మానవ బాంబు తయారు విధానాన్ని రహస్య వ్యవస్థ ద్వారా అందించడమేకాక ఆయా మిలిటరీ గ్రూపులకు శిక్షణ, తర్ఫీదునివ్వడం ద్వారా లాభాలు పొందుతుంది. యూదు దేశం వారు ఎప్పుడు అర్బు దేశాలతో ఘర్షణ, దాడులు, యుద్ధాలకు తరచు తోడ్పడుతుంది. ఇప్పుడు అవే ఉగ్రవాదులు హమాస్ ఇజ్రాయెల్‌పై దాడి చేసి సామాన్య ప్రజలకు ఎన్నో ఇబ్బందులు సృష్టించుతున్నారు. ఇజ్రాయెలు దేశంలో యుద్ధం వచ్చినప్పుడు బంకర్లలో తలదాచుకొంటారు. ఇజ్రాయెలు హమాస్ దాడుల వలన దేశంలో అత్యయిక పరిస్థితి విధించి ఎదురు దాడులతో గాజాలో ఉన్న హమాస్ ఉగ్రవాదులను మట్టుపెట్టింది. ఇరాన్, సౌదీ అరేబియాకు అమెరికా ఇచ్చిన డబ్బుతోనే తిరిగి యూదుల మీద దాడులు చేసి మట్టుపెట్టడానికి ప్రయత్నించి వారే మట్టి కలిసిపోవడం జరిగింది. ఇందుకు ఇజ్రాయెల్‌కు అమెరికా ఆర్థిక, ఆయుధ సహాయం సాంకేతిక పరిజ్ఞానమే కారణం. ●



గురువారం ఉత్తరాఖండ్‌లోని పితోర్‌ఘర్‌లో గిరిజన ప్రాంతాలను సందర్శించి డ్రమ్స్ వాయిస్తున్న ప్రధాని నరేంద్రమోదీ

# బాట్లా హౌస్ కేసు.. ఉగ్రవాది ఆరిజ్‌ఖాన్‌కు మరణశిక్ష తగ్గింపు

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన 2008 బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్ కేసులో ఢిల్లీ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల నాటి ఈ కేసులో ఉరిశిక్ష పడిన దోషి, ఇండియన్ ముజాహిదీన్ ఉగ్రవాది ఆరిజ్‌ఖాన్ మరణశిక్షను ధృవీకరించేందుకు ఉన్నత న్యాయస్థానం నిరాకరించింది. అతడి శిక్షను జీవిత ఖైదుగా మారుస్తున్నట్లు వెల్లడించింది. ఢిల్లీ పోలీసు ఇన్‌స్పెక్టర్ మోహన్‌చంద్ హత్య, ఇతర అభియోగాలపై రెండేళ్ల క్రితం ఢిల్లీలోని ట్రయల్ కోర్టు ఆరిజ్‌ఖాన్‌ను దోషిగా తేల్చి మరణశిక్ష విధించిన విషయం తెలిసిందే. 2008 సెప్టెంబరు 13న ఢిల్లీలోని అయిదు ప్రదేశాల్లో బాంబు పేలుళ్లు జరిగాయి. ఆ ఘటనలో 39 మంది మృతిచెందగా మరో 150 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటన జరిగిన ఆరు రోజులకు ఢిల్లీ స్పెషల్ పోలీసులు కేసు దర్యాప్తులో భాగంగా ఓ ఆపరేషన్ చేపట్టారు. ఇండియన్ ముజాహిదీన్ సంస్థకు చెందిన ఉగ్రవాదులు ఉన్నారనే సమాచారంతో జామియా నగర్‌లోని బాట్లా హౌస్ ప్రాంతంలోని ఓ భవనానికి వెళ్లారు. పోలీసులను చూసి వెంటనే ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇందులో ఇన్‌స్పెక్టర్ మోహన్‌చంద్ శర్మ అమరుడయ్యారు. పోలీసులు కాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు మృతి చెందారు. సంఘటనా స్థలం నుంచి ఆరిజ్‌ఖాన్, షాజాద్ అహ్మద్ పరారయ్యారు. ఇందులో షాజాద్‌ను 2010లో పోలీసులు అరెస్టు చేశారు. 2013 జులైలో అతనికి న్యాయస్థానం జీవిత ఖైదు విధించింది. పరారీలోని ఆరిజ్‌ఖాన్‌ను పదేళ్ల తర్వాత 2018లో నేపాల్‌లో అరెస్టు చేసి కోర్టు ముందు హాజరుపర్చారు. ఆ తర్వాత ఈ కేసుపై విచారణ జరిపిన ఢిల్లీ ట్రయల్ కోర్టు ఆరిజ్‌ఖాన్‌ను దోషిగా తేల్చింది. ఇది అరుదైన కేసుల్లో ఒకటిగా పేర్కొన్న న్యాయస్థానం అతడికి మరణశిక్ష ఖరారు చేసింది. దీంతోపాటు రూ.11లక్షల జరిమానా కూడా విధించింది. ఇందులో రూ.10 లక్షలను మోహన్‌చంద్ శర్మ కుటుంబానికి ఇవ్వాలని ఆదేశించింది. అయితే ట్రయల్ కోర్టు ఏ దోషికైనా ఉరిశిక్ష విధిస్తే ఆ తీర్పును హైకోర్టు పరిశీలించి శిక్షను ధృవీకరించాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే ఆరిజ్‌ఖాన్ శిక్షను ధృవీకరించేందుకు హైకోర్టుకు రిఫరెన్స్ రాగా అతడి శిక్షను జీవితఖైదుకు తగ్గిస్తూ నేడు తీర్పు వెలువరించింది. అప్పట్లో బాట్లా హౌస్ ఎన్‌కౌంటర్‌పై రాజకీయ దుమారం రేగింది. ఇది నకిలీ ఎన్‌కౌండర్ అని హక్కుల సంఘాలు, కొన్ని రాజకీయ పార్టీలు విమర్శించాయి. అమాయకులైన యువకులను పోలీసులు హత్య చేశారని ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈ ఎన్‌కౌంటర్‌పై విచారణ సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో పోలీసులకు క్లీన్‌చిట్ లభించింది.

# గంగాజలంపై జిఎస్టీ: విమర్శలతో వెనక్కితగ్గిన ప్రభుత్వం


**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** పవిత్ర గంగాజలంపై 18 శాతం జిఎస్టీ విధించడం పట్ల నరేంద్ర మోడీ సర్కార్ లక్ష్యంగా విపక్షాలు విరుచుకుపడటంతో కేంద్ర ప్రభుత్వం వెనక్కి తగ్గింది. దేశవ్యాప్తంగా ప్రజలు గంగా నదిలో స్నానం చేసి పూజాదికాలు నిర్వహించే క్రమంలో కేంద్ర ప్రభుత్వ నిర్ణయం తీవ్ర విమర్శలకు



తావిచ్చింది. గంగాజలంపై జిఎస్టీని మినహాయించామని ఆర్థిక మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రత్యక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు వివరణ ఇచ్చింది. ప్రధాని మోడీ సారథ్యంలోని కాషాయ సర్కార్ పవిత్ర గంగాజలంపై 18 శాతం జిఎస్టీ విధించడం దారుణమని కాంగ్రెస్ చీఫ్ మల్లిఖార్జున్ ఖర్గే మండిపడ్డారు. ప్రతి భారతీయుడి పుట్టుక నుంచి మరణం వరకూ మోక్ష సాధనంగా గంగామాతను భావిస్తారని ఖర్గే ట్వీట్ చేశారు. మోడీజీ మీరు ఈ రోజు ఉత్తరాఖండ్‌లో ఉండగా, మీ ప్రభుత్వం పవిత్ర గంగాజలంపైనే 18 శాతం జిఎస్టీ విధించింది. గంగాజలాన్ని ఇంటికి తీసుకువెళ్లేందుకు ఆర్డర్ ఇచ్చిన వారిపై పన్ను భారం అధికంగా ఉంటుందని, ఇది మీ ప్రభుత్వ నిర్వాకమని ఖర్గే ఆరోపించారు. గంగాజలంపై 18 శాతం జిఎస్టీ విధించడాన్ని చత్తీస్‌గఢ్ సిఎం, కాంగ్రెస్ నేత భూపేష్ బఘేల్ తప్పుపట్టారు. ఇది నకిలీ రామభక్తి అంటూ విమర్శలు గుప్పించారు. గంగాజలంపై పన్ను భారం రాజకీయ మలుపు తీసుకోవడంతో కేంద్రం దిద్దుబాటు చర్యలుచేపట్టింది. గంగాజలానికి పన్ను మినహాయింపు ఉంటుందని సిబిఐసి ట్విటర్ వేదికగా వివరణ ఇచ్చింది.

# రష్యా బయటకు పుతిన్.. ఈ యేడాదిలో తొలిసారి!

**మాస్కో,అక్టోబరు12 :** రష్యా అధ్యక్షుడు పుతిన్ ఈ ఏడాదిలో తొలిసారి స్వదేశం దాటి బయటకు వచ్చారు. కామన్‌వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ శిఖరాగ్ర సదస్సు (సిఐఎస్)లో పాల్గొనేం దుకు గానూ ఆయన కిర్గిస్థాన్ చేరుకున్నారు. ఉక్రెయిన్‌లో యుద్ధ నేరాలకుగానూ పుతిన్‌పై అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు(ఐసిసి) అరెస్టు వారెంట్ జారీ చేసిన తర్వాత ఆయన



చేపట్టిన తొలి విదేశీ పర్యటన ఇదే కావడం గమనార్హం! 2022 ఫిబ్రవరిలో ఉక్రెయిన్‌పై రష్యా సైనిక చర్య ప్రారంభించినప్పటి నుంచి పుతిన్.. అరుదుగా ఇతర దేశాల్లో పర్యటిస్తున్నారు. మాజీ సోవియట్ దేశాలు, ఇరాన్ మినహా మరే దేశానికి వెళ్లలేదు. రష్యాతోపాటు రష్యా ఆక్రమిత ఉక్రెయిన్ ప్రాంతాలకు వెలుపల పుతిన్ పర్యటించడం ఈ ఏడాది ఇదే తొలిసారి. 2023 ప్రారంభంలో పుతిన్ ఉక్రెయిన్‌లోని దొనెట్స్క్, లుహాన్స్క్, ఖేర్సన్, అలాగే క్రిమియాను సందర్శించారు. ఈ ఏడాది మార్చిలోని పుతిన్‌పై ఐసీసీ అరెస్టు వారెంట్ జారీ చేసింది. అంటే సభ్యత్వం ఉన్న దేశాల్లో ఆయన కనిపిస్తే అరెస్టు చేయాల్సి ఉంటుంది. దీంతో ఆగస్టులో దక్షిణాఫ్రికాలో జరిగిన బ్రిక్స్ సదస్సుకు పుతిన్ హాజరుకాలేదు. ఐసీసీ నిబంధనలను భారత్ అమలు చేయాల్సి అవసరం లేనప్పటికీ. ఢిల్లీలో జరిగిన జీ20 సమావేశానికి రాలేదు. అయితే, ఈ నెలాఖరున చైనాలో పర్య టించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కిమ్ రష్యా పర్యటన సందర్భంగా ఉత్తర కొరియా ఆహ్వానాన్ని అంగీకరించినప్పటికీ.. అది ఎప్పుడనేది స్పష్టత లేదు. పుతిన్ గురువారం కిర్గిజ్ అధ్యక్షుడు సదిర్ జాపరోవ్‌తో సమావేశం కానుననఆరు. శుక్రవారం 'కామన్ వెల్త్ ఆఫ్ ఇండిపెండెంట్ స్టేట్స్ సమ్మిట్‌లో పాల్గొంటారు. అజర్ బైజాన్, బెలారస్, కజకిస్తాన్, తజికిస్థాన్, తుర్క్‌మెనిస్థాన్, ఉజ్బెకిసాథన్ దేశాధినేతలు కూడా హాజరు కానున్నారు. ఇవన్నీ మాజీ సోవియట్ యూనియన్ దేశాలే. మాస్కోతో సంబంధాలు దిగజారిన నేపథ్యంలో.. అర్మేనియా ప్రధాన మంత్రి నికోల్ పాషిన్యాన్ సదస్సుకు గైర్హాజరు కానున్నారు.

# గ్రౌండ్ ఆపరేషన్‌కు సిద్ధమవుతున్న ఇజ్రాయెల్ దళాలు

## గాజా సరిహద్దులో ప్రకంపనలు

**జెరుసలెం,గాజా,అక్టోబరు 12 :** హమాస్ మిలిటెంట్లు సృష్టించిన మారణకాండకు ప్రతిగా ఇజ్రాయెల్ సైన్యం గాజాపై విరుచుకుపడుతోంది. ఇప్పటి వరకు కేవలం వైమానిక దాడులు మాత్రమే జరిపిన ఇజ్రాయెల్ దళాలు.. ఇకపై గాజాలో అడుగు పెట్టడానకి (గ్రౌండ్ ఆపరేషన్) సిద్ధమవుతున్నాయి. అయితే, దీనిపై రాజకీయ నాయకత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోనట్లు సమాచారం. మరోవైపు తమ దళాలు గాజాలో క్షేత్రస్థాయి యుద్ధానికి సిద్ధంగా ఉన్నాయని దీనిపై నేతల నుంచి నిర్ణయం వెలువడిన వెంటనే రంగంలోకి దిగుతాయని ఇజ్రాయెల్ ఆర్మీ అధికారిక ప్రతినిధి రిజర్డ్ హెచ్ గురువారం మీడియా సమావేశం వెల్లడించారు.హమాస్ గ్రూప్ ఉనికి భూమిపై లేకుండా చేస్తామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యాహు ఇప్పటికే ప్రకటించారు. ఈ క్రమంలో ఇప్పటికే ఇజ్రాయెల్ సైన్యం 3,60,000 రిజర్వు ఆర్మీని రంగంలోకి దింపింది. మరోవైపు హమాస్ మిలిటెంట్ల చేతిలో ఇజ్రాయెల్ వాసులు బందీలుగా ఉండటంతో గ్రౌండ్ ఆపరేషన్ విషంలో ఇజ్రాయెల్‌సైన్యం ఆచితూచి వ్యవహరిస్తోంది. గాజాలో జనసాంద్రత అధిక. దీంతో ఇజ్రాయెల్ సైన్యానికి ఇక్కడి వీధుల్లో మిలిటెంట్ల వేట కత్తిమీద సాములాంటిది. కానీ, అర్బన్ వార్ఫేర్‌లో ఇజ్రాయెల్ సైన్యానికి అద్భుతమైన అనుభవం



ఉంది. ఇందుకోసం వేల సంఖ్యలో ఇజ్రాయెల్ దళాలు గాజా నగరంలోకి ప్రవేశించి హమాస్ మిలిటెంట్లను ఏరివేస్తాయని అంచనా గాజాలోకి హమాస్‌కు ఆయుధాలు అందకుండా భూ, జల వాయుమార్గాలను ఇజ్రాయెల్ మూసివేసింది. ఇప్పటికే గాజాకు నీరు, విద్యుత్ సరఫరా నిలిపివేసింది.హమాస్ విలిటెంట్లు ఉపయోగిస్తున్న కమ్యూనికేషన్ వ్యవస్థను ధ్వంసం చేసింది. గ్రౌండ్ ఆపరేషన్ మొదలైన తర్వాత ఇజ్రాయెల్ దళాలు గాజాలోని ప్రతి ఇంటికి హమాస్ మిలిటెంట్లు వెతికి మరీ మట్టుబెడతాయి. అయితే , గాజాలోని సొరంగాల నెట్‌వర్క్‌లో నక్కిన వారిని బయలకు తీసకొచ్చి అంతం చేయడం ఇజ్రాయెల్ ముందున్న అతి పెద్ద సవాల్ మరోవైపు ఇజ్రాయెల్‌తోపాటు ఇతర దేశలలకు చెందిన పౌరులు హమాస్ వద్ద బందీలుగా ఉండటంతో వారి ప్రాణాలకు హాని కలగకుండా.. మిటిలెంట్లను మట్టుబెట్టాల్సిరావడం ఇజ్రాయెల్ దళాలుకు ఆపరేసన్ సంక్లిష్టంగా మార్చేశాయి.

### పాలస్తీనా కోసం సౌదీ-ఇరాన్ నేతల ఫోన్

హమాస్ ఉగ్ర కేంద్రమైన గాజాపై ఇజ్రాయెల్ భీకర దాడులు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ యుద్ధ పరిస్థితులపై ఇరాన్ అధ్యక్షుడు ఇబ్రహిం రైసీ, సౌదీ యువరాజు మహ్మద్ బిన్ సల్మాన్ ఫోన్‌లో మాట్లాడుకున్నారు. ఇరాన్, సౌదీ మధ్య కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతున్న శత్రుత్వానికి ముగింపు పలికేలా ఇటీవల ఈ రెండు దేశాలు చారిత్రక ఒప్పందం చేసుకున్న తర్వాత వీరిద్దరూ మాట్లాడుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. వీరిద్దరూ ఫోన్లో మాట్లాడుకున్నారు. పాలస్తీనాలో యుద్ధ నేరాలకు ముగింపు పలకాల్సిన అవసరంపై రైసీ, సల్మాన్ చర్చించినట్లు ఇరాన్ ఒక కథనంలో వెల్లడించింది. ఈ యుద్ధాన్ని నిలిపివేసేందుకు సౌదీ రాజ్యం శాయశక్తులా ప్రయత్నిస్తోంది. అన్ని అంతర్జాతీయ, ప్రాంతీయ భాగస్వాములతో చర్చలు జరుపుతోంది. పౌరులను లక్ష్యంగా చేసుకోవడం, అమాయక ప్రజల ప్రాణాలు పోవడాన్ని సౌదీ ఎప్పుడూ వ్యతిరేకిస్తుంది. పాలస్తీనా ప్రజలకు చట్టబద్ధమైన హక్కులను పునరుద్ధరించడం, ఆ ప్రాంతంలో శాంతి స్థాపక చర్యలకు సౌదీ మద్దతిస్తుంది అని యువరాజు ఇరాన్ అధినేతకు హామీ ఇచ్చినట్లు సౌదీ కథనం వెల్లడించింది.



ఇరాన్, సౌదీ అరేబియా మధ్య కొన్ని దశాబ్దాలుగా నెలకొన్న ఘర్షణలకు ముగింపు పలికేలా ఈ యేడాది మార్చిలో కీలక పరిణామం జరిగింది. చైనా మధ్యవర్తిత్వంతో ఇరు దేశాల మధ్య దౌత్య ఒప్పందం కుదిరింది. పరస్పరం దౌత్య కార్యాలయాలను తెరిచేందుకు రెండు దేశాలు అంగీకారానికి వచ్చా యి. ఈ ఒప్పందం తర్వాత ఇరు దేశాధినేతలు నేరుగా మాట్లాడుతున్నారు. ఇక ఇజ్రాయెల్-హమాస్ యుద్ధం వేళ పాలస్తీనాకు ఇరాన్ మద్దతు ప్రకటించిన విషయం విదితమే. హమాస్ దాడుల వెనుక ఇరాన్ హస్తం ఉన్నట్లు అంతకు ముందు వార్తలు కాగా, వాటిని టెహ్రాన్ ఖండించింది.



### మోగిన రాకెట్ సైరన్

### ఇజ్రాయెల్‌లో ప్రాణభయంతో పరుగులు తీసిన బ్రిటన్ మంత్రి!

హమాస్-ఇజ్రాయెల్ మధ్య మొదలైన భీకర పోరు విదేశీయులకు ప్రాణాంతకంగా మారింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రతి క్షణం వారు భయంభయంగా జీవిస్తున్నారు. యుద్ధం వేళ ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లిన బ్రిటన్ విదేశాంగ మంత్రి జేమ్స్ క్లెవర్లీకి ఓ చేదు అనుభవం ఎదురైంది. ఒక దశలో ఆయన ప్రాణభయంతో పరుగులు తీయాల్సిన పరిస్థితి తలెత్తింది. అసలేం జరిగిందంటే..హమాస్ దాడుల్లో గాయపడిన వారిని కలిసేందుకు బ్రిటన్ మంత్రి జేమ్స్ క్లెవర్లీ ఇజ్రాయెల్‌లో పర్యటిస్తున్నారు. దీనిలో భాగంగా అక్కడి నేతలతో భేటీ అయ్యారు. దక్షిణ ఇజ్రాయెల్‌లోని ఓఫాకిమ్‌లో ఆయన పర్యటిస్తుండగా, రాకెట్ దాడి జరగనుందని హెచ్చరిస్తూ సైరన్ మోగింది. ఇంతలోనే గాజా నుంచి ఇజ్రాయెల్ వైపుగా ఓ రాకెట్ దూసుకొచ్చిన ఈ పరిస్థితుల్లో జేమ్స్ ప్రాణ భయంతో ఒక్కసారిగా పరుగులు తీశారు. దీనికి సంబంధించిన విడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ ఘటనపై ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ వివరణ ఇచ్చింది. హమాస్ నుంచి రాకెట్ దూసుకు రావడంతో ఆయన పరుగులు తీశారని పేర్కొంది. యుద్ధ భూమిలో తన అనుభవాన్ని జేమ్స్ ఎక్స్ వేదికగా పంచుకొన్నారు. 'ఇజ్రాయెల్‌లో లక్షలాది మంది నిత్యం ఎదుర్కొంటున్న సమస్యను నేను ప్రత్యక్షంగా అనుభవించాను. అందుకే ఇజ్రాయెల్‌కు పూర్తి అండగా ఉన్నాము' అని పేర్కొన్నారు. ఇదిలా ఉండగా, హమాస్ దాడులు ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకు 1200 మందికిపైగా ఇజ్రాయెలీ పౌరులు ప్రాణాలు కోల్పోయినట్లు ఆ దేశ సైన్యం వెల్లడించింది. ప్రతిదాడిలో గాజాలో 900లకుపైగా మరణించినట్లు చెబుతోంది.

### ప్రపంచమంతా మా చట్టమే తెస్తాం హమాస్ కమాండర్ ప్రకటన

ఓ వైపు గాజాపై ఇజ్రాయెల్ సైన్యం దాడులు తీవ్రతరం చేస్తుండగా, హమాస్ మరింత రెచ్చగొట్టే చర్యలకు పాల్పడుతోంది. హమాస్ కమాండర్ తమ సభ్యులకు ఇచ్చిన ఓ సందేశం ఈ యుద్ధాన్ని మరింత రక్తసిక్తం చేసేలా కనిపిస్తోంది. ఇజ్రాయెల్ తమ తొలి టార్గెట్ మాత్రమేనని, యావత్ ప్రపంచంపై తమ ప్రభావాన్ని విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని అతడు ప్రకటించాడు. హమాస్ కమాండర్ మహ్మద్ అల్ జహర్ మాట్లాడిన విడియో ఒకటి ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. అందులో జహర్‌తో పాటు పలువురు హమాస్ సీనియర్ అధికారులు కల్పించారు. నిమిషానికి పైగా నిడివి ఉన్న ఆ విడియోలో జహర్ మాట్లాడుతూ, 'ఇజ్రాయెల్ కేవలం ప్రారంభ టార్గెట్ మాత్రమే. యావత్ భూగోళం మన చట్టం కిందకు రావాలి. యావత్ ప్రపంచంలో ఎలాంటి అన్యాయం, అణచివేత లేని వ్యవస్థ ఉండాలి. లెబనాన్, సిరియా, ఇరాక్ వంటి దేశాల్లో అరబ్‌లు, పాలస్తీనీయన్లకు వ్యతిరేకంగా జరుగుతున్న నేరాలు, హత్యలు, ఇంకెక్కడా చోటు చేసుకోకూడదు' అని అన్నాడు. హమాస్, లెబనాన్, సిరియాల నుంచీ ఇజ్రాయెల్ రాకెట్ దాడులను ఎదుర్కొంటున్న వేళ జహర్ విడియో కలకలం రేపుతోంది. లెబనాన్‌లోని హెజ్‌బొల్లా, సిరియాలో తలదాచుకుంటున్న పాలస్తీనా హమాస్ దళాలు ఇజ్రాయెల్‌పై దాడికి దిగడంతో ఈ యుద్ధం మరిన్ని దేశాలకు విస్తరించే ప్రమాదముందని ఐక్యరాజ్యసమితి ఆందోళన వ్యక్తం చేస్తోంది. కాగా ఈ విడియో వైరల్ అయిన కొద్ది గంటలకే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు హమాస్‌ను హెచ్చరిస్తూ ఓ ప్రకటన జారీచేశారు. హమాస్‌కు వ్యతిరేకంగా తమ పోరు కొనసాగుతుందని, ఆ గ్రూప్‌ను నాశనం చేస్తామని హెచ్చరించారు. మరోవైపు గాజాలో వైమానిక దాడులు చేస్తున్న ఇజ్రాయెల్ సైన్యం, త్వరలోనే క్షేత్రస్థాయిలో దాడులు చేసేందుకు సిద్ధమవుతోంది. ఇక హమాస్ చెరలో ఇజ్రాయెల్, ఇతర దేశాల పౌరులు బందీలుగా ఉన్నారు. ఇజ్రాయెల్ ఎలాంటి హెచ్చరికలు లేకుండా తమపై దాడులు చేస్తే, ఆ బందీలను చంపేస్తామని హమాస్ ఇప్పటికే ప్రకటించింది. అయితే ఇప్పుడు బందీల పరిస్థితి ఎలా ఉన్నదో మాత్రం తెలియరాలేదు.



# బీహార్ రైలు ప్రమాదం: రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా, ఏడుకు పెరిగిన మృతుల సంఖ్య

**పాట్నా, అక్టోబరు 12:** బీహార్ రాష్ట్రంలో బుధవారం రాత్రి రైలు ప్రమాదం చోటు చేసుకుంది. బీహార్‌లోని బక్సర్ జిల్లాలోని రఘురాథ్ స్టేషన్ సమీపంలో బుధవారం కామాఖ్య వెళ్లే నార్త్-ఈస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఐదు కోచ్‌లు పట్టాలు తప్పాయి. ఈ ప్రమాదంలో ఏడుగురు ప్రయాణికులు మృతి చెందారు. పలువురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ మేరకు భారతీయ రైల్వే అధికారి మీడియాకు తెలిపారు. రైల్వే అధికారి తెలిపిన వివరాల ప్రకారం, బుధవారం రాత్రి బక్సర్ సమీపంలోని రఘునాథ్‌పూర్ స్టేషన్‌కు సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. కాగా అస్సాంలోని గౌహాతి సమీపంలోని కామాఖ్యకు సూపర్‌ఫాస్ట్ రైలు వెళ్తోంది. 'ఆనంద్ విహార్ టెర్మినల్ నుంచి కామాఖ్యకు వెళ్తున్న రైలు నార్త్ ఈస్ట్ ఎక్స్‌ప్రెస్‌లోని కొన్ని కోచ్‌లు బుధవారం దానాపూర్ డివిజన్‌లోని రఘునాథ్‌పూర్ స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పాయి' అని రైల్వే అధికారి వెల్లడించారు. రైలు ప్రమాదం చోటు చేసుకున్న సమయంలో అందులోని ప్రయాణికులు ప్రాణభయంతో కాపాడాలంటూ కేకలు వేశారు. ఈ ప్రమాద ఘటనలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. సహాయక చర్యలు కొనసాగాయి. కాగా, ఎమర్జెన్సీ కాంటాక్ట్ కోసం ఉత్తర రైల్వే హెల్ప్‌లైన్‌ను షేర్ చేసింది. క్షతగాత్రులకు అవసరమైన చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేయాలని, సంబంధిత అధికారులను వీలైనంత త్వరగా ఘటనా స్థలికి పంపాలని విపత్తు నిర్వహణ, ఆరోగ్య శాఖ, బక్సర్, అర్రా జిల్లా అధికారులను ఆదేశించినట్లు బీహార్ డిప్యూటీ సిఎం తేజస్వీ యాదవ్ తెలిపారు. ఇదిలా ఉండగా, జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం డిప్యూటీ జనరల్‌తో పాటు ఇతర అధికారులతో పాటు కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌తో మాట్లాడినట్లు కేంద్ర మంత్రి అశ్విని చౌబే తెలిపారు. రైలు ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబసభ్యులకు రైల్వేశాఖ రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియాను ప్రకటించింది. గాయపడిన వారికి ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున అందించనున్నట్లు పేర్కొంది. అదేవిధంగా బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ కూడా మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.4 లక్షలు పరిహారం ప్రకటించారు.

# ఉగ్రవాది నా దగ్గరే ఉన్నాడు.. ఏ క్షణమైనా కాల్చేస్తాడు.. యుద్ధభూమి నుంచి కుటుంబానికి మెసేజ్ చేసిన ఇజ్రాయెల్ యువతి

**జెరూసలేం, అక్టోబరు 12:** ఇజ్రాయెల్-హమాస్ మధ్య జరుగుతున్న భీకర యుద్ధం నేపథ్యంలో కన్నీళ్లు పెట్టించే ఘటనలు ఒక్కొక్కటిగా వెలుగు చూస్తున్నాయి. ఇజ్రాయెల్‌పై రాకెట్ల వర్షం కురిపించిన తొలి రోజు ఓ మ్యూజిక్ ఫెస్ట్‌పై దాడి చేసి పలువురిని చంపేసి ఓ యువతిని కిడ్నాప్ చేసి తీసుకెళ్లిన విడియో ఒకటి అప్పట్లో వైరల్ అయింది. తనను వదిలేయాలని వేడుకున్నా వారు కనికరించలేదు. ఓ కుటుంబాన్ని బందీగా చేసుకున్న మిలిటెంట్లు వారి 18 యేళ్ల కుమార్తెను వారి కళ్లముందే కాల్చేశారు. అక్క కావాలంటూ తోబుట్టువులు ఏడుస్తున్న విడియో ప్రపంచంతో కన్నీరు పెట్టించింది. తాజాగా మరో ఘటన వెలుగులోకి వచ్చింది. ఇజ్రాయెల్ సైన్యంలోని 77వ బెటాలియన్‌లో సైనికురాలిగా పనిచేస్తున్న 19 యేళ్ల కార్పొరల్ నామా బోని విపత్కర పరిస్థితుల్లో కుటుంబసభ్యులకు పంపిన సందేశం ఒకటి ఇప్పుడు వైరల్ అవుతోంది. హమాస్ సాయుధుడి దాడిలో బోని తలకు తీవ్ర గాయమైంది. బాధను అనుభవిస్తూనే అతడి నుంచి ఎలాగోలా తప్పించుకుంది. ఓ తాత్కాలిక షెల్టర్‌లోకి వెళ్లిన ఆమె అక్కడి నుంచి కుటుంబసభ్యులకు మెసేజ్ చేసింది. 'మీ గురించి నేను చాలా చింతిస్తున్నాను. నా తలకు తీవ్ర గాయమైంది. నాకు దగ్గర



ల్లోనే ఉగ్రవాది ఉన్నాడు. ఏ క్షణాన్నైనా నన్ను కాల్చేయొచ్చు. ప్రస్తుతం నేను గోలానీ బ్రిగేడ్‌కు చెందిన గాయపడిన సైనికుడితో ఉన్నాను. ఇక్కడ మాకు ఎలాంటి బలగాలు అందుబాటులో లేవు' అని ఆ మెసేజ్‌లో ఆమె పేర్కొంది. ఆ తర్వాత కాసేపటికే మరో మెసేజ్ పంపుతూ,'ఇక్కడున్న ఉగ్రవాది దతూరంగా వెళ్లేలా కనిపించడం లేదు. ఎవరో అరుస్తున్నట్లు నాకు వినిపిస్తోంది. అక్కడ ప్రాణనష్టం బాగా జరిగినట్లు కనిపిస్తోంది' అని అందులో పేర్కొంది. ఉదయం వరకు బోని నుంచి మెసేజ్‌లు వచ్చాయని, ఆ తర్వాత ఆగిపోయినట్లు బోని బంధువుతెలిపారు. కుటుంబ సభ్యులు ఆమె ఆచూకీ కోసం ప్రయత్నించగా బోని ఆసుపత్రిలో చేరినట్లు తెలిసినా ఆమె పరిస్థితి గురించి మాత్రం తెలియరాలేదు. ఆమె బతికే ఉందని భావిస్తున్నట్లు వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఇలాంటి ఘోరాలను చూస్తాననుకోలేదు హమాస్ నరమేధంపై బైడెన్ ఆవేదన!





**వాషింగ్టన్, అక్టోబరు 12:** ఇజ్రాయెల్‌పై హమాస్ దాడులను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులు చిన్న పిల్లల తల్లులను తెగ్గోసే చిత్రాలను చూస్తానని జీవితంలో ఎన్నడూ అనుకోలేదని బైడెన్ వ్యాఖ్యానించారు. దీన్ని అత్యంత పాశవికమైన దాడిగా అభివర్ణించిన ఆయన, జీవితంలో అత్యంత ఘోర కలిని చూడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత శనివారం ఇజ్రాయెల్‌లోకి చొరబడిన హమాస్ ఉగ్రవాదులు, పౌరులపై భీకర దాడులు చేసిన విషయం విదితమే. హమాస్ వందల మందిని బందీలుగా చేసుకుని వారిని అతి దారుణంగా చంపేశారని ఐడిఎఫ్‌సి ప్రకటించిన నేపథ్యంలో బైడెన్ వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. బైడెన్ వ్యాఖ్యలపై శ్వేతసౌధం అధికారి ఒకరుట వివరణ ఇచ్చారు. హమాస్ ఘోరాలకు సంబంధించిన చిత్రాలను అధ్యక్షుడు స్వయంగా చూడలేదని తెలిపారు. అయితే ఇజ్రాయెల్‌లో వారు సృష్టిస్తోన్న విధ్వంసానికి సంబంధించి అందిన నివేదికల ఆధారంగానే ఆయన స్పందించారని వెల్లడించారు. ఇజ్రాయెల్‌పై హమాస్ జరిపిన దాడిలో పలువురు అమెరికా పౌరులు మరణించినట్లు బైడెన్ ధ్రువీకరించారు. మరోవైపు బైడెన్ అమెరికాలోని యూదుల ప్రతినిధులతో బుధవారం సమావేశమయ్యారు. ఇజ్రాయెల్‌కు తమ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. అలాగే హమాస్‌కు మద్దతుగా ఉన్న ఇరాన్‌ను కూడా హెచ్చరించినట్లు బైడెన్ వారికి వెల్లడించారు. ఇజ్రాయెల్, హమాస్ మధ్య నెలకొన్న ఉద్రికత్తలను మరింత తీవ్రం చేయొద్దని, ఈ విషయానికి దూరంగా ఉండాలని ఇరాన్ ప్రభుత్వాన్ని హెచ్చరించినట్లు తెలిపారు. ఇజ్రాయెల్‌లో పరిస్థితిని ఎప్పటికప్పుడు నిశితంగా గమనిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ దేశ అధ్యక్షుడు బెంజమిన్ నెతన్యాహుతో నిరంతరం వాకబు చేస్తున్నట్లు చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో ఉగ్రవాదాన్ని సహించేది లేదనిస్పష్టం చేశారు. యూదు ప్రజల భద్రతకు తాను కట్టుబడి ఉన్నానని తెలిపారు. నిరంతరం ఇజ్రాయెల్‌తో కలిసి పనిచేస్తామన్నారు.

# యుద్ధం వేళ.. ఇజ్రాయెల్‌లో అడుగుపెట్టిన అమెరికా విదేశాంగ మంత్రి



**జెరుసలెం,అక్టోబరు12 :** హమాస్ మిలిటెంట్ల మధ్య భీకర దాడులు కొనసాగుతున్నవేళ కీలకపరిణామం చోటు చేసుకుంది. అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోని బ్లింకెన్ ఇజ్రాయెల్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆ దేశప్రధానమంత్రి బెంజమిన్ నేతన్యాహు, అధ్యక్షుడితోపాటు ఇతర ముఖ్యనేతలతో బ్లింకెన్ సమావేశం కానున్నారు. ఈ సందర్భంగా యుద్ధ నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు అవసరమైన సాయం, ఆమెరికా మద్దతు వంటి అంశాలు చర్చించనున్నట్లు తెలుస్తోంది.ఇజ్రాయెల్ పర్యటనలో భాగంగా అమెరికా విదేశాంగశాఖ మంత్రి ఆంటోని బ్లింకెన్ టెల్ అవీస్ సమీపంలోని బెన్ గురియన్ ఇంటర్నేషనల్ ఎయిపోర్టుకు చేరుకున్నారు. అక్కడ ఇజ్రాయెల్ విదేశాంగ మంత్రి ఎలీ కోహెన్‌తోపాటు ఇతర అధికారులు ఆయనకు స్వాగతం పలికారు.అనంతరం అక్కడి నుంచి వెళ్లిపోయిన ఆయన..ఇజ్రాయెల్‌లో ఉన్న నేను.. ఒక విషయాన్ని స్పష్టంగా చెప్పదలచుకున్నా. ఇజ్రాయెల్ పౌరులకు ఆమెరికా అండగా ఉంటుంది. అంతేకాకుండా ఉగ్రవాదానికి వ్యతిరేకంగా ఎప్పుడూ పనిచేస్తాం అని పేర్కొంటూ ఎక్స్ (ట్విటర్) వేదికగా పోస్టు చేశారు. ఈ పర్యటనలో భాగంగా ఇజ్రాయెల్‌ప్రధానమంత్రి నేతన్యాహు, అధ్యక్షుడు ఇసాక్ హెర్జోక్‌తోపాటు ఇతర ముఖ్య అధికారులతో బ్లింకెన్ బేటీ కానున్నారు. అక్కడి అమెరికా రాయబార కార్యాలయ సిబ్బందితోనూ సమావేశమవుతారు. అనంతరం పాలస్తీనా అధ్యక్షుడు మహమ్మద్ అబ్బాస్, జోర్డన్ రాజు అబ్దుల్లాతోనూ బ్లింకెన్ శుక్రవారం భేటీ అవుతారు.మరోవైపు హమాస్‌పై ప్రతిదాడులు మొదలు పెట్టిన ఇజ్రాయెల్‌కు అమెరికా, బ్రిటన్‌తోపాటు పలు దేశాలు సంపూర్ణ మద్దతు ప్రకటించాయి. రెండు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తలను మరింత తీవ్రం చేయొద్దని .. ఈ విషయానికి దూరంగా ఉండాలని ఇరాన్ ప్రభుత్వాన్ని అమెరికా హెచ్చరించింది. ఈ క్రమంలో ఇజ్రాయెల్‌కు అవసరమైన ఆయుధాలు, సైనిక సహాయాననఇన కూడా అందించనున్నట్లు అమెరికా ఇప్పటికే పేర్కొంది. ఇందుకు సంబంధించి తొలి బ్యాచ్ మందుగుండు సామాగ్రి ఇజ్రాయెల్‌కు చేరుకుంది.

# విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్‌జైశంకర్‌కు జడ్ క్యాటగిరీ భద్రత

**న్యూఢిల్లీ, అక్టోబరు 12:** విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్‌జైశంకర్‌కు కేంద్ర ప్రభుత్వం భద్రతను పెంచింది. జైశంకర్‌కు జడ్ క్యాటగిరీ భద్రత కల్పించాలని ప్రభుత్వం గురువారం నిర్ణయించింది. జడ్ క్యాటగిరీ భద్రత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జడ్ భద్రతలో భాగంగా విదేశీ వ్యవహారాల మంత్రి రక్షణ కోసం 33 మంది సిఆర్పీఎఫ్ కమెండోలను నియమించింది. జైశంకర్ భద్రతను అప్‌గ్రేడ్ చేసినట్లు హోం మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. ఇంటెలిజెన్స్ నివేదిక ఆధారంగా కేంద్ర హోంశాఖ ఈ నిర్ణయం తీసుకుంది. కాగా, అంతకుముందు మంత్రి జైశంకర్‌కు వై కేటగిరీ భద్రతను కల్పించింది.

# మంచినీటి సరఫరాకు ప్రణాళిక

## 82 కోట్ల రూపాయలు

## చెరువు ప్రాంతంలో పర్యటించిన ప్రసాదరాజు



నరసాపురం ప్రభాత వార్త : నర్సాపురం పట్టణం మున్సిపల్ పరిధిలో1,వార్డు శ్రీహరి పేట లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు పర్యటించారు. ఈ సందర్భంగా వార్డు లో రూ:20, లక్షల మున్సిపల్ నిధులు నిర్మించిన మినీ సిటిజన్ రిసోర్స్ సెంటర్ ను, 2 ,వార్డ్ లో రూ :20 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మినీ సిటిజెన్ రిసోర్స్ సెంటరు వద్ద ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో 175, నియోజకవర్గాలలో అత్యధిక నిధులు నరసాపురం నియోజకవర్గం కి తీసుకువచ్చి అభివృద్ధి కార్యక్రమాలు పెద్ద ఎత్తున చేయడం జరిగిందన్నారు.నరసాపురం పట్టణంలో మంచినీళ్ళ చెరువు 70 సంవత్సరాల క్రితం నిర్మించు కున్నదని రూ:82,కోట్ల రూపాయలతో అభివృద్ధి చేసి శాశ్వతంగా ప్రక్షాళన చేయనున్నామని ఆయన చెప్పారు. పట్టణంలో మంచినీళ్ల చెరువు



చుట్టూ ఫినిషింగ్ వేసి ఆహ్లాదకరంగా సుందరీ కరణ పనులు చేస్తామన్నారు. మరో 30 సంవత్సరాల వరకు మంచినీళ్ల సమస్య రాకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని ఆయన చెప్పారు. పట్టణంలో రూ:87, కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను శాశ్వతంగా నిర్మాణం చేయునున్నట్లు ఆయన చెప్పారు. ఎక్కడ అవినీతికి తావు లేకుండా అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలను ఈ ప్రభుత్వంలో చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వాలకు ఈ ప్రభుత్వానికి ప్రజలు మార్పును గమనించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ, సోమరాజు దుర్గ భవాని, బర్రె శంకర్ సోమరాజు భరత్ కావలి నాని జయప్రకాష్ పాలవలస వెంకటేశ్వరరావు లంక ఆంజనేయులు , బేవర వెంకటేష్ ,మద్ది నాగేశ్వరరావు, బద్దే దానియేలు , బి.శ్రీను, పిల్ల కనక శ్రీహరి ,గండేటి సూరిబాబు ,తదితరులు పాల్గొన్నారు.

# పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



# ప్రజల వద్దకే స్పెషలిస్ట్ వైద్యులు : మంత్రి కారుమూరి



అత్తిలి – అక్టోబర్ 12( ప్రభాత వార్త ):జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రజలు వద్దకే తీసుకు వెళ్లే మరో మంచి కార్యక్రమంకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర పౌరరఫరాలు, వినియోగ దారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు. తణుకు జిల్లా పరిషత్తు బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, శాసన మండలి సభ్యులు వంకా రవీంద్రనాథ్, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి తో కలసి మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వర రావు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంప్ ను సందర్శించారు. మెడికల్ క్యాంపు నందు రూమ్ లు, కంప్యూటరు డేటా సెంటరును, హెల్ప్ డెస్క్, రిజిస్ట్రేషన్, స్పాట్ రిజిస్ట్రేషన్, ఐటి రూమ్, వైద్యుల కేటాయింపు, ల్యాబ్, వైఎస్ఆర్ ఆరోగ్యశ్రీ సహాయ కేంద్రం, వైద్యుల గదులు, మందు లిచ్చే కౌంటర్, న్యూట్రిషన్ స్టాల్ తదితర వాటిని వారు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అనే నానుడిని నిజం చేస్తూ ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. రాష్ట్ర చరిత్రలో ప్రభుత్వ వైద్యులు ఏవరు ఇంటివద్దకు వచ్చి పేద ప్రజల ఆరోగ్యక్షేమాలు తెలుసుకుని సేవలు అందించిన దాఖలాలు లేవన్నారు. దేశంలోనే మొదటిసారిగా స్పెషలిస్టులను ఇంటివద్దకు తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి కే దక్కుతుందన్నారు. ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో ఉచితంగా వైద్య సేవలు అందించడంతో పాటు ఎంతో ఖరీదైన మందులను కూడా అందిస్తున్నామని మంత్రి నాగేశ్వరరావు అన్నారు. వైద్యానికి పేదరికం అడ్డు రాకూడదని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి అన్నారు. తణుకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని పరిశీలించిన అనంతరం జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో వెళ్ళినప్పుడు ఏ ఇల్లు అయినా తాళం పెట్టి ఉన్నను వారు ఏ ఊరు వెళ్లారు ఎప్పుడు వస్తారో తెలుసుకుని వారి ఆరోగ్య డేటాను సేకరించి వారిని కేంద్రాలకు వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు.

**అండరు 17 త్రో బాల్ సెలక్షన్స్ ......**


జిల్లాలోని అన్ని పాఠశాలలకు సంబంధించి అండరు 17 త్రో బాల్ సెలక్షన్స్ ఆటల పోటీలను తణుకు జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, శాసన మండలి సభ్యులు వంకా రవీంద్రనాథ్, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్ రామ్ సుందర్ రెడ్డి, సంయుక్తంగా సంయుక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు వంకా రవీంద్రనాథ్, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి,ఆర్డీవో కె చెన్నయ్య, ప్రత్యేక అధికారి పి శ్రీనివాస రావు, తహశీల్దారు పియన్ డి ప్రసాదు, యంపిడివో కె కిరణ్ కుమార్, వైసీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య , మాజీ ఏఎంసీ చైర్మన్ చిట్టూరి శ్రీ వెంకట సుబ్బారావు,స్పెషలిస్ట్ డాక్టర్లు, వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.



# అంతర్రాష్ట్ర నేరస్తులు అరెస్ట్

## రెండు లక్షల రూపాయలరాగి వైరు స్వాధీనం

ఆగిరిపల్లి అక్టోబర్ 12 ప్రభాతవార్త :ముగ్గురు అంతర రాష్ట్ర నేరస్తులను గురువారం సాయంత్రం స్థానిక ఎస్సై ఎన్ చంటిబాబు సిబ్బంది విజయవాడ రోడ్డులోని సాయిబాబా ఆలయం వద్ద పడుకోవడం జరిగింది. వారి వద్ద నుంచి రెండు లక్షల విలువజేసే రాగి వైరు దొంగతనానికి ఉపయోగించిన మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకుని ముద్దాయిలను అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం నూజివీడు కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై తెలిపారు. గతంలో వీరిపై రాష్ట్రంలోని నందిగామ నూజివీడు గుంటూరు పిడుగురాళ్ల సత్తుపల్లి ఒంగోలు తదితర ప్రాంతాల్లో కేసులు నమోదు కాబడి శిక్ష



అనుభవించి ఉన్నారు. అంతరాష్ట్ర నేరస్థులను పట్టుకుని చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్న మెసేజ్ చంటిబాబును సిబ్బందిని ఉన్నతాధి కారులు అభినందించారు.

# జన సంక్షేమమే ధ్యేయంగా చిత్తశుద్ధితో కృషి చేస్తున్నాం : ఆళ్ల నాని

## -112 వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం

ప్రభాతవార్త–ఏలూరు : జన సంక్షేమమే ధ్యేయంగా చిత్త శుద్ధితో కృషి చేస్తున్నామని మాజీ ఉప ముఖ్యమంత్రి ,వైఎస్ ఆర్ సీపీ ఏలూరు జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే ఆళ్ల నాని పేర్కొన్నారు. 112వ రోజు గడపగడపకు మన ప్రభుత్వం సందర్భంగా ఆయన గురువారం స్థానిక తంగెళ్లమూడి, 48వ డివిజన్, మూడవ సచివాలయ పరిధిలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని పేదలందరికీ సొంతింటి కలను సాకారం చేసేలా తమ ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తోందని అన్నారు. ఏలూరు నియోజకవర్గంలో సుమారు 30 వేల మందికి పైగా ఇళ్ల స్థలాలు మంజూరు చేశామని తెలిపారు. జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేస్తామని అన్నారు.ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఒకవేళ అన్ని అర్హతలు ఉండి ఏదైనా కారణాల చేత పథకాలు అందని వారికి సంబంధిత సమస్యలు సరిచేసి పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.



కార్యక్రమంలో కార్పొరేటర్ నున్న స్వాతి కిషోర్, మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, మార్కెట్ యార్డు చైర్మన్ నెరుసు చిరంజీవులు, కో ఆప్షన్ సభ్యులు జాన్ గురునాథ్, డిప్యూటీ మేయర్ లు ఎన్.సుదీర్ బాబు, గుడిదేసి శ్రీనివాస రావు, వైసీపీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, మంచెం మైబాబు, పలువురు కార్పొరేటర్లు, కమిషనర్ వెంకటకృష్ణ, తహసిల్దార్ సోమశేఖర రావు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిది జగన్మోహన్ రెడ్డి

చాట్రాయి, అక్టోబర్ 12, ప్రభాతవార్త : అనునిత్యం పేదల అభ్యున్నతి కోసం ఆలోచించటమే కాకుండా పేదల సంక్షేమానికి అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి అన్నారు. చాట్రాయి మండలం కోటపాడు గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలు గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందని చెప్పారు. ప్రజలందరూ ఆరోగ్యంతో ఉండాలననే ఉద్దేశంతోనే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టి గ్రామాల్లో అనారోగ్యంతో ఉన్న వారిని నేరుగా ఇంటికి వెళ్లి పరీక్షలు నిర్వహించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. కోటపాడు సర్పంచి పరసా సత్యనారాయణ మాట్లాడుతూ భారతదేశంలో ఎక్కడా లేదని పథకాలను ప్రవేశ పెట్టడమే కాకుండా సమర్థవంతంగా అమలు చేయడంలో ముఖ్యమంత్రికి సాటి ఎవరూ లేరని చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుని రాష్ట్రంలో నిరుపేదల సంక్షేమం కోసం పాటుపడే ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడా లేరని ఆయన కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హతను వాలంటీర్లే నిర్ణయించి అందచేసే విధానం ఎక్కడా అమలులో లేదని ఇతర రాష్ట్రాల వివిధ రాజకీయ పార్టీల బృందాలు ఆంధ్ర రాష్ట్రానికి



వచ్చి పథకాల అమలు తీరును పరిశీలిస్తున్నారని చెప్పారు. అర్హత ఉండి పథకం రాకుంటే తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఆరోగ్యశ్రీ పథకం కోట్లాది రూపాయలు ప్రభుత్వం వెచ్చిస్తోందని ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లి వైద్యం చేయించుకోవాలని ఆయన కోరారు. నాడు నేడు పేరుతో ప్రభుత్వ ఆసుపత్రులు నందనవనంగా తయారయ్యాయని వైద్య సేవలు కూడా అదే విధంగా అందుతున్నాయి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కోటపాడు ఎంపీటీసీ చెలికాని ఉషారాణి, తాసిల్దార్ విశ్వనాధరావు, మండల వైద్యాధికారిణి డాక్టర్ విజయలక్ష్మి వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వసతులు కల్పిస్తున్న ప్రభుత్వం

## ఇళ్ల ప్రారంభోత్సవంలో మంత్రి కారుమూరి




అత్తిలి –అక్టోబర్ 12( ప్రభాత వార్త ):ఇళ్ళు, విద్యా, వైద్యం ప్రజల ముంగిటకే చేర్చిన గొప్ప ప్రభుత్వాన్ని ప్రజలు ఎల్లప్పుడు ఆశీర్వదించాలని రాష్ట్ర పౌరసరాలు, వినియోగాదారుల శాఖ మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరరావు కోరారు. తణుకు మండలం దువ్వ గ్రామం జగనన్న లేఅవుట్ లో గృహోత్సవాలు కార్యక్రమానికి రాష్ట్ర పౌరసరాలు, వినియోగాదారుల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వైయస్సార్ జగనన్న కాలనీ లేఔట్ ముఖ ద్వారం వద్ద ఏర్పాటు చేసిన శిలా ఫలకాన్ని మంత్రి నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్. రామ్ సుందర్ రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిదులు పాల్గొని ప్రాంభించారు. అనంతరం ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. ఈ సంధ్బంగా మంత్రి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల ఆర్థిక అవసరాలను గుర్తించి అన్ని విధాలుగా సాయం చేసేందుకు మన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతగానో పాటుపడుతున్నారన్నారు. ప్రతి పేదవాని సొంత ఇంటి కల నెరవేచ్చేందుకు కోట్లాది రూపాయలతో భూసేకరణ చేయడంతో పాటు, పెద్ద ఎత్తున ఇంటి నిర్మాణాలను చేసి నేడు ప్రజలకు అందజేయడం ఎంతో సంతోషించదగిన విషయం అన్నారు. పేదవాడికి ఏదైనా అనారోగ్యం వస్తే మరింత పేదవాడుగా మారకూడదనే ప్రతి ఇంటికి వైద్యాన్ని ఉచితంగా అందజేస్తున్నారన్నారు. అలాగే పేద పిల్లలు విద్యకు దూరం కాకుండా మంచి విద్యను అభ్యసించేందుకు 67 వేల కోట్ల రూపాయల నిధులను విద్యకు కేటాయించి కేటాయించి ఖర్చు చేయడం జరుగుచున్నదన్నారు. తణుకు మండలంలో గత నాలుగు సంవత్సరాలలో 197 కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగిందని, గత ప్రభుత్వం ఐదు సంవత్సరాలలో కేవలం 47 కోట్ల రూపాయలను మాత్రమే ఖర్చు చేయడం జరిగింది అన్నారు. ప్రతిపక్ష నాయకుడు దోచుకోవడం తప్ప ప్రజలకు ఖర్చు చేసింది ఏమీ లేదని, నేడు అవినీతి కేసులో జైలు పాలు అవ్వడం కూడా చూస్తూనే ఉన్నారన్నారు. డ్వాక్రా మహిళలకు, రైతులకు రైతులకు రుణమాఫీ చేయడంతో పాటు, నాడు నేడు కార్యక్రమం ద్వారా పాఠశాలల మౌలిక వసతులను అభివృద్ధిని చేయడం, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్ లు, తదితర భవనాలను కూడా నిర్మాణం చేసుకోవడం జరిగిందన్నారు. మంచి ప్రభుత్వాన్ని మళ్లీ, మళ్లీ ఆశీర్వదించాలని ఈ సందర్భంగా మంత్రి కారుమూరి కారుమూరి ప్రజలను కోరారు. జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ పండుగ వాతావరణంలో కార్యక్రమాన్ని ఏర్పాటు చేసుకున్నామని, ఈ వాతావరణానికి ముఖ్యమంత్రి కారణమన్నారు. ఇటువంటి కార్యక్రమానికి జిల్లా యంత్రాంగం కూడా ఎదురుచూస్తున్నదని, జిల్లాలో 28 వేల వరకు గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవడం జరిగిందనీ, దువ్వ గ్రామంలో ఇళ్ల నిర్మాణాలు పూర్తయిన 250 గృహాలను ప్రారంభించుకోవడం సంతోషించదగిన విషయం అన్నారు. జిల్లాలో 1.05 లక్షల మందికి ఇళ్ల పట్టాలను అందజేయడ జరిగిందన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలో ఎక్కువ పంట పొలాలు ఉంటాయని, అవి లోతట్టుగా ఉండడంతో ఇంటి స్థలాలుగా కేటాయించిన వాటి లెవెలింగ్ కోసం కొన్ని వందల కోట్ల రూపాయలను ఖర్చు చేయడం జరిగిందన్నారు, అలాగే రోడ్లను కూడా వేయడం జరిగిందన్నారు. గృహ నిర్మాణ శాఖ ద్వారా ప్రైవేటు లేఔట్ లకు ధీటుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. ఇళ్ల నిర్మాణాలు జరిగేటప్పుడు ఇబ్బంది లేని విధంగా తాత్కాలిక నీటి వసతిని, నిర్మాణాలు పూర్తయిన తర్వాత జల్ జీవన్ మెషిన్ ద్వారా శాశ్వత మంచినీటి సరఫరాను ఏర్పాటు జరిగిందన్నారు. జిల్లాలో 71 వేల గృహాలను చేస్తే సుమారు 28 వేల గృహ నిర్మాణాలను పూర్తి చేసుకోవడం జరిగిందన్నారు. అర్హులైన వారికి ఇంటి స్థలం మంజూరు, సొంత ఇంటి నిర్మాణం చేసి ఇవ్వాలనేదే లక్ష్యం అన్నారు. ఇంకా ఎవరైనా అర్హులు ఉంటే 90 రోజుల కార్యక్రమం ద్వారా ఇళ్ల పట్టాలను మంజూరు చేయడం జరుగుచున్నదన్నారు.



ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలకు హైవే పక్కనే ఖరీదైన స్థలం మంజూరు చేసి ఇల్లు నిర్మించి ఇవ్వడం చాలా సంతోషించదగిన విషయం అన్నారు. లబ్ధిదారు ఆకుల దుర్గా మాట్లాడుతూ సొంత ఇంటి కల కలగానే మిగిలిపోతుందనుకున్నానని, ఇల్లు లేని వారి కష్టం ఇల్లు లేని వారికే తెలుస్తుందన్నారు. మరో లబ్ధిదారు క్రోవిడ వెంకటలక్ష్మి ఇల్లు మంజూరు పట్ల ఆనందాన్ని వ్యక్తం. చేసింది. మరో లబ్ధిదారులు ఆవిడి జయ కుమారి మాట్లాడుతూ నాకు ఇళ్ల స్థలం మంజూరు అయిందని, నా భర్తకు ఆరోగ్యం సరిగా లేక ఇల్లు కట్టుకోలేదని కట్టుకోలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఆర్డీవో కె చెన్నయ్య, గృహ నిర్మాణ శాఖ పిడి డా.ఆర్సీ ఆనంద కుమార్, ఇ ఇ బి.వెంకట రమణ, ప్రత్యేక అధికారి పి. శ్రీనివాస రావు, తహశీల్దారు పియన్ డి. ప్రసాదు, యంపిడివో కె కిరణ్ కుమార్, జెడ్పీటీసి సభ్యులు ముళ్ళపూడి అన్నపూర్ణ దేవి, యంపిపి రుద్ర ధనరాజు, ఏయంసి చైర్మన్లు నత్తా కృష్ణ వేణి, బి భరణీ, సొసైటీ అధ్యక్షులు జెయస్ఆర్ వియన్ కృష్ణం రాజు, గ్రామ సర్పంచి అడ్డా వెంకట సూర్యనారాయణ మూర్తి, మండల వివిధ శాఖల అధికారులు, వివిధ గ్రామాల ప్రజా ప్రతినిధులు, నాయకులు, గృహ నిర్మాణ శాఖ, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.



# దసరాకు ముస్తాబైన శ్రీ శ్యామలాంబ ఆలయం



కైకలూరు అక్టోబర్ 12 (ప్రభాతవార్త): కైకలూరు పట్టణంలోని శ్రీ శ్యామలాంబ అమ్మవారి ఆలయం దసరా మహోత్సవాలకు ముస్తాబయింది.గొప్ప చరిత్ర కలిగిన అమ్మలగన్న అమ్మ కైకలూరు ఇలవేల్పు కొలిచినవారికి కొంగు బంగారం శ్రీ శ్యామలాంబ అమ్మవారు. భక్తజనం నుంచి పూజలందుకుని భక్తులను కాపాడుతోందని ప్రతి ఒక్కరూ మనసావాచా నమ్ముతారు. చల్లనితల్లి శ్యామలాంబ అమ్మవారి సన్నిధిలో ఈనెల 15వ తేదీ నుండి 24వ తేది వరకు అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా, శోభాయమానంగా జరుగనున్న శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు కైకలూరు శ్యామలాంబ అలయక్షేత్రం నవరాత్రిశోభను రంగరించుకుంటోంది. ఆలయాన్ని ఆలయ చైర్మన్ గుర్రం రాంబాబు ఆధ్వర్యంలో ఆలయ ఈఓ వి.ఎన్.కె.శేఖర్ పర్యవేక్షణలో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. చలువపందిళ్లు, రంగురంగుల విద్యుత్తు కాంతులను ఏర్పాటుచేశారు. ఉత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీ శ్యామలాంబ అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ఆదివారం ఉదయం 08.53 గంటలకు బందా వారి కుటుంబసభ్యులచే కలశ స్థాపన, అఖండ జ్యోతి, గోపూజా కార్యక్రమాలు నిర్వహిం చబడతాయని, అనంతరం పండితులచే చండియాగ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని ఆలయ కార్యనిర్వహణాధికారి శేఖర్ తెలిపారు.ఉత్సవాల సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, శ్రీమన్నారాయణగోష్ఠి భక్త బృందంచే లలితాసహస్రనామ పారాయణ, కైకలూరు బ్రాహ్మణ సంఘ సభ్యులు ఆధ్వర్యంలో మంత్రపుష్పు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారు రోజుకో రూపంలో దర్శనమిస్తారని తెలిపారు. ఆదివారం అమ్మవారు బాల త్రిపురసుందరీ దేవి అలంకారంతో ప్రారంభ మయ్యే ఉత్సవాలు 10 రోజులపాటు అమ్మవారి శరన్నవ రాత్రి ఉత్సవాలు అంగరంగవైభవంగా జరుగునున్నాయి. ప్రతి రోజు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు ఉదయం పూజలు, 6.30 గంటల నుండి 11 గంటల వరకు చండీహోమం. 8 గంటలకు అమ్మవారికి పల్లకీసేవ, 8.15 గంటలకు నీరాజన మంత్రపుష్పాలు కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి దివ్యమంగళ స్వరూపాన్ని దర్శించి తరలించాలని ఈఓ శేఖర్ కోరారు.


**ఆలయ పూర్వపు చరిత్ర**

శ్రీ శ్యామలాంబ అమ్మవారి చరిత్రను పరిశీలిస్తే సుమారు 400 సంవత్సరాలకు పూర్వం ప్రస్తుతం శ్యామలాదేవి ఆలయ ప్రాంగణంలో రామలింగేశ్వరుడి ఆలయం, అదే ప్రాంగణంలో " గ్రామ చావిడి" ఉండేది. ఆ గ్రామ చావిడి గ్రామంలో అన్ని వర్గాల వారికి తమ భావ ప్రకటన వేదికగా ఉండేది. ఈ వేదికలో ఒకనాడు వేద బ్రాహ్మణుల గోష్టి జరుగుతుండగా కనకన్నయ్యగా పేరుగాంచిన అకార్యకరుణుడు విద్వాంసులతో సమానంగా మాట్లాడబోయాడు. అందుకు కలత చెందిన బ్రాహ్మణులు నువ్వ చర్చాగోష్టిలో మాట్లాడడానికి అనర్హుడవు, తప్పు మాట్లాడడం





కన్నా నువ్వు పోయి నాలుక తెగ్గోసుకో అంటూ నిందించారు. మహాతంత్ర శాస్త్రవేత్త. పౌరుషవంతుడైన కవకన్నయ్య తన నాలుకను తెగోసుకుని భవానమ్మ చెరువు ప్రస్తుత మంచినీటి చెరువులో పడవేశాడు. ఆ బాధను భరించలేక రామలింగేశ్వరాలయంలో "హరపీఠం " వేసి కూర్చుని మంత్రాన్ని జపించనారంభించాడు. గ్రామంలో అనేక భీభత్సాలు జరగడం మొదలైంది. ఎంత మంది ఉపాసకులు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. కనకన్నయ్యను "తేజోపుంజం" నుంచి మార్చలేకపోయారు. కొంత కాలానికి అక్కడికి విచ్చేసిన ఓ ఉపాసకుని శిష్యుడు కొబ్బరి కాయతో కన కన్నకయ్య నెత్తిపై కొట్టడంతో అతను సృహకోల్పాయాడు. తేజోపుంజం మాయమైంది. వెంటనే ఆ ఉపాశకుడు అత్యంత శక్తివంతమైన శ్యామలా మంత్రాన్ని ఉపయోగించి కనకన్నయ్య దీక్షను భంగపరిచాడు. అతను మరణించాడు. అతని దేహాన్ని ఖననం చేశారు. కొంతకాలం గడిచాక అతన్ని పాతిపెట్టిన సమాది దిబ్బపై ఓ పశువుల కాపరి నిద్రించారు. వెంటనే సమాధిలో నుంచి "దిబ్బ" మట్టిని తొలగించి మేకులు, పసుచెక్కలు, వెంట్రుకలు తొలగిస్తే నీకు నిధులు దొరుకుతాయన్న మాటలు ఆ కాపరికి వినిపించాయి. అతను ఆచరించాడు వెంటనే ఉపాశకుడు కన కన్నయ్యపై ప్రయోగించిన మంత్రం పోయింది. దిగ్బంధనం విడిపోయి కనకన్నయ్యపై ప్రయోగించిన మంత్రం పోయింది. దిగ్ధంధనం విడిపోయి కనకన్నయ్య శ్యామలలిద్దరూ ప్రతివారి ఇంటిమీదకు వస్తుండడం, కావలసినది కోరుతుండడం, ప్రజలను భాదపెట్టడం, వీరంగమాడడం మొదలుపెట్టారు. కనకన్నయ్య,



శ్యామలలు ముందు అగలేక వారిరివురిని శాంతించమని తమ కోర్కెలు తెలుపమని కోరారు. దాంతో శాంతించిన వారిరివురూ తమకు గుళ్ళు కట్టించమని ధూప, దీప, నైవేద్యాలు పెట్టమని కోరడంతో అప్పటి రామలింగేశ్వరుడి ఆలయం ప్రక్కన కనకన్నయ్య " హరపీఠం " వేచిన చోట అతనికి తూర్పు ముఖంగానూ, దక్షిణ ముఖంగా పునః శ్యామలాదేవికీ ఆలయాలు నిర్మించి ఉత్సవాలు జరిపారు. అప్పట్నుంచి గ్రామ ప్రజలు భయ, భక్తులతో దేవిని పూజించనారంభించారు. పోనుపోనూ శాంతించిన దేవి పట్ల గ్రామీణులకు అత్యంత భక్తి శ్రద్ధలు పెరిగాయి. అప్పట్లో మహా ఉగ్రరూపిణి అయిన దేవికి ఎంత నైవేద్యం పెట్టినా సరిపోయేది కాదు. దాంతో దైవజ్ఞులు చర్చించి 16 కళలున్న ఆమెను 14 కళలకు తగ్గించి ఆమెలోని శక్తిని కుదించారు. అప్పట్నుంచి ప్రజలు సుఖంగా జీవించేవారని ప్రచారంలో ఉంది. 1967లో శ్యామలాంబ అమ్మవారి ఆలయాన్ని దర్శించిన అప్పటి కంచికామకోటి పీఠాధిపతి శ్రీ చంద్రశేఖర సరస్వతి స్వామివారు దేవిని మహామంత్రదేవతగా గుర్తించి వ్యాపారులు, ధనాధికులతో చర్చించి. నైవేద్యాన్ని పెంచే ఏర్పాట్లు చేయడంతో పాటు ఆయన అదే ఏడాది విజయదశిమికి ముందురోజు నుంచి యజ్ఞ యాగాది. హోమాలను నిర్వహించి దేవి శక్తిని 16 కళలకు పెంచి శక్తిని పునః ప్రతిష్ఠింపచేశారు. దాంతో దేవికి సంపూర్ణ వైభవం తిరిగి వచ్చింది. రామేశ్వర, రామలింగేశ్వర, కనకలింగేశ్వరులుగా ఆరాధింపబడే మూడు శివాలయాలు ఒకే ప్రాంగణంలో ఉండడం ఒక వింతైతే అమ్మవారికి దేశవిదేశాల్లో భక్తులుండటం ఓ ప్రత్యేకత.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



నిడమర్రు, అక్టోబరు 12, ప్రభాతవార్త : ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మలేరియా తాడేపల్లిగూడెం సబ్ యూనిట్ అధికారి వైవి.లక్ష్మణరావు అన్నారు. గురువారం మండలంలోని చిననింద్రకొలను గ్రామంలో ఆరోగ్య కార్యక్రమాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్య నియమాలు పాటించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం, నీటి నిల్వలు లేకుండా చూసుకని వారానికొకసారి డ్రైడే పాటించాలన్నారు. తద్వారా దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టవచ్చన్నారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు మంగతాయారు, దుర్గ, అంగన్‌వాడీ కార్యకర్త ధనలక్ష్మి, వలంటీర్లు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



జీలుగుమిల్లి, అక్టోబర్-12, ప్రభాతవార్త: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని వైకాపా సీనియర్ నాయకులు స్థానిక సొసైటీ అధ్యక్షులు కొల్లూరి రాంబాబు అన్నారు. మండలంలోని దర్భ గూడెం సచివాలయం పరిధిలో ఆర్.సి.యం స్కూల్ వద్ద గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ కొరస పోచమ్మ సొసైటీ అధ్యక్షులు కొల్లూరి రాంబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కార్పొరేట్ వైద్యానికి దీటుగా జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అనేక మందికి అన్ని రకాల పరీక్షలు జరిపి మెరుగైన వైద్యం అందిస్తున్నారన్నారు. ప్రతి ఒక్కరూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని కోరారు. రానున్న ఎన్నికల్లో మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వస్తారని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సున్నం ఉషారాణి, ఎంపీటీసీ లు కంచర్ల సుధారాణి, సున్నం సురేష్, నాయకులు పి జగన్ మోహన్ రెడ్డి, కే చౌదరి రెడ్డి, పైడిమర్ల దుర్గారెడ్డి, కొప్పుల వెంకన్న, కే పాండు, వివిధ శాఖల మండల అధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు .

# పితాని పరామర్శ



పెనుమంట్ర, అక్టోబర్-12, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం ఓడూరు తెలుగుదేశం పార్టీ నాయకులు చెరుకువాడ రాజు మేనత్త వేగిరాజు సూర్యకాంతం (92) ఇటీవల స్వర్గస్తులయ్యారు. ఈ నేపథ్యంలో తెలుగుదేశం పార్టీ పోలీస్ బ్యూరో సభ్యులు మరియు మాజీ మంత్రి పితాని సత్యనారాయణ వారిని మంగళవారం పరామర్శించారు. పితాని వెంట బోడపాటి దుర్గాప్రసాద్, సిర్రా బాలాజీ, కేతా మురళి, మదన్, పీతల బాబ్జి, ఇందుకూరి సాయి సుబ్బరాజు, ఇందుకూరి సుబ్బరాజు తదితరులు ఉన్నారు.

# వృద్ధునికి వీల్ చైర్ పంపిణీ



కామవరపుకోట, అక్టోబర్ 12, ప్రభాతవార్త : కామవరపుకోట మండలం జలపవారిగూడెం గ్రామానికి చెందిన గుల్లపూడి కనకం అనే వృద్ధునికి సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం వీల్ చైర్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సహాయ ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించడమే తమ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు వీరమల్ల మధుసూదనరావు, టీవీఎస్ రాజు, నిజావరపు దుర్గాప్రసాద్, గుల్లపూడి వెంకట్, సత్తెనపల్లి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 13న జగనన్నకు చెబుదాం కార్యక్రమం - కలెక్టరు పి.ప్రశాంతి



పెనుమంట్ర, అక్టోబరు-12, ప్రభాతవార్త: ఈనెల 13వ తేదీన పెనుమంట్ర మండలంలో జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం మండలంలోని బ్రాహ్మణ చెరువు నందు యంపిడివో కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించడం జరుగుతుందన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఇంచార్జ్ ఆర్డీవో, జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి, జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొంటారు. జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి తెలిపారు.

## టి సి హెచ్ ఆర్ పాలెం లో జగనన్న ఆరోగ్య సురక్ష....



లింగపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 12..... మండలం టి సి హెచ్ ఆర్ పాలెం గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఎలిమెంటరీ స్కూల్ నందు గురువారం నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా పరిషత్ సీఈవో రవికుమార్ మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని గ్రామంలోని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు వైద్య అధికారులు పరీక్ష చేస్తున్న వద్దకు వెళ్లి ప్రజలకు ఎలాగా పరీక్షలు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు ఎప్పటికప్పుడు మందులు కొరత రాకుండా చూసుకోవా లన్నారు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇటువంటి మంచి కార్యక్రమాలు చేయటం మన అందరి అదృష్టం అన్నారు అనంతరం ఐసిడిఎస్ స్టాల్స్ ను పరిశీలించారు ఈ కార్యక్రమంలో లింగపాలెం మండల వైసీపీ పార్టీ అధ్యక్షులు కొటారి మోహన్ మండల పరిషత్ ఉప అధ్యక్షులు మట్టా సురేష్ బాబు లిడ్ క్యాప్ డైరెక్టర్ సొంగ సందీప్ లింగపాలెం మండల సచివాలయాల కన్వీనర్ అన్నపనేని శాంతారావు స్థానిక సర్పంచ్ పింగుల శోభారాణి ఎంపీటీసీ పొదిల మరియమ్మ స్థానిక సర్పంచ్ బెతిన మధు ములగలంపాడు సర్పంచ్ ఇనుగంటి రాజేష్ బాబు రంగాపురం సొసైటీ చైర్ పర్సన్ రెడ్డిన శ్రీను కార్యదర్శి హరికృష్ణ ఏఎన్ఎంలు సచివాలయ ఉద్యోగులు వాలంటీర్లు పాల్గొన్నారు

# విద్యాలయాల దగ్గర పొగాకు ఉత్పత్తులు నిషిద్ధం

ఆగిరిపల్లి అక్టోబర్ 12 ప్రభాతవార్త :స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో హైస్కూలు కళాశాలలో సమీప దూరంలో ఎటువంటి దుబాకో ఉత్పత్తులు విక్రయాలు చేయరాదని ఆగిరిపల్లి ఎస్ఐ ఎన్ చంటిబాబు హెచ్చరించారు. గురువారం పొగాకు ఉత్పత్తులు అమ్మకాలు జరుపుతున్న దుకాణాలను ప్రచారీ దుకాణాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బహిరంగంగా ధూమపానం మద్యపానం చేయుచున్న 20 మంది వ్యక్తులపై కేసు నమోదు చేయడం జరిగింది అని తెలిపారు.

# నడుపల్లి లో బాబుతో నేను కార్యక్రమం



పెరవలి మండలం ప్రభాత వార్త : బాబుతో నేను అనే కార్యక్రమం లో బాగంగా నిడదవోలు నియోజకవర్గం పెరవలి మండలం నడుపల్లి గ్రామం లో క్లస్టర్ నెంబర్ - 8, యూనిట్ నెంబర్ - 33 ఇంటి ఇంటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ గురించి ప్రజలకు వివరించి అలాగే గ్రామం లో ప్రజవేదిక నిర్వహించి ప్రజల సంఘీబావం కోరిన నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ బూరుగుపల్లి శేషారావు ఈ కార్యక్రమం లో పాల్గొన్న డీసీఎంఎస్. మాజీ అధ్యక్షులు భూపతిరాజు రవివర్మ నిడదవోలు నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ మహిళ అధ్యక్షురాలు నల్లూరి పుష్పవతి ఉండ్రాజవరం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ నిడదవోలు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు నిడదవోలు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెలగన సూర్యారావు పెరవలి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అతికాల రామకృష్ణమ్మ క్లస్టర్. ఇన్ ఛార్జ్ వాకలపూడి వీర్రాజు నడిపల్లి గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు మరియు యూనిట్ ఇన్ ఛార్జ్ చిట్టూరి వెంకట నారాయణ నిడదవోలు నియోజవర్గ ఐ టిడిపి అధ్యక్షుడు అబ్బిశెట్టిసత్తిరాజు మరియూ క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్ లు, జనసేన నాయకులు, కార్యకర్తలు మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు , యువత , అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ వారిచే విద్యార్థులకు కంటిపరీక్షలు

అత్తిలి - అక్టోబర్ 12( ప్రభాత వార్త ): ప్రపంచ దృష్టి దినోత్సవం సందర్భంగా అత్తిలి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంఎం పాఠశాల విద్యార్థులు 1250 మందికి కంటి పరీక్షలు చేయించారు .పాలకొల్లు ఆర్ ఆర్ లయన్స్ కంటి ఆసుపత్రి వారు ఏర్పాటు చేసిన శిబిరాన్ని క్లబ్ అధ్యక్షుడు సింగులూరి చంద్రశేఖర్ ప్రారంభించారు .27 మందికి కళ్లజోళ్లు అవసరమని గుర్తించారు .ఇద్దరిని పాలకొల్లు ఆసుపత్రికి రిఫర్ చేసారు. క్లబ్ అధ్యక్షుడు ఉచితంగా కళ్లజోళ్లు ఇచ్చేందుకు అంగీకరించారు .కార్యక్రమం లో పాఠశాల ప్రిన్సిపాల్ మిన్నీ పుథుమన , యాతం రాంబాబు , ఉలుసు భాస్కరరావు , వర్ధినీడి శివ , పట్నాల వెంకటేశ్వరరావు , వడ్డి కొండబాబు , దొడ్డిపట్ల కోటేశ్వరరావు బి. రజని , వై .సుజాత , పి సత్యవేణి తదితరులు పాల్గొన్నారు .

# ఢిల్లీ పబ్లిక్ స్కూలు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఫీజు కట్టలేదని విద్యార్థి ధీరజ్‌ను సహచర విద్యార్థుల ముందు అవమానించి బయట నిలబెట్టిన ఢిల్లీ పబ్లిక్ స్కూలు యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డీవైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. కొయ్యలగూడెం ఢిల్లీ పబ్లిక్ స్కూలు తొమ్మిదవ తరగతి విద్యార్థి ధీరజ్ కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదుపై జంగారెడ్డిగూడెం డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో క్షేత్ర పర్యటన చేశారు. ఈ సందర్భంగా ధీరజ్‌ను స్కూలు యాజమాన్యం ఫీజు చెల్లించలేదని పరీక్షలు రాయనీయకుండా విద్యార్థులు ముందు అవమానించి బయట ఎండలో నిలబెట్టారని అక్కడ ఉన్న సహచర విద్యార్థులు తెలిపారు. ఈ విషయంలో ఢిల్లీ పబ్లిక్ స్కూలు యాజమాన్యం వైఖరి సరికాదన్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదుపై జంగారెడ్డిగూడెం ఆర్డీవో, డీఎస్పీ, సంబంధిత అధికారులు విచారణ చేసి, ఢిల్లీ పబ్లిక్ స్కూలు యాజమాన్యం, ప్రిన్సిపల్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి వెంకట్రాజు, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి యశ్వంత్ మణి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జి.సూర్యకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రజకులకు రక్షణ చట్టం అమలు చేయాలి



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : రజకులకు రక్షన చట్టం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం తాడేపల్లి వైసీపీ కేంద్ర కార్యాలయంలో ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డికి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా రజక సంఘం అధ్యక్షుడు చాటపర్తి పోసిబాబు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో సుమారు 25లక్షల మంది జనాభా కలిగిన రజకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని, నాయీ బ్రాహ్మణులకు ఇచ్చిన జీవోను సవరించి దేవాలయాల్లో రజకులకు అవకాశాలు కల్పించాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. వైసీపీ బీసీ సంఘం నాయకుడు కొలుసు మోహన్, శివ గోపీ, వేముల మహేష్, పొట్నూరి రమణ, కట్టుంగ సుబ్రహ్మణ్యం, సంపంగి నాని, చాటపర్తి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ్రమాలకు బియ్యం ప్యాకెట్లు వితరణ



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణ పరిధిలోని ఆశ్రమాలకు గురువారం బియ్యం ప్యాకెట్లు అందజేశారు. డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి షేక్ మాబు సుభాని కుమార్తె షేక్ దిల్షాద్ 8వ పుట్టిన రోజు సందర్భంగా అమ్మానాన్న దివ్యాంగుల ఆశ్రమం, సీతామహాలక్ష్మి స్వచ్ఛంద సేవా సంస్థ, అమ్మ ఆదరణ స్వచ్ఛంద సేవా సంస్థలకు బియ్యం, స్వీట్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ పౌర సమాఖ్య కార్యదర్శి వంగా గోపీ మాట్లాడుతూ పట్టణ, మండల పరిధిలోని ప్రజలందరూ చిన్న చిన్న ఫంక్షన్ కార్యక్రమాలు ఇలాంటి ఆశ్రమాల్లో ఉంటున్న వారి మధ్య జరుపుకోవడం వల్ల వారికి చేదోడుగా ఉంటుందన్నారు. షేక్ మహబూబ్ సుభానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిల్షాద్ సోదరులు అన్వర్ యోగేంద్ర, కమిటి సభ్యులు గాడి శ్రీనివాస్, ఏలియా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వరరావు మృతి సీపీఐకి తీరని లోటు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ఏపీ గిరిజన సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సోదెం వెంకటేశ్వరరావు (40) అకాల మృతి పార్టీకి తీరనిల ఓటని సీపీఐ మండల కార్యదర్శి జేవీ.రమణరాజు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఏజెన్సీ, గిరిజన ప్రాంతాల్లో గిరిజనుల పక్షాన నిలబడి ఎన్నో పోరాటాలు చేసి, వారికి భూములు రావడానికి తన వంతు కృషి చేశారాన్నరు. చిన్న వయస్సులోనే మృతి చెందడం ఎంతో బాధాకరమన్నారు. వెంకటేశ్వరరావు మృతదేహానికి రమణరాజు నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి కుంచే వసంతరావు, మండల కమిటి సభ్యుడు గొలిమే బాల ఏసు, తాళ్లూరి నాగరాజు తదితరులు ఉన్నారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత


జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని పేరంపేట గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్తలు భీమడోలు వెంకయ్య, భీమడోలు బ్రహ్మయ్య, కట్టవపొదలవారిగూడెం గ్రామ వాసి గొల్లపల్లి గంగయ్య ఇటీవల పాము కాటుకు గురై మృతి చెందారు. ఈ సందర్భంగా వారి కుటుంబాలను టీడీపీ చింతలపూడి నియోజకవర్గ యువ నాయకుడు బొమ్మాజీ అనిల్, మండల పార్టీ అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఒక్కో కుటుంబానికి రూ.5వేలు చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. అలాగే, శ్రీనివాసపురం గ్రామానికి చెందిన పులపాకుల రాజశేఖర్, పంగిడిగూడెంకు చెందిన బేతాళ సువార్త, బేతాళ ప్రసాదరావు, ముళ్లపూడి సత్యానారాయణమ్మ, లక్కవరానికి చెందిన గద్దె వెంకటసుబ్బారావు తండ్రి హనుమంతరావు మృతి చెందడంతో వారి కుటుంబాలను పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీరామకృష్ణ, ఆకుమర్తి రామారావు, రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు, నియోజకవర్గ మహిళా కన్వీనర్ చిలపరెడ్డి ఇంద్రాణి, ప్రధాన కార్యదర్శి కుక్కల మాధవరావు తదితరులు పాల్గొన్నారు.

# మానవతా ఆధ్వర్యంలో మైక్రోస్కోప్ బహుకరణ




నిడదవోలు అక్టోబర్ 12 ప్రభాతవార్త : తూర్పుగోదావరి జిల్లా మానవత నిడదవోలు శాఖ ఆధ్వర్యంలో కొప్పుల వెంకటేశ్వరరావు సీతామహాలక్ష్మి దంపతుల ఆర్థిక సహాయంతో తాడిమళ్ళ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మైక్రోస్కోప్ బహూకరించిన మానవతా సభ్యులు. కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ కాజ గంగరాజు ఉపాధ్యక్షులు శ్రీ జివియన్ కృష్ణారావు కార్యదర్శి శ్రీ ఎ.వి.రమణ విశ్రాంత ఒయన్‌జిసి అధికారి శ్రీ బయ్యే లక్ష్మణ రావు శ్రీ దారపురెడ్డి సూర్యచంద్ర రావు ముళ్ళపూడి సోమరాజు తన్నీడి బోసు, పెనుగొండ సుబ్బారాయుడు,అనంతపల్లి కృష్ణ చైతన్య, ఇ.సి.కాపకాయల సూర్యనారాయణ, ఉపాధ్యాయులు, బాలబాలికలు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం 2005 ప్రచార పత్రిక ఆవిష్కరణ



చింతలపూడి ప్రభాతవార్త అక్టోబర్ 12.: మన హక్కులకై పోరాడు సాధించు ఉద్యమ సంస్థ " వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు ఆదేశాల మేరకు, ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా అధ్యక్షుడు సయ్యద్ మీర్జాఫర్ ఆలీ ఆధ్వర్యంలో 18 వ సమాచార హక్కు చట్టం 2005 ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమాచార హక్కు చట్టం 2005 అవగాహన నిమిత్తం ప్రజలకు తెలియవలసిన సెక్షన్స్, ప్రజా సమాచార అధికారులు మరియు మొదటి అప్పి లేట్ అధికారులకు తెలియవలసిన ముఖ్య సెక్షన్స్ నమోదు పరచిన కరపత్రాలు, పోస్టర్స్, గోడ స్టిక్కర్స్ ముద్రించడమైనది , ఇట్టి కరపత్రాలను చింతలపూడి మండలం, రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయము నందు, ఉప తహశీల్దార్ " శ్రీమతి . షకీలా గారి చేతుల మీదగా ఆవిష్కరించడం జరిగినది, ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 పట్ల భారతీయ ప్రతి పౌరుడు అవగాహన పొంది చట్టమును సద్వినిగా చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం చట్టం వినియోగించుకోవాలని అని తెలిపారు, మన హక్కులకై పోరాడు సాధించు ఉద్యమ సంస్థ జిల్లా అధ్యక్షుడు సయ్యద్ మీర్జాఫర్ ఆలీ మాట్లాడుతూ, సమాచార హక్కు చట్టం 2005 అమలులోకి వచ్చి 18 సంవత్సరాలు పూర్తవుతున్న నేటికీ సమాచార హక్కు చట్టం లక్ష్యాలను చేరుకోలేదని సామాన్య ప్రజలకు అందని ద్రాక్ష గానే చట్టం మిగిలిపోయిందని అన్నారు, ఉద్యమ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు ఆధ్వర్యంలో సామాన్య ప్రజలకు సైతం సమాచార హక్కు చట్టం 2005, వినియోగదారు లక్షణ చట్టం 1986, భారతి శిక్షాస్మృతి 1860, భారతీయ సంవిధానం 1950, షెడ్యూల్ కులాలు షెడ్యూల్ తెగల ఆకృత్యాల నిరోధక చట్టం 1989, భూమి సంబంధిత శాసనములపై మరియు సందర్భంను సరముగా అనేక చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని భారతీయ చట్టాలపై అవగాహన కొరకు మరియు సమాచార హక్కు చట్టంపై అవగాహన కొరకు ఉద్యమ సంస్థ సభ్యులను సంప్రదించవచ్చునని అందు నిమిత్తముగా కరపత్రాలలో ఉద్యమ సంస్థ సభ్యుల ఫోన్ నెంబర్స్ తదితర వివరాలు నమోదు చేయడం జరిగినది అన్నారు, ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన పొందాలి అన్నది తమ ఉద్దేశమని చట్టాలపై అవగాహన పొందిన నాడు ప్రజలలో ప్రశ్నించుతత్వం అధికారులలో జవాబుదారీతనం పెంపొందుతుందని , అట్లు జరిగిన నాడు సమాజంలో వ్యవస్థలో మార్పు వచ్చి అవినీతి అదుపుదలవుతుందని ఆలీ తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఉద్యమ సంస్థ సభ్యులు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ జబీఉల్లా, షేక్ అహ్మద్ పాషా, ఉలవపుడి దీలిప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## ముగిసిన పవిత్రోత్సవాలు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో గురువారంతో పవిత్రోత్సవాలు ముగిశాయి. ఈ సందర్భంగా విశ్వక్సేన పూజ, పుణ్యాహవచనచం, కుంభ ఆరాధన ఇత్యాధి పూజా కార్యక్రమాలను ఆలయ అర్చకులు జరిపించారు. అనంతరం ఆలయ కళ్యాణ మండపంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసునికి శాంతి కళ్యాణాన్ని ఆలయ అర్చకులు నల్లూరు రవికుమారాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. వేద పండితులు పానంగిపల్లి సత్య పవన కుమారాచార్యులు బృందాన్ని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు శేష వస్త్రాలతో సత్కరించారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు.

## వైసీపీ నాయకులను కలిసిన అచ్చిరాజు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : వైసీపీ నాయకుడు మేడవరపు విద్యాసాగర్‌ను పట్టణ పార్టీ అధ్యక్షుడు చిటికెల అచ్చిరాజు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అచ్చిరాజు జంగారెడ్డిగూడెంలో పార్టీ ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై విద్యాసాగర్‌తో చర్చించారు. పార్టీ బలోపేతానికి తన వంతు సలహాలు, సూచనలు అందిస్తానని విద్యాసాగర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుమల దేవస్థానం బోర్డు డైరెక్టర్ వాసా రామకృష్ణ,రొంగల నాగేశ్వరరావు, నూకరాజు, చింతకాయల అచ్చిరాజు, చలమాల రాజేష్, కావేటి వెంకన్న, శ్రీను, కే.రాంబాబు, కంచర్ల నాగేశ్వరరావు, నౌడు శివ, చిటికెల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఛార్జీల పెంపుతో పేదలపై భారం




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : విద్యుత్ ఛార్జీల పెంపుతో పేద ప్రజలపై భారం పడి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సీపీఐ మండల కార్యదర్శి జెవీ.రమణరాజు, సీపీఎం పట్టణ కన్వీనర్ పనల సూర్యారావు అన్నారు. గురువారం జంగారెడ్డిగూడెం పొట్టిశ్రీరాములు సెంటర్‌లో వామపక్షాల ఆధ్వర్యంలో ప్రజాబ్యాలెట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాబ్యాలెట్‌కార్యక్రమానికి విశేష స్పందన లభించిందన్నారు. మొత్తం 483 ఓట్లు రాగా, వీటిలో విద్యుత్ ఛార్జీలు పెంపునకు వ్యతిరేకంగా 481 ఓట్లు, అనుకూలంగా రెండు ఓట్లువ చ్చినట్లు తెలిపారు. ఇప్పటికైనా గృహ విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, రైతులకు బిగించే స్మార్ట్ మీటర్లు ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి కుంచే వసంతరావు, మండల కమిటి సభ్యులు గొలిమే బాల ఏసు, తాళ్లూరి నాగరాజు, హనుమంతు, గట్టయ్య, సీపీఎం నాయకులు చల్లారి మాణిక్యాలరావు, వంగా గోపీ తదితరులు పాల్గొన్నారు.

## విధులు బహిష్కరించిన న్యాయవాదులు



కైకలూరు అక్టోబర్ 12 (ప్రభాతవార్త): ఏపీ బార్ కౌన్సిల్ ఇటీవల అమలు చేసిన 20 రూపాయలు స్టాంపు నిలుపుదల చేయాలంటూ కైకలూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాడెం వీర వెంకట సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం విధులు బహిష్కరించారు. 20 రూపాయల స్టాంపు అమలుతో న్యాయవాదులపై తీవ్రమైన భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అడ్వకేట్ వెల్ఫేర్ను వయసు పరిమితిని 50 సంవత్సరాల వరకు పెంచేలా చేసేలా సవరణ చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి బార్ అసోసియేషన్లోని న్యాయవాదులందరూ నిరసనలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఈనెల 11 నుండి 20 వరకు నిరవధికంగా విధులు బహిష్కరిస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఎం.ఎస్. ఎస్ రాజు జనరల్ సెక్రెటరీ బి లక్ష్మణరావు జాయింట్ సెక్రెటరీ చావలి శంకర శాస్త్రి మహిళా ప్రతినిధి ఎండి రజిమున్నీ ట్రెజరర్ జయ మంగళ గంగ ఫణీంద్ర లక్ష్మిలైబ్రరీ సెక్రెటరీ కె రమాదేవి స్పోర్ట్స్ ప్రతినిధి కే మురళి పవన్ సీనియర్ న్యాయవాదులు ఏ వెంకటరమణ కే శరత్ బాబు ఇందిరా గంగాధర్ రావు వెంకటేశ్వరరావు పి పవన్ కాంత్ డి శివప్రసాద్ కోటయ్య రవిబాబు జయప్రకాష్ సుబ్రహ్మణ్యం అలేఖ్య శ్రావణి భవాని తదితరులు పాల్గొన్నారు

## అమరావతి పత్రిక ఎడిటర్ కి మాతృవియోగం ఎంపీపీ పరామర్శ



ద్వారకా తిరుమల ప్రభాతవార్త :మండలం లోని కోడిగూడెం లోని మంగారావు ను స్వగృహానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులు పరామర్శించిన ద్వారకాతిరుమల మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత బొండడా మోహిని వెంకన్నబాబు ఈ సందర్భంగా మంగరావు కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అలాగే ఆయనతో పాటు డీసీఎంఎస్ డైరెక్టర్ జంగా వెంకట కృష్ణారెడ్డి, స్థానిక సర్పంచ్ మానుకొండ ప్రసాదరావు,మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అన్సారీ భాష , డీజే,రుద్ర సురేష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# సంక్షేమ కార్యక్రమాలను దిగ్విజయంగా అమలు చేసిన సీఎం జగన్

**నిడమర్రు, అక్టోబరు 12, ప్రభాతవార్త :** సంక్షేమ కార్యక్రమాలను దిగ్విజయంగా అమల చేసిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళ కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) అన్నారు. గురువారం ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామంలో వైఎస్సార్ జగనన్న లే అవుట్‌లో సామూహిక గృహ ప్రవేశాలు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ళ నాని మాట్లాడుతూ కరోనా విపత్కర పరిస్థితులను సైతం సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సామాజిక పెన్షన్లు, వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ రైతు భరోసా, అమ్మ ఒడి, వాహన మిత్ర తదితర పథకాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. సొంతిల్లు అనేది ఒక కుటుంబానికి జీవితం అని, అటువంటి కలను సాకారం చేసిన ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. జిల్లా కలెక్టర్ వై.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ నవరత్నాలు – పేదలందరికీ ఇళ్ళు పథకం కింద రాష్ట్రంలో అర్హత ఉన్న ప్రతీ ఒక్కరికీ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇళ్ళస్థలాల కోసం రూ. 458.63 కోట్లతో 984 ఎకరాలను సేకరించామన్నారు. పీఎంఏవై అర్బన్ కింద 83,825, పీఎంఏవై గ్రామీణ కింద 15,049 ఇళ్ళు మంజూరు చేశామన్నారు. ప్రతీ లబ్ధిదారునికి నిర్మాణ సామాగ్రిని బహిరంగ మార్కెట్ ధర కన్నా తక్కువకు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) మాట్లాడుతూ నియోజకవర్గంలో ఆరు వేల ఇళ్ళు మంజూరు కాగా, ఇప్పటి వరకు 3,500 ఇళ్ళ నిర్మానం పూర్తి చేశామన్నారు. డిసెంబరు నాటికి మరో 2500 ఇళ్ళు నిర్మిస్తామన్నరు. నవరత్నాలు ద్వారా అనేక సంక్షేమ కార్యక్రమాలకు కోట్లాది రూపాయలను లబ్ధిదారులకు పారదర్శకంగా అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. చేబ్రోలు లే అవుట్‌లో రూ.4లక్షలతో వీధి దీపాలు మంజూరు చేసిన జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్‌కు ఎమ్మెల్యే వాసుబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఇళ్ల నిర్మాణంలో కృషి చేసిన ఇంజనీరింగ్ అసిస్టెంట్ కళ్యాణి, నాగరాజు, డీఈ సోమేశ్వరరావు, ఏఈ రమాకాంత్‌లను అభినందించారు. తొలుత దివంగత నేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని మాజీ డిప్యూటీ సీఎం ఆళ్ళ నాని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, శాసన మండలి సభ్యుడు జయమంగళ వెంకటరమణ, దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి, డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, టీటీడీ బోర్డు సభ్యులు పెదబాబు, ఎంపీపీ ఘంటా శ్రీలక్ష్మి, జెడ్పీటీసీ కొరిపల్లి జయలక్ష్మి, సర్పంచ్ రాంధే లక్ష్మిసునీత, ఎమ్పీటీసీ సభ్యులు రాయి లక్ష్మి, నాగమణి, హౌసింగ్ ఇన్‌ఛార్జ్ పీడీ డాక్టర్ ఆర్.విజయరాజు తదితరులు పాల్గొన్నారు.



# బువ్వనపల్లి సచివాలయం వద్ద ధర్నా

**నిడమర్రు, అక్టోబరు 12, (ప్రభాతవార్త) :** మండలంలోని బువ్వనపల్లి గ్రామసచివాలయం వద్ద గురువారం ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఉపాధి హామీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గవర సత్యనారాయణ తెలిపారు. ఉపాధి హామీ కూలీలకు రెండు పూటలా పని విధానం రద్దు చేయాలని, కార్మికులకు పనిచేసే చోట కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. అనంతరం సచివాలయ కార్యదర్శి విజయకుమార్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కోసూరి శ్రీను, ఏటుకూరు సత్యనారాయణ, సంకు ధర్మయ్య, గుడ్ల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# లక్కవరంలో జగనన్న ఆరోగ్యసురక్ష కార్యక్రమం

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం మండలం లక్కవరం గ్రామంలో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గెల్లా వెంకటరమణ అధ్యక్షతన జరిగిన సభలో జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరూ ఆరోగ్యవంతులుగా ఉండాలనే సంకల్పంతో జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని ప్రారంభించారన్నారు. ప్రతీ ఒక్కరూ ఈ శిబిరాలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ అధ్యక్షుడు వామిశెట్టి హరిబాబు, గ్రామ కమిటి అధ్యక్షుడు నిమ్మ గుర్నాథరెడ్డి, తహసీల్దార్ స్లీవ జోజి, ఎంపీడీవో కే.విజయప్రసాద్, నాయకులు నిమ్మ రామకృష్ణ, దల్లి నాగేశ్వరరావు (మెంబర్), నిమ్మ శ్రీదేవి, వందనపు సూర్యప్రకాశరావు, మల్లెలి సూర్యారావు, సొసైటీ ప్రెసిడెంట్ బడి దుర్గారావు, చిట్టిబొమ్మ శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# దీపావళి లైసెన్స్ మంజూరుకు దరఖాస్తు ఆహ్వానం : ఆర్డీఓ ఖాజావలి

ప్రభాతవార్త-ఏలూరు : దీపావళి పండుగ సందర్భంగా ఏలూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని మండలాల్లో తాత్కాలికంగా దీపావళి బాణాసంచా సామాగ్రిని అమ్ముకొనుటకు తాత్కాలిక లైసెన్స్ కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు ఏలూరు రెవిన్యూ డివిజనల్ అధికారి ఎన్.ఎస్.కె. ఖాజావలి గురువారం తెలిపారు. దరఖాస్తు చేసుకొనే వారు అక్టోబరు 13 నుండి అక్టోబరు 31వ తేదీలోపు ఏలూరులోని రెవిన్యూ డివిజనల్ అధికారివారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటు దరఖాస్తుదారుని ఆధార్ కార్డ్, పాన్ కార్డ్, చలానా ఒరిజినల్ మరియు దరఖాస్తుదారుడు తప్పనిసరిగా జిఎస్టి చెల్లించి దీనిని జతపరచాలన్నారు. సదరు లైసెన్స్ మంజూరు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు, ఉత్తర్వులను అనుసరించి లైసెన్సులు మంజూరు చేయబడునని తెలియచేశారు.



## అక్టోబరు 16 నుంచి నవంబరు 10వ తేదీ వరకు ఈవిఎంల పరిశీలన : జెసి లావణ్య వేణి

**-ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రెండంచెల భద్రత సమక్షంలో తొలిదశ తనిఖీ ప్రక్రియ**

ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాకు వచ్చిన ఓటింగ్ యంత్రాలకు తొలిదశ తనిఖీ ప్రక్రియను ఈనెల 16వ తేదీ నుండి నవంబరు 10వ తేదీ వరకు పరిశీలన చేయడం జరుగుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తెలిపారు. గురువారం కలెక్టరేట్ లోని గౌతమి సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కొత్త ఓటింగ్ యంత్రాల పరిశీలనపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఓటింగ్ యంత్రాల పరిశీలన ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు జరుగుతుందని తెలిపారు.

# అభిమన్యుడుకు ఘన నివాళి

జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా ఫౌండేషన్ ఏర్పాటు చేసి వారి కుటుంబ సభ్యులు చేస్తున్న సేవా కార్యక్రమాలే అభిమన్యుడుకు నిజమైన నివాళి అని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయ చౌదరి అన్నారు. గురువారం పోలవరం మండలం పాత పట్టిసీమ గ్రామంలో బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి కృషి చేసిన దాకే అభిమన్యుడు 16వ వర్థంతి వేడుకలకు గారపాటి చౌదరి హాజరై అభిమన్యుడు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం దాకే ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వ్యాస్ నరేష్, సుధీర్‌కుమార్ వృద్ధులకు చీరలు, యువకులకు వాలీబాల్ కిట్లను గారపాటి చౌదరి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాస్, బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు బొల్లిన నిర్మల కిషోర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు చౌటుపల్లి విక్రమ్ కిషోర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొరగం వెంకటలక్ష్మి, మల్లిపూడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.


**BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC) RANGA REDDY REGION :: HYDERABAD.**
**Case No. 320/MSEFC/2023**
Dispute Between:
**M/s. SRI VINAYAKA CORES & TUBES,** 3-1-171, Plot No.15, Road No.3, L B Nagar, Goutham Nagar, Hyderabad Pincode-500035 ...CLAIMANT
Vs
**M/s. Sri Srinivasa Spintex India Limited,** D.No.8-104 & 105, K.N. Road, Peddatadepalli (V), Tadepalligudem, West Godavari Dist, AP Pin- 534101. ...RESPONDENT
**NOTICE**
The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Conciliation as per MSMED Act of 2006. Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex (IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District -Pin code-501510 on **21.10.2023 at 2.30 PM.** In case of non-compliance, the said claim will be decided on merits by Council.
**//BY ORDER OF THE CHAIRMAN MSEFC: RANGA REDDY//**

**BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC) RANGA REDDY REGION :: HYDERABAD.**
**Case No. 321/MSEFC/2023**
Dispute Between:
**M/s. SRI. DHANALAKSHMI PAPER CONES,** 3-1-171, Plot No.15, Road No.3, L B Nagar, Goutham Nagar, Hyderabad Pincode-500035 ...CLAIMANT
Vs
**M/s. Sri Srinivasa Spintex India Limited,** D.No.8-104 & 105 K.N. Road, Peddatadepalli (V), Tadepalligudem, West Godavari Dist, AP Pin- 534101. ...RESPONDENT
**NOTICE**
The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Conciliation as per MSMED Act of 2006. Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex (IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District -Pin code-501510 on **21.10.2023 at 2.30 PM.** In case of non-compliance, the said claim will be decided on merits by Council.
**//BY ORDER OF THE CHAIRMAN MSEFC: RANGA REDDY//**

**BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC) RANGA REDDY REGION :: HYDERABAD.**
**Case No. 318/MSEFC/2023**
Dispute Between:
**M/s. SRI DHANALAKSHMI PAPER CONES,** 3-1-171, Plot No.15, Road No.3, L B Nagar, Goutham Nagar, Hyderabad Pincode-500035 ...CLAIMANT
Vs
**M/s. Sri Srinivasa Spintex India Limited,** D.No.8-104, K.N. Road, Peddatadepalli (V), Tadepalligudem (M), West Godavari Dist. AP Pin-534101. ...RESPONDENT
**NOTICE**
The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Conciliation as per MSMED Act of 2006. Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex (IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District -Pin code-501510 on **21.10.2023 at 2.30 PM.** In case of non-compliance, the said claim will be decided on merits by Council.
**//BY ORDER OF THE CHAIRMAN MSEFC: RANGA REDDY//**

**BEFORE THE MICRO & SMALL ENTERPRISES FACILITATION COUNCIL (MSEFC) RANGA REDDY REGION :: HYDERABAD.**
**Case No. 319/MSEFC/2023**
Dispute Between:
**M/s. SRI VINAYAKA CORES & TUBES,** 3-1-171, Plot No.15, Road No.3, L B Nagar, Goutham Nagar, Hyderabad Pincode-500035 ...CLAIMANT
Vs
**M/s. Sri Srinivasa Spintex India Limited,** D.No.8-104 & 105, K.N. Road, Peddatadepalli (V), Tadepalligudem, West Godavari Dist, AP Pin- 534101. ...RESPONDENT
**NOTICE**
The above named Claimant had filed Reference and statement of claim against the Respondent for recovery of dues by statutory Conciliation as per MSMED Act of 2006. Respondent failed to comply with previous notices. Hence, this final notice requires Respondent to make his personal appearance before Facilitation Council located at GM DIC, S-31, Second Floor, Integrated District Offices Complex (IDOC), Collectorate, Ranga Reddy District, located in Kongarkalan (V), Ibrahimpatnam (M), Ranga Reddy District -Pin code-501510 on **21.10.2023 at 2.30 PM.** In case of non-compliance, the said claim will be decided on merits by Council.
**//BY ORDER OF THE CHAIRMAN MSEFC: RANGA REDDY//**


# జిల్లాలో జగనన్న ఇళ్ల ప్రగతిలో ఉంగుటూరు

## ప్రథమ స్థానం : కలెక్టర్ వెంకటేష్

ప్రభాతవార్త-ఏలూరు/ఉంగుటూరు : జగనన్న ఇళ్ల నిర్మాణాల ప్రగతిలో ఉంగుటూరు నియోజకవర్గం జిల్లాలో ప్రథమ స్థానంలో ఉందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ కితాబు ఇచ్చారు. ఉంగుటూరు మండలం చేబ్రోలులో గురువారం జగనన్న ఇళ్ళ గృహప్రవేశాల కార్యక్రమంలో ప్రజాప్రతినిధులతో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అక్కడి ఇళ్ల నిర్మాణ ప్రగతిని పరిశీలించి, ఇళ్ల నిర్మాణ ప్రగతిలో ఉంగుటూరు నియోజకవర్గాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపిన శాసనసభ్యులు పుప్పాల వాసుబాబును కలెక్టర్ అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ఉంగుటూరు నియోజకవర్గంలోని నిరుపేదలకు 5700 జగనన్న ఇళ్ళు మంజూరు చేశామని, వాటిలో 50 శాతానికి పైగా 3300 ఇళ్ల నిర్మాణాలను పూర్తిచేసి, ఉంగుటూరు నియోజకవర్గాన్ని జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిపారన్నారు. శాసనసభ్యులు ప్రత్యేక శ్రద్ధ కారణంగానే ఇది సాధ్యమైనదన్నారు. జగనన్న ఇళ్ల కాలనీల లేఔట్ లకు అనుమతి లభించిన దగ్గరనుండి కాలనీలో నిర్మాణానికి అవసరమైన రోడ్డు, నీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల కల్పన పనులను దగ్గరుండి చేయించారన్నారు. ఇళ్ల నిర్మాణ పనులలో శాసనసభ్యులు పుప్పాల వాసుబాబు చూపించిన శ్రద్ధ అభినందనీయమైనదన్నారు. అంతేకాక నియోజకవర్గానికి మరో 6 వేల జగనన్న ఇళ్ళు కావాలని కోరుతున్నారని, ఇందుకు సంబంధించి ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపామని కలెక్టర్ చెప్పారు.



# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించే ప్రసక్తి లేదు : కమిషనర్ హెచ్చరిక

ప్రభాతవార్త-ఏలూరు : విధుల్లో సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తే సహించే ప్రసక్తే లేదని ఏలూరు నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ హెచ్చరించారు. గురువారం కమిషనర్ నగరంలోని పలు ప్రాంతాలను ఆకస్మిక తనిఖీ చేయడంతో పాటు సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా ఉదయం ఐదు గంటలకు చేపల చెట్టు సెంటర్ వద్ద పారిశుధ్య కార్మికుల హాజరు నమోదు, మున్సిపల్ కార్యాలయంలో పారిశుధ్య కార్మికుల హాజరును తనిఖీ చేశారు. అనంతరం నగరపాల సంస్థ కార్యాలయంలో సిబ్బంది పనితీరు తెలుసుకునేందుకు ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ ను పరిశీలించి పనితీరు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా క్షేత్రస్థాయిలో ఎమినిటీ సెక్రటరీలు, పరిపాలన కార్యదర్శులు వసూలు చేస్తున్న ఇంటి పన్ను, కుళాయి పన్నులను అడిగి తెలుసుకున్నారు. అలాగే పర్యావరణ కార్యదర్శులు చేస్తున్న క్లాప్ యూజర్ చార్జీలు వసూలును వీడియో కాల్ ద్వారా పరిశీలించి క్షేత్రస్థాయి సిబ్బందికి సూచనలు, సలహాలు అందించారు. అనంతరం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమ ప్రాముఖ్యతను ప్రజలకు వివరించారు. తర్వాత 48వ డివిజన్ లో ప్రారంభమైన జిజిఎంపి కార్యక్రమంలో కమిషనర్ వెంకటకృష్ణ పాల్గొన్నారు.



# ఉత్సాహపూరిత వాతావరణంలో

# వైఎస్ఆర్ జగనన్న కాలనీలో గృహ ప్రవేశాలు

## -చేబ్రోలులో వైఎస్ఆర్.జగనన్న లేఅవుట్ లో సామూహిక గృహ ప్రవేశాలు



ప్రభాతవార్త-ఏలూరు/ఉంగుటూరు :ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలం చేబ్రోలులో వైఎస్ఆర్ జగనన్న కాలనీలో ఆనందోత్సాహాలతో గురువారం సామూహిక గృహ ప్రవేశాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని), జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ, ఉంగుటూరు శాసన సభ్యులు పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు), దెందులూరు శాసన సభ్యులు కొఠారి అబ్బయ్యచౌదరి, డిసిఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, టిటిడి బోర్డు సభ్యులు పెదబాబు, ఎంపిపి గంటా శ్రీలక్ష్మి, జెడ్పిటిసి కొరిపల్లి జయలక్ష్మి, సర్పంచ్ రాందే లక్ష్మీ సునీత, ఎంపిటిసి సభ్యులు రాయి లక్ష్మి, మనసాల నాగమణి, హౌసింగ్ ఇన్ చార్జి పిడి డా. ఆర్. విజయరాజు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(నాని) ఆవిష్కరించారు. ఉంగుటూరు శాసన సభ్యులు పుప్పాల శ్రీనివాసరావు(వాసుబాబు) అధ్యక్షత వహించిన కార్యక్రమంలో కాకినాడ జిల్లా సామర్లకోట నుంచి వర్చువల్ విధానంలో ముఖ్యమంత్రి సందేశాన్ని అందరూ వీక్షించారు. ఈ సందర్భంగా మాజీ ఉప ముఖ్యమంత్రి ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(నాని) మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అనేక ఇబ్బందులు వున్నప్పటికీ పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ద్విగ్విజయంగా అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. కరోనా తదితర విపత్కర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొని ప్రజలకిచ్చిన మాటను నిలబెట్టుకుంటూ సామాజిక పెన్షన్లు, వైఎస్ఆర్ చేయూత, వైఎస్ఆర్ రైతు భరోసా, అమ్మఒడి, వాహన మిత్ర, వైఎస్ఆర్ సున్నావడ్డి, వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేసిందన్నారు. సొంతఇల్లు అనేది ఒక కుటుంబానికి జీవితం అని అటువంటి కలను సాకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేద కుటుంబాలకు రాష్ట్ర వ్యాప్తంగా 30.75 లక్షల ఇళ్ల స్థలాలను అందించడమే కాకుండా నవరత్నాలు-పేదలందరికి ఇళ్లకింద శరవేగంగా సుమారు 22 లక్షల ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. తొలిదశలో 5 లక్షల ఇళ్లను ఈరోజు ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందన్నారు. సరైన గృహవసతి లేక ఇబ్బంది పడుతున్న పేదప్రజలు గౌరవ ప్రధంగా జీవించే అవకాశం రాష్ట్ర ప్రభుత్వం కలిగించిందన్నారు. గత ప్రభుత్వాలు అసాధ్యమన్న ఎన్నో కార్యక్రమాలను సుసాధ్యంచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో ఇప్పటికే 6 వేల కుటుంబాలకు ఇళ్లస్థలాలు ఇచ్చారని, మరో 6 వేల మంది ఇళ్ల స్థలాలు ఇళ్లకోసం ఎదురు చూస్తున్నారని స్థానిక శాసన సభ్యులు పుప్పాల వాసుబాబు తెలియపరిచారని వీటిని కూడా త్వరలో మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పడం జరిగిందన్నారు. ఉంగుటూరు నియోజకవర్గంలో ఇళ్ల నిర్మాణంలో జిల్లాలో ప్రథమంలో ఉండటం ఎమ్మెల్యే వాసుబాబు సమర్థతకు నిదర్శనమన్నారు. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల కుటుంబాల సొంతఇంటి కలను ఈరోజు నిజం చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్మోహన్ రెడ్డిగారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానన్నారు. ఏలూరు జిల్లాలో ఇళ్ల స్థలాల కోసం రూ. 458.63 కోట్లతో 984 ఎకరాలను సేకరించడం జరిగిందన్నారు. కొల్లేరు ప్రాంతంలో నివాస స్థలం కొరత ఉందని ఈ ప్రాంత ప్రజలను దృష్టిలో ఉంచుకొని వారి ఇళ్ల స్థలాల మంజూరుకు న్యాయంచేసే అంశంపై పరిశీలన చేయాలన్నారు. కొల్లేరు ప్రాంతంలో భూమి దిగుబడే అవకాశం ఉన్నందున ఇళ్లస్థలాన్ని నాలుగు అడుగుల నుంచి 8 అడుగుల వరకు మెరక చేసుకొనేందుకు అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ కు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలుతెలిపారు. ఈ కార్యక్రమంలో ఉంగుటూరు నియోజకవర్గంలోని పలువురు ఎంపిపిలు, జెడ్పిటిసిలు, వైఎస్ఆర్ సిపి నాయకులు, ఎంఆర్డి బలరాం, ఘంటా ప్రసాదరావు, దొంతంశెట్టి సత్యనారాయణ, ఏలూరు ఆర్డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, డ్వామా పిడి పి. రాము, ఎపిఇపిడిసిఎల్ ఎస్ఇ పి. సాల్మన్ రాజు, జిఎస్ డబ్ల్యూ నోడల్ అధికారి రమణ, తహశీల్దార్ ఏవి రమణరావు, ఎంపిడిఓ ప్రేమాన్విత, తదితరులు పాల్గొన్నారు.



# వైస్సార్ కాంగ్రెస్ లోకి చేరిక

అత్తిలి -అక్టోబర్ 12( ప్రభాత వార్త ): తణుకు వైయస్సార్ పార్టీ కార్యాలయం వద్ద మంత్రి కారుమూరి వెంటనే వెంకట నాగేశ్వరావు సమక్షంలో బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ గుమ్మాపు రాజశేఖర్ వైఎస్ఆర్సిపిలో చేరారు. ఆయన ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులుగా గతంలో పనిచేసే ఉన్నారు. బీఎస్ఎన్ఎల్ స్టేట్ అడ్వైజర్ గాను ఆల్ ఇండియా ఎస్సీ వెల్ఫేర్ అడ్వైజర్ గా పనిచేశారు .బిఎస్ఎన్ఎల్ కార్పొరేట్ ఆఫీస్ లో ఎస్సీ సెల్ లో అసిస్టెంట్ లైసెన్స్ ఆఫీస్ లో కూడా పనిచేశారు. ఈ కార్యక్రమంలో తణుకు నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు న్యాయవాది పొట్ల సురేష్, వైఎస్ఆర్ పార్టీ తణుకు మండల అధ్యక్షులు బోడపాటి వీర్రాజు, జక్కం శెట్టి రాజేంద్రప్రసాద్, గంటా నాగరాజు, ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.



# అన్న కాంటీన్ వద్ద 394 వ రోజు అన్నదానం



అత్తిలి – అక్టోబర్12( ప్రభాత వార్త ):తణుకు మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో అత్తిలి మండల టిడిపి కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న అన్నకాంటీన్ 394 వ రోజు కు చేరుకుంది. అత్కురు బ్రహ్మానందం సువర్ణాంబ యజ్ఞ సత్యనారాయణ , దివ్య శివకుమారి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యుల సహకారంతో అన్న కాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అత్తిలి మండల టీడీపీ అధ్యక్షుడు ఆనాల ఆధినారాయణరావు,మాజీ ఎఎంసి చైర్మన్ పోలిశెట్టి చంటి, పోలిశెట్టి రంగారావు, పూతినీడి శ్రీనివాస్ , మారిశెట్టి శ్రీను ,ఆల్తి సత్యనారాయణ , బోడపాటి సూర్యచంద్రరావు , కొరిపల్లి ప్రసాద్ , వర్రి శ్రీనివాసరావు , దాసరి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని మృతి చెందిన యువకుడి మృతదేహం

కాళ్ల, అక్టోబర్ 12, (ప్రభాతవార్త ): మోటార్ బైకును లారీ ఢీకొట్టడంతో మోటారు సైకిల్ పై ఉన్న యువకుడు అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని సిసలిలో జరిగింది. కాళ్ల కొత్తపేట కాలనీకి చెందిన గుడాల ప్రవీణ్ కుమార్ (23) అతని స్నేహితుడు పాకెర్ల ప్రసంగి కలసి గురువారం మోటార్ సైకిల్ పై భీమవరం వెళ్లి తిరిగి కాళ్ళ వస్తుండగా సీసలి బంగాళీ పేట దగ్గరకి వచ్చు సరికి భీమవరం నుండి జువ్వలపాలెం వైపు వస్తున్న లారీ డ్రైవర్ తన లారీ ని అతి వేగం గా అజాగ్రత్తగా, నిర్లక్ష్యం గా నడిపి మోటార్ సైకిల్ ని ఢీ కొట్టడంతో మోటార్ సైకిల్ నడుపుతున్న గుడాల ప్రవీణ్ అక్కడికక్కడే మృతి చెందినట్లు అతని వెనుక కూర్చున్నయువకునకు గాయాలు కాగా 108 అంబులెన్సు లో భీమవరం హాస్పిటల్ కి తీసుకుని వెళ్లినట్లు మృతుని తండ్రి గుడాల యేసుపాదం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాళ్ళ పోలీస్ స్టేషన్ ఎస్సై .వి. ఎస్ . వి. భద్రరావు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఆరు దశాబ్దాల నాటి స్వంత ఇంటి సాకారం : మరిపే అయ్యప్ప, నాగమణి దంపతులు



ప్రభాతవార్త-ఏలూరు/ఉంగుటూరు : ఆరు దశాబ్దాల నాటి తన స్వంత ఇంటి కల నేటితో నెరవేరిందని జగనన్న ఇల్లు లబ్ధిదారుడు మరిపే అయ్యప్ప తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఉంగుటూరు మండలం చేబ్రోలులో గురువారం జగనన్న ఇళ్ళ గృహప్రవేశాల సంబరాలలో జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి వారి ఆనందంలో వీరు కూడా పాలు పంచుకున్నారు. జగనన్న ఇంటిని పొందిన మరిపే అయ్యప్ప, నాగమణి దంపతుల ఇంటిని మాజీ ఉప ముఖ్యమంత్రి శాసనసభ్యులు ఆళ్ళ కాళీకృష్ణ శ్రీనివాస్ (నాని) సందర్శించి, గృహప్రవేశం, సత్యనారాయణ వ్రతం కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ దంపతులు ఆనందం వర్ణనాతీతం. తనకు 70 సంవత్సరాలని, తన చిన్నతనం నుండి స్వంత ఇల్లు కలిగి ఉండాలన్నది తన కల అని, పేదరికం కారణంగా తన కల నెరవేరలేదన్నారు. ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా తమకు న్యాయం చేయలేదని, జగనన్న ప్రతీ పేదవాడి కల నెరవేర్చేందుకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. తనలాంటి పేదవారందరికీ స్వంత ఇల్లు తీరని కల అని, తన లాంటి పేదల స్వంత ఇంటి కలను నెరవేర్చిన ఘనత జగనన్నకు దక్కుతుందని అయ్యప్ప ఆనందభాష్పాలతో చెప్పారు. జగనన్నది మాటల ప్రభుత్వం కాదు, చేతల ప్రభుత్వం అన్నది, నియోజకవర్గంలో ఇల్లు పొందిన ప్రతీ లబ్ధిదారుడు చెబుతాడన్నారు.

# ఎక్కువ గంటలు మేకప్ ఉండాలంటే..

పండుగలూ, వేడుకలప్పుడు హడావుడి ఎక్కువ. దీంతో శరీరానికి చెమట పట్టి మేకప్ కరిగిపోయే అవకాశం ఉంది. ముఖ్యంగా జిడ్డుచర్మ తత్వం ఉన్న వారిలో ఈ సమస్య మరింత ఎక్కువగా ఉంటుంది. ఇటువంటి వారికి ఎక్కువ గంటలు మేకప్



చెక్కుచెదరద్దంటేతీసుకోవాల్సిన జాగ్రత్తలను నిపుణులు చెబుతున్నారిలా...

రసాయనాల్లేని లిక్విడ్ ఫేస్‌వాష్‌తో ముఖాన్ని ముందుగా శుభ్రపరచుకోవాలి. అప్పటికే శుభ్రం చేసుంటే గనుక, రోజ్‌వాటర్ క్లెన్సర్‌ను ముఖానికంతికీ స్ప్రే చేసి దూది ఉండతో మృదువుగా తుడవాలి. ఇలా చేసినప్పుడు ముఖంపై ఎక్కడైనా మురికి ఉంటే దూరమవుతుంది. మేకప్‌కు ముందుగా ముఖచర్మం పరిశుభ్రంగా ఉండటం తప్పనిసరి. ఆ తర్వాత ఐస్‌క్యూబ్స్‌తో ముఖాన్ని మృదువుగా రుద్ది ఆరనిస్తే ముఖం తాజాగా కనిపిస్తుంది.

**ప్రైమర్ ..** జిడ్డు చర్మం ఉన్నవారికి ప్రైమర్‌గా కలబంద గుజ్జునుంచి ఫలితాన్నిస్తుంది. ఎక్కువసేపు మేకప్ చెరగకుండా ఉంచగలుగుతుంది. ముఖానికి మృదువుగా కలబంద గుజ్జుఇ ప్రైమర్‌గా రాసి అయిదునిమిషాలు ఆరనివ్వాలి. లేదంటే బేబి మాయిశ్చరైజర్ రాసుకున్నా మంచిదే. రెండు చుక్కలు అరచేతిలో వేసుకొని ముఖంపై రాసి మృదువుగా మర్దన చేసి రెండు నిమిషాఉల ఆరనిస్తే పూర్తిగా చర్మంలో ఇంకుతుంది.

**ఫౌండేషన్ :** జిడ్డు చర్మతత్వానికి సరిపోయేలా, అలాగే శరీరవర్ణానికీ తగ్గట్లుగా ఫౌండేషన్‌ను ఎంపిక చేసుకోవాలి. లిక్విడ్ ఫౌండేషన్ రెండు మూడు చుక్కల్ని తీసుకుని వేళ్లతో ముఖమంతా రాసుకోవాలి. అది ఆరాక కాంపాక్ట్ పౌడర్‌ను లైట్‌గా అద్దాలి. హైలైటర్‌దతో చెక్కిళ్లు, ముక్కు, చివరి, గడ్డంపై తీర్చిదిద్దితే మెరిసిపోతుంది.

**కంటికి,...** కనురెప్పలను విశాలంగా కనిపించేలా చేయడానికి ముందుగా కాస్తంత ప్రైమర్‌ను రాసుకోవాలి. ఆపై బ్రష్‌తో ఐషాడో వేయాలి. మీరెందుకున్న దుస్తుల్ని బట్టి, చర్మ ఛాయకి నప్పేలా ఈ రంగుల్ని ఎంచుకోవాలి. ఆపైన కనుబొమలను పెన్సిల్‌తో లైనింగ్ చేసి బ్రష్ చేయాలి. కంటికి కాటుక దిద్దిన తర్వాత కనురెప్పలు ఒత్తుగా కనిపించడానికి మస్కారా వేయాలి. ఆపై ఎండు నిమిషాలు ఆరనిస్తే చాలు కళ్లు ఆకర్షణీయంగా కనిపిస్తాయి.

**అధరాలను..** పెదవులకు లిప్‌స్టిక్ వేయడానికి ముందుగా లిప్‌బామ్ రాయాలి. రాత్రి సమయాల్లో ముదురు వర్ణాలను ఎంచుకుంటే మేలు. దుస్తులకు తగినట్లు ముఖాన్ని ఆకర్షణీయంగా కనిపించేలా చేఆస్తయి. పండగ కళ ముఖ్యంలో కనిపించాలంటే ఆరేడ గంటల నిద్ర, ఏడు గ్లాసుల నీరూ తాగితే చాలు. ❑

# వేల మంది మహిళా మేస్త్రీల్ని తయారుచేసి..



భవన నిర్మాణ రంగంలో మేస్త్రీలంటే పురుషులే కనిపిస్తారు. ఇందులో మహిళలు భాగమైనా..కొన్ని రకాల కూలీ పనులకే పరిమితమవుతారు. కానీ ఝార్ఖండ్ రాష్ట్రంలో సుమారు 50 వేలకు పైగా రాణీ మేస్త్రీలు/ మహిళా మేస్త్రీలున్నట్లు ప్రపంచ బ్యాంకు ఇటీవలే ఓ నివేదికను విడుదల చేసింది. నిజానికి ఈ మహా యజ్ఞం ప్రారంభమైంది. మాత్రం అక్కడి ఉదయ్‌పురకు చెందిన సునీతా దేవి చేతుల మీదుగానే! తమ గ్రామాలను 'నిర్మల్' గ్రామాలుగా మార్చడమే లక్ష్యంగా పెట్టుకున్న ఆమె.. తోటి మహిళల్లో చైతన్యం కలిగిస్తూ ఇంటింటికీ టాయిలెట్లు కట్టడం ప్రారంభించింది. ఈ ఐదారేళ్లలో తన లక్ష్యం నెరవేరడమే కాదు. వేలాది మంది రాణీ మేస్త్రీల్ని తయారుచేసి 'నారీ శక్తి' పురస్కారం కూడా అందుకుంది. చేయీ చేయీ కలిపితే మనకు అసాధ్యం కానిదంటూ ఏదీ ఉండదని నిరూపిస్తోన్న ఈ రాణీ మేస్త్రీ గూర్చి తెలుసుకుందాం.

'స్వచ్ఛ భారత్ అభియాన్'లో భాగంగా ప్రభుత్వం దేశంలోని ప్రతి గ్రామాన్నీ బహిరంగ మల విసర్జన లేని 'నిర్మల్ గ్రామంగా మార్చాలని కంకణం కట్టుకుంది. అయితే చాలా ప్రాంతాల్లో వంద శాతం ఈ పథకం అమలైందని నివేదికలు వెల్లడిస్తున్నా.. క్షేత్రస్థాయిలో పరిస్థితులు ఇందుకు భిన్నంగా ఉన్నాయంటున్నారు స్థానికులు. ఈ క్రమంలో ఈ లక్ష్యాన్ని నెరవేర్చడంలో తానూ భాగస్వామురాలు కావాలనుకుంది సునీత.

**పురుషుల ముందుకు రాకపోవడంతో....** అయితే అప్పటిదాకా బహిరంగ మలవిసర్జనకు అలవాటుపడిన వారు. ఒక్కసారిగా టాయిలెట్లను వినియోగించుకోవడమంటే అసౌకర్యంగా ఫీలవుతారు. కాబట్టి ముందుగా వారి మనసులోని ఈ ప్రతికూల భావనను తొలగించాలనుకుంది సునీత. ఈ క్రమంలోనే బహిర్భూమికి వెళ్లడం వల్ల తలెత్తే సమస్యలు, లాయిలెట్లను వినియోగించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలతో పాటు ఆరోగ్యం పరిశుభ్రత. తదితర విషయాలపై తమ గ్రామ ప్రజల్లో అవగా హన పెంచిందామె. ఈ ప్రయత్నమే టాయిలెట్ల నిర్మాణంలో స్థానిక మహిళలు ముందుకొచ్చేందుకు దోహదం చేసిందంటోంది రాణీ మేస్త్రీ.



స్వచ్ఛ భారత్ అభియాన్ పథకంలో భాగంగా మా గ్రామంలో టాయిలెట్ల నిర్మాణం కోసం పురుష మేస్త్రీలకు ప్రత్యేక శిక్షణ ఇవ్వడానికి ఓ బృందం ఇక్కడికి వచ్చింది. అయితే అందుకు ఒక్కరూ ముందుకు రాలేదు. ఎందు కంటే ఇది చాలా చిన్న పని అని.. పైగా సంపాదన కూడా తక్కువగా ఉంటుం దన్న ఉద్దేశంతో రాజు మేస్త్రీలు ఆసక్తి చూపలేదు. దాంతో మా గ్రామ పంచాయితీ వలంటీర్ల కోసం వెతకడం ప్రారభించింది. దాంతో నేను శిక్షణ తీసుకుంటానని ముందుకొచ్చాను. 2016-17లో శిక్షణ పూర్తయ్యాక టాయిలెట్ల నిర్మాణం ప్రారం భించా.. వీటి వినియోగం, పరిశుభ్రత, ఆరో గ్యం.. వంటి విషయాల్లోనూ మహిళలకు అవగా హన కల్పించడంతో.. మేమూ ఈ పని నేర్చుకుంటామంటూ చాలామంది ముందుకొచ్చారు.అంటోంది సునీత.

**ఆ భావనను దూరం చేసి...** ఇంటింటికీ వెళ్లి మహిళల్లో చైతన్యం కలిగించి.. వారికి టాయిలెట్ల నిర్మాణంలోని మెలకువల్ని నేర్పించింది. సునీత అలా వీరంతా ఓ స్వయం సహాయక బృందంగా ఏర్పడ్డారు. తొలి దశలో సుమారు 300 మంది మహిళల్ని రాణీ మేస్త్రీలుగా తీర్చిదిద్దిన ఆమె. వారి సహాయంతో 1500లకు పైగా టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేసింది. అలా ఆమె సేవల్ని గుర్తించిన భారత ప్రభుత్వం 2018లో 'నారీ శక్తి పురస్కారం'తో సత్కరించింది. మేస్త్రీ పని పురుషులలే చేయా లన్న భావన చాలామందిలో ఉంది. అందుకే నేను టాయిలెట్ల నిర్మాణం మొదలుపెట్టిన సమయంలో మా గ్రామంలోని కుటుంబా లన్నీ మహిళల్ని ఈ పనిలోకి పంపించడానికి నిరాకరించాయి. కానీ, ఇంటింటికీ వెళ్లి వారిని ఒప్పించా. టాయిలెట్ల వినియోగం వల్ల కలిగే ప్రయోజాలను అవగాహన కల్పించా. దాంతో చాలామంది మహిళలు ఈ పనిలోకి పంపించడానికి నిరాకరించాయి. కానీ, ఇంటింటికీ వెళ్లి వారిని ఒప్పించా. టాయిలెట్ల వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కల్పించా. దాంతో చాలా మంది మహిళలు ఈ పనిలో చేరడం ప్రారంభించారు. ఇప్పుడు మా గ్రామంలోని ప్రతి ఇంటికీ ఓ టాయిలెట్ ఉంది. ఇలా మా ఊరు వంద శాతం వ్యక్తిగత మరుగుదొడ్లు ఉన్న 'నిర్మల్ గ్రామం'గా మారిందంటోన్న సునీత. ఆపై చుట్టుపక్కల గ్రామాల్లోనూ మహిళల్ని ఒప్పించి.. వారినీ రాణీ మేస్త్రీలుగా తీర్చిదిద్ది.. అక్కడా టాయిలెట్ల నిర్మాణం ప్రారంభించేలా చేసింది. అంతేకాదు.. వారాంతాల్లో తమ స్వయం సహాయక బృందాన్ని ఏకం చేసి.. బాల్య వివాహాలు, మహిళా రక్షణ.. తదితర అంశాలపై చర్చించి.. వాటిని నిర్మూలించేందుకు కృషి చేస్తోంది.

**ప్రధాని ప్రశంసలు ........** ఇలా సునీత స్ఫూర్తితో, స్వచ్ఛ భారత్ మిషన్ చొరవతో వేలాది మంది మహిళలు రాణీ మేస్త్రీలుగా మారారు. తమ తమ గ్రామాల్లో టాయిలెట్ల నిర్మాణంపై దృష్టి పెట్టారు. ఈ క్రమంలోనే ప్రస్తుతం ఝార్ఖండ్ వ్యాప్తంగా సుమారు 50 వేల మందికి పైగా రాణీ మేస్త్రీలున్నట్లు ప్రపంచ బ్యాంకు ఇటీవలే గుర్తించింది. ప్రస్తుతం ఈ సంస్థ నుంచి 'స్వచ్ఛ భారత్ అభియాన్'కు సాంకేతిక సహకారం అందుతోంది. ఇక వీరిలో కొంతమంది పేర్లను ప్రత్యేకంగా ప్రస్తావించింది వరల్డ్‌బ్యాంక్ నివేదిక వారిలో హజారీబాగ్ గ్రామంలో వెయ్యికి పైగా టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేసిన ఊర్మిళా దేవి. గతేడాది కాలంలో 900లకు పైగా టాయిలెట్లను నిర్మించిన పూనమ్ దేవి, పురుషులకు ఏ మాత్రం తీసిపోమని నిరూపిస్తోన్న ముస్లిం రానీ మేస్త్రీ నిషత్ జహాన్. తదితర మహిళల సేవల్ని గుర్తు చేసుకుంది. ప్రస్తుతం ఝార్ఖండ్ లోని దాదాపు అన్ని గ్రామాల్లోనూ ఉన్న ఈ రాణీ మేస్త్రీలు. తమ రాష్ట్రాన్ని వంద శాతం బహిరంగ మలవిసర్జన రహితంగా మార్చేందుకు కంకణం కట్టుకున్నారు. ఈ మహా యజ్ఞంలో పాలుపంచుకుంటోన్న ఈ మహిళా మేస్త్రీలందరినీ ప్రధాని మోదీ కూడా ఓ వీడియో కాన్ఫరెన్స్‌లో భాగంగా ప్రశంసించారు. ❑

# నిమ్మను ఎలా వాడాలంటే..



ఒక్కోసారి చిన్న చిన్న చిట్కాలే.. పెద్ద చిక్కుల్ని సైతం దూరం చేస్తాయి. అలాంటి బోలెడు ప్రయోజనాలు నిమ్మకాయలో ఉన్నాయి. దాన్ని ఎలా వాడాలో తెలుసుకుందామా!

- దోమలు అరికట్టేందుకు వాడే రిపల్లెంట్ల వాసన కొందరికి పడదు. అలాంటి వారు నిమ్మరసం తొక్కల్ని మరిగించి, అందులో కాసత్త లవంగం నూనె కూడా చేర్చి గది మూలల్లో స్ప్రే చేస్తే సరి.
- మంటింట్లో ఘాటైన వాసనలు వస్తున్నప్పుడు.. మగ్గ నీళ్లలో ఒక నిమ్మకాయను పిండి, నాలుగు చుక్కల వెనిల్లా ఎసెన్స్ కలిపి మరిగించాలి. ఆ నీళ్లని గదిలో ఓ మూలన ఉంచితే మంచి సువాసన వస్తుంది.
- దుస్తులు సరిగా ఆరనప్పుడు ఓ రకమైన వాసన వస్తుంటాయి. అలాంటప్పుడు దుస్తులు జాడించే నీళ్లల్లో కాస్త నిమ్మరసం పిండి ఆరేస్తే సరి. బ్యాక్టీరియా చేరదు మంచి వాసనా వస్తుంటాయి. ❑

# లోపాల్ని అధిగమిస్తేనే..



కెరియర్‌లో రాణించాలని ప్రతి అమ్మాయీ కలలు కంటుంది. కానీ.. నిజంగా ఏదైనా సవాల్‌ని తీసుకోవాల్సి వచ్చినప్పుడు విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందేమో అన్న భయంతో చాలామంది వెనకడుగు వేస్తుంటారు. దాంతో ఎదుగుదలకు అక్కడే అడ్డు పడుతుంది. ఈ ఇబ్బందిని దాటాలంటే..

- ఎవరో ఏదో అంటారని, విమర్శిస్తారని ఏ పనీ చేయొద్దు. మీరు నమ్మితే.. అది ఎంత కష్టమైనా, ఎన్ని విమర్శలొచ్చినా ముందడుగు వేయండి. విజయం సాధిస్తే.. మిమ్మల్ని వెక్కిరించిన నోటితోనే శభాష్ అంటారు. అలా కాకుండా భయపడితే మిమ్మల్ని మీరు కోల్పోతారు. భయం ఈ విషయంలోనే కాకుండా ప్రతి అడుగులోనూ కనిపించి మిమ్మల్ని వెనక్కి లాగుతుంది.
- విమర్శలకి భయపడొద్దుకానీ.. వాటిని గమనించండి. కొన్ని పొరపాట్లని మీరు గుర్తించలేకపోయి ఉండొచ్చు కదా! వీలైతే.. వాటికి పరిష్కారాలు వెతకండి. కొన్నిసార్లు వాటికి మీరు చూపించిన పరిష్కారాలే విజయానికి దగ్గర చేయొచ్చు.
- జయాపజయాల్ని మీ వ్యక్తిత్వం నుంచి వేరుగా చూడండి. మీరు ప్రయాణించే మార్గంలో పాతాళంలోకి పడిపోయినా సరే దాని ప్రభావం మీ వ్యక్తిత్వంపై పడకుండా చూసుకోండి. అప్పుడే పడిన చోట నుంచే మరింత వేగంగాపైకి వచ్చి నిల బడగలరు. కెరియర్‌లో ఉన్నత స్థానాలకు చేరుకోగలరు ❑

# కళ్లకు అందమైన అలంకరణ



అందంగా కనిపించడానికి ముఖానికి వేసుకునే మేకప్ ఒక ఎత్తయితే, కళ్లను, అందంగా తీర్చిదిద్దగలగడం మరో ఎత్తు. ఈసారి ఈ మేకప్ మెలకువలు ప్రయత్నించి చూడండి.. మీ పని సులువుగా పూర్తవుతుంది అవేంటంటే..

- కళ్లను అందంగా కనిపించేలా చేయాలంటే.. ముందు కనుబొమల తీరు చక్కగా ఉండాలి. మీ ముఖాకృతికి తగ్గట్లు వాటిని కత్తిరించుకుంటే.. కళ్లను విశాలంగా కనిపించేలా చేస్తాయి.
- మేకప్‌కి ముందు.. మాయిశ్చరైజర్ తప్పనిసరిగారాయాలి. అపైన ప్రైమర్ వాడటం అస్సలు మరిచిపోవద్దు.. కళ్లకింద కన్సీలర్ వాడితే.. ఎక్కడైనా నల్లటి వలయాలు ఉన్నా చర్మ రంగులో కలిసి పోతాయి. అలంకరణ చేయడం సులువవు తుంది.
- కంటి చుట్టూ న్యూడ్ కలర్ బేస్ రాసి, వేసుకున్న దుస్తుల రంగుని బట్టి కంటి పై భాగంలో రెండు మూడు రంగుల షేడ్స్‌ని రెప్పలకు వాడొచ్చు. కనుబొమల కింది చర్మంపై లేతరంగు మేకప్‌ని వేసి ఐలైనర్ గీస్తే.. కళ్లు, పెద్దగా ప్రకాశవంతంగా కనిపిస్తాయి.
- కనురెప్పలు పలుచగా ఉంటే ఫాల్స్ ఐలాషెస్ వాడొచ్చు. అలా వాడటం ఇష్టం లేకపోతే మస్కారారాసి కర్లింగ్ చేసినా బాగుంటాయి. అయితే, మస్కారాని ఒకేసారి దట్టంగా రాయొద్దు. రెండు విడతలుగా రాస్తే.. సరైన ఆకృతిలో కనిపిస్తాయి. ❑

## చెలి చిట్కా

ఇడ్లీలకి మినపప్పు రుబ్బుతున్నప్పుడు పావుకిలో పప్పుకి అరచెంచా మెంతులు వేసి రుబ్బితే ఇడ్లీలు మృదువుగా వస్తాయి.❑

# బఠాణీ చాట్



**కావాల్సినవి :** పచ్చి బఠాణీ-కప్పు, నల్లుప్పు, మిరియాల పొడి-పావు చెంచా చొప్పున, చక్కెర-అర చెంచా, జీలకర్ర ధనియాల పొడి-చెంచా చొప్పున, అల్లం తరుగు, నిమ్మరసం-రెండు చెంచాల చొప్పున, పచ్చి మిరప కాయలు-రెండు (తరగాలి), ఉప్పు, సరిపడా, నూనె-పెద్ద చెంచా.

**తయారీ:** పచ్చి బఠాణీలను నీళ్లలో రాత్రంతా నానబెట్టాలి. పొయ్యి వెలిగించి పాన్ పెటి టనూనె వేసుకోవాలి. అది వేడయ్యాక జీలకర్ర, ధనియాలు వేసి వేయించాలి. చల్లారిన తర్వాత పొడి చేసి పక్కన పెట్టుకోవాలి. పాన్‌లో నూనె వేసి వేడయ్యాక ధనియాలు, జీలకర్ర, మిరియాల పొడులు, చక్కెర, నల్లుప్పు, అల్లం తరుగు వేసి కలపాలి. అల్లం, పచ్చిమిర్చి తరుగు, నిమ్మరసం వేసి

# ప్రహ్లాదుని భక్తి

శాపవశాత్తు రాక్షసులై జన్మించిన రావణ కుంభకర్ణులు శిశుపాల దంతవక్తులు హిరణ్యాక్ష హిరణ్యకశిపులు, హరిపై వైరంతో తమ హింసాకాండలతో, సాధువులను, ప్రజలను అనేక విధాలుగా పీడి స్తూ బాధించారు. వీరిలో ఒకరైన హిరణ్యకశిపుడి, కుమారుడే ప్రహ్లాదుడు. హిరణ్యకశిపు దు శివుడి ఘోర తపస్సుతో తాను ఎక్కడైనా, ఎవరిచేతనైనా. ఏ సమయంలోనైనా మరణం పాలుకాకూడదనే, వరం పొందాడు. ఆ వరంతో విర్రవీగిన హిరణ్యకశిపుడు, భూలోకంలో, దేవ లోకంలో, వారువీరని లేకుండా దుష్టబుద్ధితో, అకారణంగా అనేక మందిపై దాడులు చేసాడు. విష్ణు భక్తులు ఆయన పేరేత్తక, తననే దైవంగా కొలవాలని శాసించాడు. అందుకు వ్యతిరేకంగా ప్రవర్తించిన వారి అంతుచూసాడు. అటువంటి దానవుడి కొడుకై లీలావతి తల్లిగా, పుట్టిన ప్రహ్లాదుడు; ఆమె గర్భం లో ఉన్నప్పుడే, నారదుని నోట భగవంతుడైన హరి మహిమలను గ్రహించి ఆయనను అనుక్షణం జపించే పరమభక్తుడై, ఆయననే స్మరిస్తూ తండ్రికి శత్రువుగా మారాడు. కుమారుడిని హరిని మరపించా లని, హిరణ్య కశిపుడు చేయని ప్రయత్నాలు లేవు. మూర్ఖులకు మంచి మాటలు రుచించవు. బాలుడైన ప్రహ్లాదుడిని, గురుకులానికి పంపించి, తన భజనను చేసేలా, భగవంతుడిని తలవకూడదనే శిక్షణ ఇవ్వ వలసిందిగా వారిని నియమించాడు. రాక్షసగురువులు తమ దగ్గరున్న రాక్షసశిష్యులతోబాటు, ప్రహ్లాదుడికి ఓం నామశివాయః మంత్రంగా కాక, ఓం హిరణ్యకశిపాయనమః అనేలా రకరకాలుగా ప్రయత్నంచేసి, విఫలం అయి హిరణ్యకశిపుని ఆగ్రహానికి గురిఅయి ఆ పని విరమించారు. ఇక హిరణ్యకశిపుడు అకృ త్యాలకు పాల్పడి, కొడుకునైనా చూడక, పసివాడిపై పగబూని బాలుడైన ప్రహ్లాద వధకు పాల్పడి, తన భటులతో నిర్దాక్షిణ్యంగా, ప్రహ్లాదుడిని ఏనుగులతో తొక్కించి, పాములతో కరిపించి, సముద్రంలో పడవేసి, తలను నరికించ చేసిన ఏ ప్రయత్నమూ హరిభక్తుడైన ప్రహ్లాదుడిని ఏమి చేయలేక పోయాయి. తనను అనుక్షణమూ తలపులతో నిలుపుకునే, ప్రహ్లాదుడిని నారదుడి సలహాతో ఆఖరి ప్రయత్నంగా విష్ణువుని వధించే విధానాన్ని తెలుసుకోవాలని, ఆయన ఉనికిని తెలియ జేయమని కుమారుని కోరగా, అందుకు కొడుకు సమాధానంగా అన్ని చోట్లా ఉంటాడని చెప్పగా, అక్కడే ఉన్న స్తంభంలో చూపించమని, సవాలు చేసిన హిరణ్యకశిపుడిని, ఉగ్రనరసింహావతారంలో గడపపై ఆయన గుండె చీల్చి అంతంచేసిన హరిలీలలో ప్రహ్లాదుడి భక్తే ప్రధానంగా కనిపిస్తుంది. జ్ఞానం, భక్తి ముక్తిమార్గాలను, అనుసరించి తరించడానికి వయసుతో పనిలేదని, పుణ్యమూర్తియైన ప్రహ్లాదచరిత్ర చెబుతుంది.❑

ఆధ్యాత్మికం

# వ్యాయామంతో మరపు దూరం



పురుషులతో పోలిస్తే మహిళల జీవిత కాలం ఎక్కువ. మతిమరుపు కేసులు మాత్రం రెట్టింపు. ఓ వయసుకి వచ్చాక మనలో ఈస్ట్రోజన్ హార్మోన్ ఉత్పత్తి తగ్గి మెదడు కణాలు త్వరగా చనిపోవడమే ఇందుకు కారణం. మతిమరుపు సమస్యని నివారించలేం. కానీ దీన్ని ఆలస్యం చేయొచ్చు. తగ్గించుకోవచ్చంటున్నారు నిపుణులు.

- రోజూ కనీసం 30 నిమిషాలు బ్రిస్క్ వాక్ చేయాలి. వయసు పెరిగే కొద్దీ ఈ సమయాన్ని పెంచుకోవాలి. ఎందు కంటే వయసుతో పాటు శరీరంలో శక్తి క్షీణి స్తుంది.
- నిద్ర చాలా ముఖ్యం కనీసం ఆరు గంటలు నిద్రపోవాలి. అలాగే తొమ్మిది గంటలకు మించి నిద్రపోకూడదు. ఎక్కువ నిద్రవల్ల శరీరానికి మెదడుకూ తగినంత వ్యాయామం దొరకదు.
- ఒత్తిడిని దరిచేరనివ్వొద్దు. దీర్ఘకాలంల దానితో బాదపడ్డా శరీరం వాపు నియంత్రించలేదు. దానివల్ల కూడా గుండె జబ్బులు, మధుమేహం, మతిమరుపు వస్తాయి.
- శరీరంలో హానికర కొవ్వులు ఎక్కువైనా పక్షవాతం, గుండె జబ్బులు, రక్తనాళాల సమస్యలు వస్తాయి. ఇవన్నీ మతిమరుపుని దగ్గర చేస్తాయి. వీటిని జీవశైలి మార్పుతోనే నియంత్రణలో పెట్టుకోవడం మేలు.
- బిపిని అదుపులో పెట్టాలి. బరువు పెరగకుండా చూసుకోవడం ఉప్పు తగించడం, వ్యాయామాలతో ఇది సాధ్యం.
- మతి మరుపుని దూరంగా పెట్టడానికి ఉన్న మార్గాల్లో సామాజిక జీవనమూ ముఖ్యమే. కొత్త నైపుణ్యాల్ని నేర్చు కోవడం వాటిని ఉపయోగించడం, బృందంతో కలిసి పనిచేయడం ఇవీ మేలు చేస్తాయి.❑




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat No.22, G Block, Industrial park Auto Nagar, Gajuwaka, Visakhapatnam-530 012, Phones : 2706784, 2706785, 2706786, 2706787 2706622, Fax:2706522. RNI No. APTEL/2004/13724 Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act.